శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇంతకు ముందు డీపెనింగుకు సంబంధించి, యిది వైడెనింగ్‌కు సంబందించి...

శ్రీ బి వి సుబ్బారెడ్డి :—అప్పుడు చెప్పాను. That is alright. You have asked me about it and I read the answer.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు స్పెషల్ స్టాఫ్‌ను యిందుకుగాను నియమించింది యథార్థమా? ఇన్వెస్టిగేషన్ కొరకే వారు నియమించబడినారా?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—ఇన్వెస్టిగేషన్ ఒక వైపు జరుగుతుంది...... for deepening and all that. ఇప్పుడు యింప్రూవ్‌మెంట్సుకొరకు మాత్రము 49. lakhs sanctioned and it is proposed to be spent in the plan period.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :—ఫోర్తు ప్లానులో ఎంత ఖర్చు పెడతారు? ఎన్ని డివిజన్స్ ఎన్ని సర్కిల్స్, ఎంత స్టాఫ్ నియమించబడి వున్నారు?

Sri B. V. Subba Reddy .—I can very much regret to say that the amount spent so far has been practically very negligible. Out of Rs. 49 lakhs sanctioned in the year 1971-72, under improvement Rs. 2999 was spent whereas under establishment expenditure, it was Rs. 11,000 and odd. Similarly in 1972-73, under improvements expenditure was Rs. 6 thousand and odd whereas expenditure under establishment was Rs. 26 thousands and odd

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—5 వ ప్రణాళిక ఆఖరు వరకు యీ పని పూర్తి అవుతుందా? పూర్తి అయిన తరువాత రవాణా సౌకర్యాలు, పడవలే గాకుండా, యంత్రాలతో నడిచే పడవలను కూడా ప్రవేశపెట్టడానికి అవకాశము వుంటుందా?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—ఫోర్తు ప్లాను వరకు డబ్బు ఖర్చు పెడుతారని నమ్మకము లేదు, మూడు వేలు దాదాపు 71–72 లో ఖర్చు పెట్టారు, 72–73లో 6 వేలు ఖర్చు పెట్టారు, 5 వ ప్రణాళికలో అనుకున్న ప్రకారము పని జరిగితే 5 వ ప్రణాళిక ఆఖరువరకు ఆశించిన ఫలితాలు సాధించవచ్చునేమో చెప్పలేము.

## TAR ROAD IN KOLLAPUR

527—

* 1240 Q.—Sri K. Rangadas (Kollapur) :—Will hon the Deputy Chief Minister be pleased to state:

(a) the reasons for the failure to lay a new tar road of one mile length from the Cinema hall in Kollapur via Civil Hospital inspite of the fact that estimates were prepared one year ago ;

(d) whether the estimates have been sanctioned ; and

(c) when the work will be taken up ?

Sri B. V. Subba Reddy :—(a), (b) & (c) The stretcth of the road from Cinema Hall to Civil Hospital in Kollapur town which is

2 furlongs in length is a Panchayat Road. The balance portion in M, O/O to 0/7 which forms part of Kollapur-Kallukurva Road is under the control of the Roads and Buildings Department, and it has already been black-topped. An estimate for the renewal of B. T. surface of this stretch was prepared in December, 1971. But the work could not be taken up during 1971-72 for want of sufficient funds. The estimate has now been sanctioned on 1-7-1972 and the work will be taken up during the current year i. e. 1972-73.

శ్రీ కె రంగదాసు .—అధ్యక్షా ఈ రోడ్—సినిమా హాలు నుండి రామ మందిరము వరకు వున్నది, గ్రామ పంచాయతి, పి డబ్ల్యు. డి. కి హ్యాండ్ ఓవర్ చేసే దానికి తీర్మానము కావాలంటే తీర్మానము చేసి పంపడము జరిగింది, అయినప్పటికి యింకా గ్రామ పంచాయతి అంటున్నారు, తీర్మానముచేసి కూడా 8 మాసాలు అవుతున్నది. యిది ప్రభుత్వ దృష్టికి రాలేదా ?

శ్రీ బి. వి సుబ్బారెడ్డి :—నా దృష్టికి రాలేదు రెండు ఫర్లాంగులే, దానిని తీసుకోడానికి డిఫికల్టీ వుండబోదని అనుకుంటున్నాను.

శ్రీ కె రంగదాసు .—కనీసము తమరు అయినా డిపార్టుమెంటుకు వ్రాసి టేకప్ చేసే దానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి .—అభ్యంతరము లేదుగదా, పదిహేను, నెల రోజుల్లో అవుతుంది.

శ్రీ కె. రంగదాసు :—చాలా అత్యవసరమైనది గాబట్టి ప్రశ్న వేశాము. ఆర్. టి. సి బస్సులు అన్ని వచ్చి అక్కడ అగుతాయి 7, 8 బస్సులు, వారు అక్కడ బస్ డిపో పెట్టుకున్నారు, గుంతలు, హెచ్చు తగ్గులు చాలా వున్నవి? అక్కడ తొందరగా చేయాలనే అభిప్రాయముతో అడగడము జరిగింది.

శ్రీ బి. వి సుబ్బారెడ్డి ·—తప్పకుండా ఆలోచన చేస్తాము.

## Inclusion of Prakasam District in Rayalaseema Development Board

528—

* 13 6 Q.—Sarvasri S. Papireddy (Kanigiri) and A. Kotiah (Santhanuthalapadu):— Will hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether there is any proposal to include Prakasam District in Rayalaseema Development Board in view of its backwardness and chronic famine conditions;

(b) if so, when; and

(c) if not, the reasons therefor?

Sri B. V. Subba Reddy :—(a) No, Sir.

(b) Does not arise.

(c) At the time of formation of Ongole District, Markapur and Giddalur taluks which were in Kurnool District were added to

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

# DEBATES.

OFFICIAL REPORT

Forty First day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

## THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 28th August, 1972.

The House met at Half-Past Eight of the Clock·

(Mr. Speaker, Sri P. Ranga Reddy in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### WIDENING OF BUCKINGHAM CANAL

526—

* 620 Q.—Sri Nallapareddi Srinivasulreddy (Gudur):—Will hon. the Deputy Chief Minister be pleased to state :

(a) whether the work of widening of Buckingham canal has been taken up ;

(b) what is the estimated cost for the work of widening the Buckingham canal ;

(c) whether the work will be taken up in a phased programme;

(d) how much amount will be spent in the Fourth Plan period for the above work; and

(e) whether there is any Central aid?

The Deputy Chief Minister (Sri B. V. Subba Reddy):—(a) No Sir, But the work relating to the improvements to Bukingham canal estimated to cost Rs. 49.60 lakhs has been taken up

(b) Rs 249.05 lakhs as per the recommendations of the Bhagawanthi Committee.

(c) Yes, Sir. The work is actually proposed to be taken up in the VAP Five Year Plan as Stages II and III. However investigation work for the purpose of widening has already been taken up.

(d) In view of (c) above, this does not arise.

(e) It is a Centrally Sponsored Scheme and the Central assistance is in the form of loan outside the State Plan Ceiling.

Sri B. V. Subba Reddy :—If I remember correct the same question was put by the same Member and I answered it.

Ongole District on administrative grounds as they were contiguous. The above two taluks being in Kurnool District were part of Rayalaseema and they have been continued under the Rayalaseema Development Board. As the other taluks in Prakasham District were previously part of Nellore and Guntur Districts and not of any of the Rayalaseema districts they could not be brought under the purview of the Planning and Development Board for Rayalaseema.

శ్రీ యస్. పాపిరెడ్డి — అధ్యక్షా, ప్రకాశము జిల్లా ఏర్పాటు చేసే సందర్భములో అటు రాయలసీమలో వెనుకబడిన ప్రాంతాన్ని, నెల్లూరు జిల్లాలో వెనుకబడిన ప్రాంతాన్ని, గుంటూరు జిల్లాలో వెనుకబడిన ప్రాంతాన్ని కలిపి, దానికి ప్రత్యేక సదుపాయాలు కలుగజేయాలనే వుద్దేశములో ప్రకాశం జిల్లా అని ఏర్పాటు చేశారు. రాయలసీమ అభివృద్ధి మండలిలో చేర్చకపోతే వేరే, ఏదైనా దానికి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము ఆలోచన చేస్తుందా ?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :— నేను యిదివరలో, కోస్తా జిల్లాలను యితర జిల్లాలకు వేరే వెనుకబడిన ప్రాంతాలకు కలిపి ఒక డెవలప్‌మెంటు బోర్డు ఏర్పాటు చేయాలనే ప్రస్తావన వచ్చినప్పుడు చెప్పాను, ఆ విషయము యింకా పరిశీలనలో వుందని, ప్లానింగు కమీషన్‌కు అడ్రస్ చేశాము, ఏ క్రైటేరియాపైన బ్యాక్‌వర్డు ఏరియా అనేది డిసైడ్ చేయాలనే విషయము వారి నుండి వచ్చిన తరువాత డిసైడ్‌చేసి వెనుకబడిన ప్రాంతాలకొరకు డెవలప్‌మెంటు బోర్డు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వము ముందు వుంది, దాని గురించి ఆలోచన జరుగుతున్నది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, ఈ ఆలోచనకు అంతం అంటూ లేకుండా వుంది, సర్కారు జిల్లాలకు అన్యాయము జరుగుతున్నది. ముఖ్యమంత్రిగారు ఢిల్లీకు పోతున్నారు, ప్లానింగు కమీషన్‌కు నచ్చచెప్పి ఆ కాగితాన్ని చేతబుచ్చుకొని రావచ్చు ఎప్పటికి పూర్తి అవుతుంది ? ఎప్పటికి దానికొక స్వరూపము వస్తుంది ? సర్కారు జిల్లాల డెవలప్‌మెంటు బోర్డు అని అది ఖచ్చితంగా చెప్పగలరా ?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :— ఖచ్చితంగా చెప్పగల స్థితిలో లేను గాని సాధ్యమైనంత త్వరలో చేస్తామని చెప్పగలను. అది కూడా చెప్పాను, ఏమంటే, వారు ఎక్కువ ఆలస్యము చేస్తే యీ ప్రభుత్వమే ఏదో ఒక నిర్ణయము తీసుకుంటుందని— బహుశః 15 నెల రోజుల్లో ఎలాంటి సమాధానము రాకపోతే రాష్ట్ర ప్రభుత్వమే ఒక నిర్ణయము తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. కోటయ్య :— ఇప్పుడు తెలంగాణా ఉద్యమం వలన తెలంగాణా ప్రాంతం అభివృద్ధి జరిగిందనేది ఒకటి ఉంది ఆర్థికంగా ఇబ్బందిగా ఉన్న మెట్ట ప్రాంతం అయిన ఒంగోలు ప్రాంతం అభివృద్ధికి రాయలసీమలో చేరుస్తారా ?

శ్రీ బి వి. సుబ్బారెడ్డి — రాయలసీమలో చేర్చే విషయం మాత్రం చెప్పలేను. కోస్తా ప్రాంతాల అభివృద్ధి విషయంలో నెల్లూరు ఒంగోలు జిల్లాల గురించి ఆలోచిస్తాము.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) :— కోస్తాప్రాంతాల అభివృద్ధికి బోర్డు ఎప్పుడు ఏర్పాటుచేస్తారో చెప్పలేము. ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లా ప్రభుత్వం ఎందుకు రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డులో చేర్చరాదు. అందులో గల ఇబ్బందులేమిటి ?

శ్రీ బి వి సుబ్బారెడ్డి :—మిగతా ప్రాంతాలను బ్యాక్‌వర్డ్ ప్రాంతాలుగా డెవలప్ చేయాలంటె కొంత క్రైటీరియన్ కావాలి, రెయిను ఫాలు మొదలయినవి చూడాలి. ఈ విషయంలో వారికి రిమైండరుకూడా ఇచ్చాము అక్కడ నుంచి ఇంకా ఆలస్యమైతే రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ సి వి కె రావు (కాకినాడ) :—వెనుకబడ్డ ప్రాంతాలనే పేరుతో కొంతమంది నాయకులకు ప్రాముఖ్యం సంపాదించాలనా లేకపోతే నిజంగా యీ ప్రాంతాలు తిరగలేక బాధపడుతున్నారు కదా— ప్రభుత్వం నిష్పాక్షికంగా వ్యవహరించి న్యాయం కలుగచేయాలికదా ?

శ్రీ బి.వి. సుబ్బారెడ్డి :—మీరు చెప్పింది ప్రభుత్వం ఆలోచిస్తున్నది వెనుకబడ్డవర్గాలసంగతి ఆలోచించి వారికి న్యాయం కలుగచేయడానికే ఇది చేపట్టారు.

శ్రీ పి శ్రీకృష్ణ (మంగళగిరి) :—బ్యాక్‌వర్డు ఏరియాస్ నిర్ణయించాలంటె ప్లానింగు కమిటినుంచి రావాలి రాయలసీమలో కూడ కొన్ని డెవలపింగ్ ఏరియాస్ ఆర్లగడ్డ నంద్యాల లాంటి ప్రాంతాలున్నాయి. ఒంగోలు జిల్లాను ఎకనమిక్ కండిషన్సు బట్టి రాయలసీమలో కలపడం మంచిది

శ్రీ బి వి సుబ్బారెడ్డి :—రాయలసీమ జిల్లాలలో అభివృద్ధిచెందిన తాలూకాలు ఏవో ఒకటి రెండు తప్ప లేవు రాయలసీమ ప్రాంతములో నాలు గయిదు సంవత్సరములనుంచి కరువు ఉంది వర్షాపాతంకూడా చాలా తక్కువ అటవీ ప్రాంతాలయిన నలమల సమీపంలో ఉన్న ప్రాంతాలలో కొంత వర్షపాతం ఉంది మిగతాప్రాంతాలు రాష్ట్రంలో ఉన్న మిగతా ప్రాంతాలకంటె చాలా వెనుకబడ్డప్రాంతాలు నెల్లూరు, గుంటూరు జిల్లాలలో కొన్ని ప్రాంతాలతో కలిసి అభివృద్ధిమండలి ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటారు.

శ్రీ పి శ్రీకృష్ణ :—రాయలసీమ ప్రాంతములో డ్రౌట్ ఉంది. ఒంగోలు జిల్లాలో కూడా ఇదే పరిస్థితి ఉంది. రాయలసీమలో చేర్చడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించరాదు ?

శ్రీ బి.వి. సుబ్బారెడ్డి :—రాయలసీమలో చేర్చే అభిప్రాయం లేదు. కోస్తా ప్రాంతాలకు అభివృద్ధిమండలిఏర్పాటుచేసినప్పుడు ఇది చేర్చేవిషయం ఆలోచిస్తాం.

శ్రీ టి పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :—రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు ఏర్పాటుచేసినతరువాత పూర్వంకంటె అభివృద్ధి ఎక్కువగా జరిగినట్లుగా భావిస్తున్నారా ? వివరాలు ఏమయినా సెలవిస్తారా ?

శ్రీ బి వి. సుబ్బారెడ్డి :—ఖచ్చితంగా చెప్పలేను ఎ[ప్రాక్సిమేటుగా చెప్పాలంటె రాయలసీమ డెవలప్ మెంటు బోర్డు ఏర్పాటుచేసినతరువాత కొంతవరకు అభివృద్ధి జరిగింది కాని పూర్తిగా జరగలేదు ప్లాను ఫండ్సులో పదిశాతం వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ఇస్తున్నారు 5-3-2 ప్రాపోర్షనులో ఇస్తున్నారు. ఒక జిల్లాకు ఒక కోటి రూపాయల చొప్పున ఇస్తున్నారు.

శ్రీ యం. నాగిరెడ్డి (గురజాల) :—ఇప్పుడు రాయలసీమకు ఒక డెవలప్ మెంటు బోర్డు ఉంది తెలంగాణాకు ఉంది ఆంధ్ర ప్రాంతాలకు యీ ప్రయత్నం చేస్తున్నారా? రాయలసీమ డెవలప్ మెంటు క్రింద ఉన్న కొన్ని ప్రాంతాలు ప్రకాశం జిల్లాలోకూడా ఉన్నాయి కాబట్టి ఆంధ్రకు డెవలప్ మెంటు బోర్డు వస్తే చేస్తాము అనేదానికంటె రాయలసీమ డెవలప్ మెంటు బోర్డులో కలపడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ బి వి. సుబ్బారెడ్డి .—కోస్తా జిల్లాలకు ఒక అభివృద్ధిమండలి ఏర్పాటు చేసి సహాయం చేస్తారు. కాబట్టి అక్కడ చేర్చినా ఇక్కడ చేర్చినా వ్యత్యాసం ఏమీ ఉండదు.

శ్రీ ఎ. వీరప్ప :—రాయలసీమ తెలంగాణా ప్రాంతంకంటె వెనుకబడ్డ ప్రాంతము తెలంగాణాకు స్టాట్యుటరి బాడి ఏర్పాటుచేశారు రాయలసీమకు స్టాట్యుటరి బాడి ఎందుకు ఏర్పాటుచేయలేదు ?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—స్టాట్యుటరి బాడి చేసినంతమాత్రాన ఆర్థిక సహాయం చేస్తాము లేకపోతే లేదు అనేది లేదు. బోర్డు అయినా కాకపోయినా ప్రభుత్వం ఆర్థికసహాయం చేస్తుంది. కాబట్టి అటువంటి సందేహం అవసరంలేదు

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) —తెలంగాణా ప్రాంతంలోకూడ కొన్ని తాలూకాలకంటె కొన్ని తాలూకాలు వెనుకబడి ఉన్నవి క్షామం ఉంది. వాటికికూడ ప్రత్యేకమయిన బోర్డు ఏర్పాటుచేసి సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి .—రీజినల్ కమిటీలో ఒక తీర్మానం పాస్ చేసి పంపించండి.

శ్రీ సి. వి. కె రావు :—తెలంగాణాలో ఆందోళన చేస్తే ఎలాగ చేశారో అలాగే కోస్తా ప్రాంతాలుకూడా ఆందోళనచేస్తే అభివృద్ధి చేస్తామని ఉపముఖ్య మంత్రిగారు సలహా ఇస్తారా ?

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి :—కోస్తా ప్రాంతంవారు చాలా అభివృద్ధిచెందారని మా అభిప్రాయం.

## UNDER GROUND DRAINAGE SCHEME IN VISAKHAPATNAM MUNICIPAL AREA

529—

*432 Q.—Sarvasri P. V. Ramana (Anakapalli) and C. E. Morris :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

శ్రీ ఎమ్ మాణిక్ రావు :—వంకా సత్యనారాయణగారు మెంబరుగాను, నేను మినిస్టర్ గాను యీ శాసనసభలో ఉన్నాము మేమిద్దరము యీ హౌస్ లో ఉన్న టైములోనే యిది పూర్తి అవుతుందని నాకు ఆశ ఉంది

శ్రీ వి సత్యనారాయణ :—అండర్ గ్రౌండు డ్రయినేజ్ స్కీమ్స్ గవర్న మెంటు వారు యాక్సప్టు చేశారు. ఆ పనులు యెంతవరకు అయినవి ?

Sri M. Manik Rao:—I request a separate question may be put on this.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం—2) :—ఈ స్కీమ్స్ మొదలుపెట్టి గత 4, 5 సంవత్సరములు అయింది ఇప్పటికి యీ స్కీమ్స్ లో యెంతమంది ప్రజలు చనిపోయారు. యింకా యెంతమంది చచ్చిపోవలసి ఉంటుంది ? ఇప్పటి కైనా యీ స్కీము తయారవుతుందా ?

శ్రీ ఎమ్. మాణిక్ రావు :—మొత్తం వైజాగ్ పట్టణానికి 149 లక్షల రూపాయలతో ఒక స్కీము చేయాలని 2959 సంవత్సరంలో ఉంది. కాని దానికి డబ్బు లేనందువల్ల ఆ మునిసిపాలిటీ 17 లక్షల రూపాయలతో పని ప్రారంభం చేయాలని ఆలోచన వచ్చినప్పుడు 1960 లో ప్రభుత్వం టెక్నికల్ శాంక్షన్ యిచ్చింది అందులో కొంతభాగం ఖర్చు అయింది మొన్ననే నేను చీఫ్ ఇంజనీర్ గారిని, ఎస్. ఇ. గారిని వైజాగ్ నుంచి పిలిపించి మొత్తం ఆంధ్రప్రదేశ్ లో ఉన్న డ్రయినేజ్ స్కీమ్స్ రెవ్యూ చేసినాము. మున్సిపాలిటీస్ కు ఎల్. ఐ. సి. నుంచి లోన్ రాలేదు. ఆ డబ్బు కోసం ఎల్. ఐ సి చైర్మన్ గారితో నేను, ముఖ్యమంత్రిగారు మాట్లాడినాము. డబ్బు వస్తే పని పూర్తి చేస్తాము.

శ్రీ ఎమ్ నాగిరెడ్డి:— డబ్బు లేదనే దానితో కొద్ది కొద్దిగా పనిచేసి వదలి పెట్టడం వల్ల యీ యీ పట్టణాలలో అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ స్కీమ్స్ పోయి అవి అప్పర్ గ్రౌండ్ డ్రయినేజ్ స్కీమ్స్ అవుతున్నాయి ఆ నీళ్లు రావడం వల్ల రోడ్లు గోతులుపడి మనుష్యులు నడవడానికి వీలులేకుండా ఉంది కాబట్టి యిప్పటి కైనా ప్రభుత్వం ఆ రోడ్లు బాగుచేస్తారా ?

శ్రీ ఎమ్ మాణిక్ రావు:— ఆ రోడ్లు మంచిగా చేస్తున్నాము. గౌరవ సభ్యులు నాగిరెడ్డిగారు అన్నట్లుగా గౌ. సభ్యులు ప్రెపర్ వల్ల యీ స్కీమ్సు అప్పుడు. శాంక్షను జరిగింది. మునిసిపాలిటీలో డబ్బు లేకపోవడం వల్ల ఆ స్కీమ్సు అప్పుడే ఆగిపోయినాయి. ఎల్. ఐ సి లోన్ గురించి ప్రభుత్వం ప్రయత్నము చేస్తుందని హామీ యిస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఈ డ్రయినేజ్ స్కీమ్సుకు మొత్తం మీద ఒక కోటి లేక ఒకటిన్నర కోటి రూ.లు అంచనా వేస్తారు వీటికి స్టేజస్ మీద అప్పుడప్పుడు శాంక్షన్ చేస్తూ ఉంటారు. ఇప్పుడు వచ్చిన మెథడ్ యేమిటంటే మొత్తం యీ స్కీమును ప్రారంభించి డబ్బును అక్కడక్కడ పంచిపెట్టడం వల్ల స్కీము పూర్తి కాకుండా ఇన్ కన్వీనియన్స్ స్ అవుతున్నాయి. కాబట్టి స్కీమ్ ను స్లిటప్ చేసి ఒక

భాగం ఒక యేరియాకు కంప్లీట్ అయి పార్టు ఆఫ్ ది ఎంటైర్ స్కీమ్‌గా పెట్టుకొని ఆ యేరియాను పూర్తిచేసి— అంతవరకు రిలీఫ్ వచ్చే పద్ధతిలో తర్వాత యేరియాను టేకప్ చేసే పద్ధతిలో డ్రయినేజ్ స్కీమ్స్ మార్చడానికి ప్రభుత్వము యేమైనా ప్రయత్నం చేస్తుందా?— అంతవరకు కొంతఅయినా బెనిఫిట్ జరిగితే పనులు పూర్తి అవుతాయి.

శ్రీ ఎమ్ మాణిక్‌రావు :— చాలా చోట్ల అన్ని మునిసిపాలిటీస్‌లో అక్కడక్కడ కొద్దిగా పనులు జరిగినాయి అది కాదని చెప్పి మొన్న చీఫ్ యింజనీర్ మరియు ఎస్. ఇ తో మాట్లాడి దానికి బ్లాక్ నం. 1 పూర్తిచేయాలని మేము ఆర్డర్స్ యిచ్చాము.

శ్రీ టి పురుషోత్తమరావు ·— ఈ డ్రయినేజ్ స్కీమ్స్ తీసుకోవడానికి ప్రాతిపదిక యేమిటి? ఆంధ్రలో యెన్ని స్కీమ్స్ తీసుకున్నారు, తెలంగాణాలో యెన్ని స్కీమ్స్ తీసుకున్నారు? తెలంగాణా ప్రాంతంలో యెన్ని తీసుకున్నారు?

Sri M Manik Rao:— I request that a separate question may be put on this. I will give details.

శ్రీ టి. పురుషోత్తమరావు :— ప్రాతిపదిక చెప్పడానికి యేమి ఉంది? జనాభా ప్రాతిపదిక మీద తీసుకుంటున్నారా? ఏ ప్రాతిపదిక మీద తీసుకుంటు న్నారు? ముఖ్యమైన పట్టణాలలో తీసుకున్నప్పుడు ఆంధ్రప్రాంతంలో యెన్ని తీసుకున్నారు?

శ్రీ ఎమ్. మాణిక్‌రావు :— ఆంధ్రప్రాంతములో యెన్ని తీసుకున్నారు? తెలంగాణాప్రాంతంలో యెన్ని తీసుకున్నారనేదానికి సెపరేట్ ప్రశ్న వేస్తే వివరంగా జవాబు యివ్వడానికి తయారుగా ఉన్నాను

Sri V· Srikrishna:— The details were placed on the Table of the House in the last Assembly. I think the Minister might have got the information with him now.

Sri M. Manik Rao:— I have already given the details. If the hon. Member wants more details I have to go in for those details.

### POLLUTION OF WATER IN GOSTANADI VALPU MAIN CHANNEL

L. A. Q. No· 979 (Starred) Sri V· Srikrishna :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether the Government received any complaints that the water in Gostanadi Valpu main Channel in Navuduru village of West Godavari District is polluted due to the drain water flowing from Tanuku Sugar and Alkaline factories;

(b) whether the villagers are facing acute scarcity of drinking water due to the said pollution ;

(c) whether the Government have taken any steps to prevent such water pollution; and

(d) whether any alternative arrangements have been made for supply of drinking water ?

The Minister for Health and Medical (Sri Mohd. Ibrahim Ali Ansari) :—(a) Yes, Sir.

(b) It is reported that before the closure of the Gosthani Canal in the month of April some difficulty was experienced by the villagers regarding drinking water due to pollution. But present there is no visible pollution of drinking water tanks in the village.

(c) Yes, Sir.

(d) Supply of protected water supply in the villages is a subject matter within the purview of the Panchayati Raj Department. That Department sanctioned a rough estimate for the protected water supply scheme for Navuduru village in 1964, but could not put on ground for want of adequate funds. The scheme is expected to be taken up for execution as and when adequate funds become available

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఈ స్కీమ్ 1964 లో ఎస్టిమేట్ చేయించి యిచ్చారట. శాంక్షన్ అయింది. దానిని యిప్పటివరకు ఫర్ వాంట్ ఆఫ్ ఫండ్స్ 1964 నుంచి 1972 వరకు 8 సంవత్సరముల టేకప్ చేయలేదు. The scheme will be taken up when the funds are available. అంటున్నారు ఇప్పటికి 8 సంవత్సరములు అయింది. అక్కడ జరిగేదేమిటంటే ఆ ఊరికి యీ పట్టణంలోని మురుగు నీరు అంతా పోవడం వల్ల అక్కడి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు వారు డిఫికల్టీస్ ఫేస్ చేస్తున్నారు. ఇటువంటి డిఫికల్టీస్ ఉన్నప్పుడు కనీసం యీ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము పెట్టడానికి 8 సంవత్సరములుగా మీకు చేత కాలేదు. ఇంకా యెన్ని సంవత్సరములు పడుతుందో యిప్పటికయినా చెప్పాలి. ఇప్పటికయినా స్పెసిఫిక్‌గా ప్రొటక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్ ఆ గ్రామానికి యిస్తామని చెప్పగలుగుతారా?

Sri Mohd. Ibrahim Ali Ansari :— I will also consult the Department to take up, as early as possible.

శ్రీ వి. సత్యనారాయణ :—గోస్తనదీ కాలువలో ఆంధ్ర సుగర్ ఫ్యాక్టరీవారు విడిచిపెడుతున్న మురుగు నీరు వల్ల పంచాయతీలకు త్రాగడానికి నీరు లేకుండా నీళ్లు అన్నీ పాడయిపోతున్నవి. ఒక గ్రామమే కాదు వందల గ్రామాలకు నీరు పాడయిపోతున్నది. ఈ వందల గ్రామాలకి ప్రొటక్టెడ్ వాటర్ సప్లయి స్కీము పెడతారా? లేకపోతే తణుకు ఫ్యాక్టరీని మురుగు నీరు ఇందులో విడిచిపెట్టకుండా చేయడానికి మీరు ఏమైనా చర్య తీసుకుంటారా ?

శ్రీ మహమ్మద్ ఇబ్రాహిం అలీ అన్సారి :—సుగర్ ఫ్యాక్టరీనుంచి మురుగు నీరు రావడంవల్ల నీరు పొల్యూట్ అవుతున్నది. డ్రింకింగ్ వాటర్ స్కీమ్ తొందరగా తీసుకోవాలని ఉంది.

శ్రీ వి. సత్యనారాయణ :—60, 60 గ్రామాలనీరు భీమవరం మున్సిపాలిటీతో సహా, గోస్తనది కెనాల్‌లోనికి సుగర్ ఫ్యాక్టరీ మురుగునీరు వదలడంవల్ల త్రాగడానికి వీలులేకుండా పాడయిపోతున్నది. మనుషులకు పశువులకు కూడా ఆరోగ్యములు పాడయిపోతున్నవి. సుగర్‌ఫ్యాక్టరీ మురుగు నీరును గోస్తనది

కాలువలోకి వదలకూడదని ప్రభుత్వం మేనేజిమెంటును హెచ్చరించినా వారు వినడం లేదు ఈ మురుగునీరును గోస్తనది కాలువలోకి వదలకుండా ఉండునట్లు ప్రభుత్వం వారు ఏమైనా ప్రయత్నం చేస్తారా?

Sri Mohd Ibrahim Ali Ansari :- The Factory has been instructed not to let the polluted water into the river, but to let out in the fields.

Sri V. Srikrishna :—Have the instructions been followed by them ?

Sri Mohd Ibrahim Ali Ansari :—They have not yet followed Sir. Final notice has been given to them that if they do not follow the instructions, action will be taken against them.

Sri V. Srikrishna.—Sir, the question was sent a month back. What action has been taken so far ? The whole water is being let out in the river thereby causing inconvenience to 60-70 villages in the area What action Government have taken so far ?

Sri Mohd. Ibrahim Ali Ansari .—I have already submitted that a final notice has been given to them.

Sri Nagi Reddy.—If they do not implement the orders of the Government, whether the Government will prosecute the management?

Sri Mohd. Ibrahim Ali Ansari :—If they do not take it up, within a specific time, they will be prosecuted.

Sri Nagi Reddy :—When was that notice given?

Sri Mohd. Ibrahim Ali Ansari :—I do not have that detail as to when actually the notice was given. I will get the details and furnish it to the Hon. Members.

Sri Nagi Reddy :—When the Minister says that he has given a final notice, then he must be able to say when the final notice was given, otherwise what is this answer ?

Mr. Deputy Speaker.—Do you not have that information?

Sri Mohd. Ibrahim Ali Ansari .—Sir, actual date I do not have I will get the det and pass it on to Members.

Mr. Deputy Speaker.—You please supply the information.

Sri V. Srikrishna.—Let him get the information and furnish it tomorrow or day after, Sir.

శ్రీ కె. విజయ నరసింహారాజు (అత్తిలి) :—గోస్తనది చానల్ లో ం చి మురుగునీరు రావడంవల్ల 2, 3 లక్షల మంది త్రాగేనీరు పాడయిపోయి అందులోని చేపలు కూడా చాలా చచ్చిపోవడం జరిగింది అందరూ చూశారు. 5 సంవత్సరాల నుంచి మొర పెట్టుకుంటున్నా ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోవడం లేదు. తొందరగా చర్య తీసుకోమని కోరుతూ ఈలోగా వచ్చే నష్టానికి ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుందని మనవి చేస్తున్నాను.

Sri Mohd. Ibrahim Ali Ansari :—I will request the Hon' ble Members to pass on the information, and I will take necessary action.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—ఏమి పాస్ ఆన్ చేయాలి? ఆ చచ్చిపోయిన చేపలనా?

జవాబు లేదు.

శ్రీ వి. సత్యనారాయణ :—20 సంవత్సరాల నుంచి ఈ ఫైలు ప్రభుత్వం దగ్గర ఉంది మంత్రిగారు ఇన్‌ఫర్మేషను పాస్ ఆన్ చేయమని అంటున్నారంటే మంత్రిగార్కి ఈ సమస్య ఏమీ తెలియదని అర్థం అవుతోంది కేంద్ర ప్రభుత్వం వారు కూడా చర్య తీసుకోమని వ్రాశారు. అవతల ఆయన ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాదు అని ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద బిర్లాలాంటి వారు ఆయనని చూస్తేనే ఈ మంత్రులకు భయం మీరు ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్సుని ఫ్యాక్టరీ యజమాని అమలు జరపకుండా వైలేట్ చేస్తున్నప్పుడు మీరు ఆయనను ఎందుకు ప్రాసిక్యూట్ చేయరు? చేయగలరా?

శ్రీ మహమ్మద్ ఇబ్రాహిం అలీ అన్సారి :—ఇప్పుడే చెప్పినానుకదా. నోటీసు ఇచ్చాము. We will take action and prosecute. Actually the D. M. S. inspected this Factory in 1972. I do not exactly remember when; but it is somewhere in March or April 1972. After inspection he has given ihe final verdict.

Sri V. Srikrishna·—Sir, my question is.

"Whether the villages are facing acute scarcity of drinking water due to the said pollution?'.

The answer is 'Yes'·

It is said, notices have been given. How long will they take to take action. For the last 10-15 years, the question is pending with the Government and this question was sent, a month or two back. They have not taken any action, but simply say they are going to take action in future. Has the Government stipulated any time-limit to the Management to say that no water should be let out in the canal? Did you stipulate any time-limit in the notice given (by the Government)? I want a reply to this·

Sri Mohd. Ibrahim Ali Ansari.—Sir, I have already submitted that a Notice has been given. I do not exactly know the contents of the Notice. I will furnish to the Hon'ble Members, the details, with in a day or two.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి :—దీని విషయంలో ఇప్పుడు మంత్రిగా ఉన్న గౌరవనీయులు శ్రీ మూర్తిరాజుగారి రిప్రజెంటేషన్ మీదనూ, అఖిల భారత ఉప ప్రధానిగా ఉన్న శ్రీ మొరార్జీ దేశాయ్ గారుగూడా చూచి దీనిని వెంటనే అరకట్టాలని చెప్పారు. జిల్లా పరిషత్తు రెండు సార్లు సమావేశం అయి తీర్మానంగూడా చేశారు. అందువల్ల ప్రభుత్వం ఇప్పటికైనా ఒక నెలరోజుల లోపల సమాధానం ఇవ్వకపోతే ప్రాసిక్యూట్ చేస్తామని ఈ సభకు హామీ ఇస్తారా?

Sri Mohd. Ibrahim Ali Ansari.—I will see that Notice is issued as suggested by the Hon'ble Member giving a month's time to stop the letting out of that water into the river, if that is not complied, action will be taken.

Sri V. Srikrishna.—Did the Government mention in the notice that the Management will be prosecuted if it did not implement the instructions of the Government?

Sri Mohd. Ibrahim Ali Ansari :—It is exactly what, I had been telling, Sir.

శ్రీ పి. సన్యాసిరావు :—హిందుస్థాన్ ఫార్మకుట్యికల్స్ విషయంలో ఇలాగే వాగ్దానం ఇచ్చారు. అమలు జరగనందుకు ఇంతవరకు ప్రాసిక్యూటు చేయలేదు. ఈ విషయంలో మాత్రం ప్రాసిక్యూట్ చేస్తారని నమ్ముమంటారా? మీరు నమ్ముతారా?

Sri Mohd· Ibrahim Ali Ansari :—No, Sir.

NON-DISBURSEMENT OF LOANS FOR WELL SINKING

531—

* 1186 Q —Sri M. Narayana Reddy (Bhodhan) :—Will the hon Minister for Co-operation be pleased to state :

(a) whether it is a fact that the Co-operative Land Mortgage Bank, Nizamabad suspended disbursement of loans to 30 villages of Nizamabad Taluk since November 1971 with respect to Well Sinking Schemes as a consequence of directions issued in N. 699/P/71-72 D/16-11-1971 by the A P. Co-operative Central Land Mortgage Bank Hyderabad ;

(b) if so, the reasons for such peremptory suspension and the names of the affected Villages ; and

(c) what remedial action the Government propose to take in the matter to receive the hardship of the ryots of the affected villages?

The Minister for Panchayati Raj deputised the Chief Minister and answerd the question (Sri T. Hayagrivachari) : - (a) Yes, Sir.

(b) and (c) The answer is placed on the Table of the House

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

ANSWES TO CLAUSES (b) AND (c) OF THE L.A.Q.NO. 1186 (STARRED) *531

Clause (b) The State Ground Water Department advised the Andhra Pradesh Co-operative Central Land Mortagage Bank, that the Geological Survey of India have informed them that the villages mentioned below are considered to be not quite suitable for ground water development and as such the bank did not take up any loaning programme in those villages.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | Naleswar | 11. | Jannepalle | 21. | Khajarabad |
| 2. | Tungni | 12. | Narayanpur | 22. | Khandepalle |
| 3. | Nizampur | 13. | Palda | 23. | Madpalle |
| 4. | Linapur | 14. | Thimmanpalle | 24. | Lakkampur |
| 5. | Binola | 15. | Kondur | 25. | Bonkampalle |
| 6 | Nadigoan | 16. | Kalur | 26. | Mullangi |
| 7. | Alzapur | 17. | Mubaraknagar | 27. | Kamlur |
| 8. | Yamcha | 18. | Kanteswar | 28. | Gutpa |
| 9. | Shaikapur | 19. | Khanpur | 29. | Pahal |
| 10. | Sirampalle | 20. | Nizamabad | 30. | Nallapalli |

Clause (c) The Andhra Pradesh Co-oprative Central Land Mortgage Bank, has collected detailed hydrological data for Nizamabad taluk and has written to the State Ground Water Department indicating further scope for ground water development. Unless the clearance is given by the Ground Water Directorate, it may not be possible to sanction any loans for well sinking schemes in the above 30 villages.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఇర్రిగేషన్ వెల్స్ త్రవ్వడానికి ప్రయిమరీ ల్యాండు మార్టుగేజి బ్యాంకు అప్పులుగూడా ఇచ్చింది. గ్రౌండ్ వాటర్ డైరెక్టరేటునుంచి సర్టిఫికేట్టు తెచ్చుకోమంటున్నారు ఆ సర్టిఫికెటు తెచ్చుకోవాలంటే జీవితాంతంవరకు జరిగేట్టుగా లేదు. ఒక గ్రామంలో ఒకటికి పైన వారు ఇవ్వడంలేదు. ఈ ఆచారాన్నిగాని లేకపోతే ఈ రూలుగాని తొలగించి విరివిగా ఇరిగేషన్ వెల్స్‌కి అప్పు ఇవ్వడానికి అంగీకరిస్తారా ?

శ్రీ టి హయగ్రీవాచారి :—అధ్యక్షా, మనము బావులక్రింద ఖర్చుపెడుతున్నప్పుడు, దాని ఫలితముకూడ ఉండాలి ఎంత అప్పుతీసుకుంటారో దానికి తగినవిధంగా ఫలితముకూడ వారికి ఉండాలి అందుకనే అది గ్రౌండ్‌వాటర్ డైరెక్టరేట్‌వారు సర్వేచేస్తున్నారు. అది లేకపోతే ఊరికే భావులు త్రవ్వి చాలా నష్టము వచ్చేపరిస్థితి ఉంటుంది. అందుకని వీలైనంతవరకు గ్రౌండ్ వాటర్ డైరెక్టరేట్‌తో కన్సల్ట్‌చేస్తే బాగుంటుందని ఉద్దేశము

శ్రీ పి. శ్రీరామమూర్తి (నాగరికటకం) :—పెద్ద్స కన్‌స్ట్రిక్ట్ చేయడానికి, పంప్‌సెట్సుకు ఇవ్వడం జరుగుతుంది గాని వాటర్ లేదు వెల్సులో, అటువంటప్పుడు పెద్ద్సకు మాత్రము ఇస్తే అది భూమికి ఎంతవరకు ఉపయోగపడుతుంది ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—అది వేరే ప్రశ్నండి.

శ్రీ ఎం ఓంకార్ (నర్సంపేట) :—ప్రయివేటుగా వ్యక్తులు ఇర్రిగేషన్ భావులు త్రవ్వుకోడం కోసం రుణాలు ఇస్తున్నప్పుడు, ఈ జియలాజికల్ డిపార్టుమెంటు అనుమతి ఎందుకు ఉండాలని ? గవర్నమెంటు తమ వైపున త్రవ్వించేటట్లైతే అటువంటి సర్టిఫికెటుయొక్క అవసరం ఉండవచ్చు. కాని విడిగా రైతులు త్రవ్వుకొనేటప్పుడు ఆ సూత్రము ఎందుకు వర్తింపజేయాలని ? కనుక పూర్వము మాదిరిగనే, అటువంటి అనుమతిలేకుండానే అప్పులు ఇచ్చేటట్లు దీనిని పునరాలోచిస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఈ పరిస్థితి వేరు. ప్రత్యేకంగా లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకుల నుంచి అప్పులు ఇచ్చేందుకు కొన్ని ప్రత్యేక ప్రాంతాలలో ఈ గ్రౌండ్‌వాటర్ డైరెక్టరేట్‌గారి అనుమతి తీసుకోవాలన్నారు.

శ్రీ ఎం. ఓంకార్ :—నా మనవి ఏమిటంటే, ఇప్పుడు ఈ భూమితనఖా బ్యాంకులు ఉన్నటువంటి ప్రతిచోట రైతులు తమ పొలాలలో స్వంతంగా బావులు

త్రవ్వుకోనడానికి దరఖాస్తులు పెట్టుకొంటున్నారు ఈ బ్యాంకులు ఎక్కడో ఒకచోట ఉంటే అది వేరే విషయము ఈ రోజున అవి విస్తారంగా ఉన్నాయి. కాబట్టి తప్పనిసరిగా ఎన్ని గ్రామాలకు వర్తించేటట్లుగా ఉంటుంది కాబట్టి ఈ భూమి తనఖాబ్యాంకు సభ్యులుగా ఉండి విడిగా త్రవ్వుకొంటామంటే, అటువంటి వారికి ఈ నిషేధము తొలగించాలని, ఆ విధంగా పునరాలోచిస్తారా ?

శ్రీ టి హయగ్రీవాచారి —ప్రయత్నం చేస్తాము

శ్రీ పి జనార్ధనరెడ్డి '—ఇప్పుడు జియాలాజికల్ సర్వే డిపార్టుమెంటువారు సర్వే చేస్తున్నారు. వారు సర్టిఫికెటు ఇస్తేనే త్రవ్వుకోవాలంటున్నారు మరి వారు ఏ సైంటిఫిక్ బేసిస్‌మీద చేస్తున్నారు, ఏ విజ్ఞాన శాస్త్రాన్ని వారు ఉపయోగిస్తున్నారు అంటే అదేమీ లేదు వారు డిగ్రీ తీసుకొన్నంతమాత్రాన ఇక్కడ బావి త్రవ్వవద్దు అని సర్వేచేయకుండానే కూడ సర్టిఫికెటు ఇస్తున్నారు, మా ప్రాంతములో మొదట ఒక ఇంజనీరు వచ్చి ఇక్కడ త్రవ్వవద్దని రిపోర్టు ఇస్తై, ఆ తరువాత గవర్నమెంటుకు అపీలుచేస్తై, ఇంకొక పెద్ద ఆఫీసరు వచ్చి త్రవ్వవచ్చు అని అన్నారు ఈ విధంగా ఆ డిపార్టుమెంటులో నె కాంట్రడిక్షన్ ఉంటుంది. కనుక అది సైంటిఫిక్ బేసిస్‌గా ఏమీ జరగడంలేదు. కాబట్టి డిపార్టుమెంటుమీద ఆధారపడి రైతులను ఇబ్బంది పెట్టకుండా, రైతులకు, డిపార్టుమెంటుకు సంబంధము లేకుండా రైతులకు అప్పులు ఇచ్చేటట్లు చేస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—మరి ఆ డిపార్టుమెంటునే కన్‌సల్టు చేయ వద్దంటే, మరి ఆ శాస్త్రాన్నే నమ్మవద్దనా ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి '—నేను ఛాలేంజి చేస్తాను, వారు ఇచ్చిన రిపోర్టుసరిగాలేవని.

శ్రీ టి హయగ్రీవాచారి '—ఒకవేళ అటువంటివి ఏమైనా ఉన్నట్లయితే, ప్రభుత్వ దృష్టికి తెస్తే, తప్పకుండా పరిశీలిస్తాము

శ్రీ టి. పురుషోత్తమరావు :—కొన్ని ప్రాంతాలలో ఈ విధంగా జియలాజికల్ డిపార్టుమెంటువారి పర్మిషన్ తీసుకోవాలని పెట్టినామని అన్నారు ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తము ఎన్ని ప్రాంతాలలో ఈ విధంగా పెట్టినారు. ఆ ప్రాంతాలను సెలెక్టుచేయడానికి బేసిస్ ఏమిటి ? అంతేకాకుండా స్వంతంగా త్రవ్వుకొనే బావులమీద మీ కంట్రోలు ఏమిటి ? కేవలం లాండ్ మార్టుగేజ్ బ్యాంకులవద్ద అప్పులు తీసుకొనేవాటిమీద కంట్రోలు పెట్టడంవలన ఏమి ఫలితం ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—దానికి వేరే ప్రశ్న వేయాలండి. ఇది నిజామాబాదు గురించి.

శ్రీ టి. పురుషోత్తమరావు :—దీనికి ప్రత్యేక ప్రశ్న ఎందుకండి. నిజామాబాదు అందులో ఒక ప్రత్యేక ప్రాంతము. కనుక అటువంటి ప్రత్యేకమైన ప్రాంతాలు ఎన్ని ఇచ్చారు. దానికి బేసిస్ ఏమిటి ? స్వంతంగా బావులు త్రవ్వుకొంటే, వాటిమీద మీ కంట్రోలు ఏమిటి ?

శ్రీ టి హయగ్రీవాచారి :— ప్రత్యేక ప్రశ్న వేస్తే, రాష్ట్రం మొత్తం మీద ఎక్కడెక్కడ ఈ విధంగా ఉన్నది, ఆ వివరాలు సేకరించి ఇవ్వవచ్చు. ఇప్పుడు ఆ వివరాలు అందజేయడం కష్టము. కనుక ప్రత్యేకంగా సభ్యులు ఆ వివరాలు ఇవ్వమని కోరితే ఇస్తాము

శ్రీ టి. పురుషోత్తమరావు :—అదే ఇప్పుడు ఇవ్వమని అడుగుతున్నాను.

శ్రీ టి. హయగ్రీవాచారి :—అయితే అందజేస్తాను.

శ్రీ ఎం శ్రీనివాసరావు (బన్సవాడ) —రాష్ట్రం మొత్తంమీద ఈ గ్రౌండ్ వాటర్ డైరెక్టరేట్ ఆఫ్సు అనేది హైదరాబాదులో ఉన్నది. మారుమూల ప్రాంతాలలో బావులు త్రవ్వుకోవాలని అప్పులు కోరేటప్పుడు, అక్కడ సరియైన సాంకేతిక నిపుణులు లేనికారణమున అక్కడవారికి న్యాయము జరగడానికి అవకాశము ఉండదు పైగా అప్పు ఇచ్చేటప్పుడు కూడ నా భూమిని తాకట్టుపెడితే గాని ఇవ్వరు, అటువంటప్పుడు ఇటువంటి రిస్ట్రిక్షన్ పెట్టడం సమంజసం కాదని తీసివేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హయగ్రీవాచారి :—లాండ్ మార్టుగేజ్ బ్యాంకునుంచి అప్పులు ఇవ్వడం అంటే దానివలన ప్రతిఫలము బాగా ఉండాలని, దానివలన లాభము లేకపోతే అప్పులు తీర్చుకోలేరు, చాలా నష్టపడతారు ఒకవేళ ఆ డిపార్టుమెంటు ఇచ్చినటువంటి రిపోర్టు సరియైనది కాదంటే అది విచారించడం బాగుంటుందిగాని, అసలే వద్దంటే బాగుండదు.

శ్రీ బి. యల్లారెడ్డి (ఇందుర్తి) :—పోయినసారి అసెంబ్లీలో ఈ ప్రశ్న వచ్చినప్పుడు, అలాంటి నిషేధాజ్ఞలు లేవని ముఖ్యమంత్రిగారు అన్నారు. తరువాత సభ్యులు తమకు తెలిసిన సమాచారము అందజేసినప్పుడు, అటువంటి నిషేధం ఉన్నట్లయితే అది తీసివేస్తామని అన్నారు. మరి దాన్నిగురించి ఇప్పుడు మంత్రిగారు ఏమీ చెప్పడంలేదు స్పష్టంగా. రెండవది, పూర్వమునుంచి కూడ ఎందరో బావులు త్రవ్వుకొని ఎంతో లాభము పొందుతున్నారు, ఈ డిపార్టుమెంటు సలహాలు ఏమీలేకుండా ఇప్పుడు ఈ జియాలాజికల్ డిపార్టుమెంటువారు వచ్చి ఒకచోట పడుతుంది ఒకచోట పడదు అని చెప్పడంమూలంగా అప్పులు ఇవ్వకపోవడం వలన రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ డిపార్టుమెంటువారికి సరియైనటువంటి సైంటిఫిక్ బేసిస్ ఉన్నదని మేము అనుకోవడంలేదు కనుక ఈ నిషేధమును లోగడ ముఖ్యమంత్రిగారు చేసిన వాగ్దానము ప్రకారము తీసివేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హయగ్రీవాచారి :—పరిశీలిస్తాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ప్రయివేటుగా స్వంతంగా బావులు త్రవ్వుకొనేవారికి ఈ నిషేధములేదు. డబ్బు ఉన్న మహారాజులు స్వంతంగా బావులు త్రవ్వుకొంటున్నారు. చిన్న రైతులు మాత్రము ఈ లాండ్ మార్టుగేజ్ బ్యాంకుల వద్ద డబ్బు తీసుకోవాలనుకొంటున్నారు. దానికి ఈ గ్రౌండ్ వాటర్ డైరెక్టరేట్ సర్టిఫికెట్ ఇవ్వాలంటున్నారు. వారిమీద స్టేట్ గవర్నమెంటుకు

ఏమి అధికారము ఉన్నది? లేకుంటే సెంట్రల్ గవర్నమెంటుయొక్క ఆదేశాలు ఉన్నాయా ఈ విధంగా చేయాలని మరి స్టేట్ గవర్నమెంటు ఎందుకు ఈ నిర్ణయము తీసుకొన్నది? దీనివలన రైతులు అల్లాడిపోతున్నారు. కనుక ఈ నిర్ణయాన్ని ఎందుకు మార్చుకోకూడదని?

శ్రీ టి హయగ్రీవాచారి :—పరిశీలిస్తామని చెప్పుతున్నాను. ఎందుకంటే కొన్నిచోట్ల వారి నిర్ణయము సరిగాలేదని, చాలెంజ్ చేస్తామని అంటున్నారు. కనుక తప్పకుండా ఇది పునః పరిశీలన చేస్తాము.

శ్రీ వి చక్రధరరావు (నిజామాబాద్) :— ఈ ప్రశ్న పైన ఒక పేపర్ టేబిల్ పైన పెట్టబడింది. దానిలో జియాలిజికల్ సర్వేవారు సర్వే చేసి 30 గ్రామాలలో గ్రౌండ్ వాటర్ రావడానికి వీలు లేదని అన్నారు నా కాన్స్టిట్యుయన్సీలో కొన్ని గ్రామాలు ఉన్నాయి జియాలిజికల్ సర్వే వారు సర్వే చేసినట్లుగా లేదె. సర్వే చేసినట్లయితే ఏ సంవత్సరంలో ఏ మాసంలో చేశారో మంత్రిగారు తెలిపాలి.

శ్రీ టి. హయగ్రీవాచారి :— డైరక్టరేట్ నుంచి ఈ ప్రాంతం తీసుకో వద్దని చెప్పారు. వారు సర్వే చేయిస్తున్నామని అన్నారు. సర్వే చేయించి తరువాత చూద్దాము అని ఉన్నది అన్సర్ వేగ్‌గా యున్నది. చాలామంది సభ్యులు చెప్పిన దానిని బట్టి సర్వే జరగలేదని అన్నప్పుడు మొత్తం పరిశీలిస్తే బాగా ఉంటుందని నా ఉద్దేశ్యం

## 15TH ANNUAL SESSION OE THE ASSOCIATION OF ENGINEERS

532—

* 959 Q.—Sri Vanka Satyanarayana :—Will the hon. Minister for Irrigation be pleased to state :

(a) what are the other grievances, besides retrenchment and reversions brought to the notice of the Government by the 15th Annual Session of the Association of Engineers, Andhra Pradesh (H·W.D.) held at Lower Sileru Project site in April 1972; and

(b) what is the action taken thereon ?

The Minister for Irrigation (Sri P. Narsa Reddy) :—(a) The other grievances are:

(1) Provide more competent Personal Assistants to Executive Engineers and Superintending Engineers.

(2) Revision of pay scales of engineers;

(3) Sanction of special pay of at least 40% of basic pay for staff engaged on investigation works or other special works ;

(4) Regularise the incharge arrangements in various cadres of the department ;

(5) Accord Selection Grades without review of performance in various cadres;

(6) Protection of pay of Assistant Engineers reverted and repromoted;

(7) Integration of services through regionalisation;

(8) Appointment of Junior Engineers through Service Commission;

(9) Prompt sanction for continuance of temporary posts;

(10) Appointment of engineers as administrators; and

(11) Superintending Engineers to be allowed to revise schedule of rates.

(b) The grievances are under examination of the Government.

శ్రీ వి సత్యనారాయణ :— అండర్ ది ఎగ్జామినేషన్ ఆఫ్ ది గవర్నమెంట్ అంటున్నారు. ఎప్పటికి ఈ నిర్ణయం తీసుకుంటారు ?

శ్రీ పి. నరసారెడ్డి :— ఇందులో schedule of rates గురించి నిర్ణయం తీసుకొన్నాము. అడ్మినిస్ట్రేటివ్ గా కాంపిటెంటా ? యిన్‌కాంపిటెంటా యివన్నీ మేము పరిశీలన చేస్తున్నాము Because they are engineers, we are giving them encouragement and trying to help them. టైమ్ చెప్పడానికి వీలులేదు.

శ్రీ వి. సత్యనారాయణ :— టైమ్ చెప్పడానికి వీలు లేదు కన్‌సిడరేషన్ అంటే—మీరు కన్‌సిడర్ చేసిన రోజువరకు టైమ్ కంటిన్యూ అవుతుంది అన్నమాట. కొన్ని యిమిడియేట్‌గా అమోదించి అమలు జరిపేవి కొన్ని ఉన్నాయి టైమ్ తీసుకొని ఆలోచించవలసినవి కొన్ని ఉన్నాయి. కనుక కాటగరైజ్ చేసి యిమిడియేట్‌గా అమలు జరిపే వాటి విషయంలో టైమ్ ఫిక్స్ చేసి నిర్ణయం తీసుకుంటారా ?

శ్రీ పి నరసారెడ్డి :— కేవలం అడ్మినిస్ట్రేటివ్ డిసిషన్స్ కావు ఫైనాన్షియల్ యింప్లికేషన్స్ ఉన్నాయి. పేస్కేల్స్ గురించి అన్నారు. బేసిక్ పే ఇన్‌వెస్టిగేషన్ వారికి యివ్వమన్నారు అసిస్టెంట్ యింజనీర్స్ ప్రమోట్ అయిన వారికి అదే పే స్కేల్స్ యివ్వమన్నారు. చాల విషయాలు ఉన్నాయి. కేవలం అడ్మినిస్ట్రేటివ్ అయితే ఫరవాలేదు. ఫైనాన్షియల్ యింప్లికేషన్స్‌తో కూడు కొన్నవి. కాబట్టి టైమ్ పడుతుంది

## Community Irrigation wells in Nellore District

583—

*272 Q.—Sri Nallapareddy Sreenivasul Reddy:—Will the hon' Minister for Social Welfare be pleased to state:

(a) the number of community irrigation wells sanctioned in Nellore District under Social Welfare grant for the benefit of the scheduled castes during the last five years i.e., from 1967-68 to 1971-72;

(b) whether all the wells have been completed; and

(c) if not, the reasons for not completing the works ?

The Minister for Social Welfare (Sri M. V. Krishna Rao) :—

(a) 36.

(b) No, Sir. While five wells have been completed, the work in respect of 19 is in progress and the work in respect of 12 has not been started.

(c) The Engineering staff was otherwise heavily engaged on drought relief works and the works under crash programme for rural employment etc. The Executive Engineer, Zilla Parishad, Nellore has promised to complete all the irrigation wells before 1-12-1972.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి .— 5 సంవత్సరాలుగా 36 చోట్ల హరిజనులకు సామాజిక వ్యవసాయపు బావులు మంజూరు అయినవి. 5 సంవత్సరాలకు 5 బావులు పూర్తి అయినాయి ఇంకా 31 బావులు పూర్తి కావాలి అందులో 18 ప్రారంభించినట్లు చెప్తున్నారు. 5 సంవత్సరాల నుంచి కరువు పనులు లేవు కరువు పనుల మీద చెప్తున్నారు మంత్రిగారు 1,2 సంవత్సరాలుగా కరువు ప్రోగ్రామ్, క్రాష్ ప్రోగ్రామ్ ఉండినది. మొదటి మూడు సంవత్సరాలు ఈ ఇంజనీరింగ్ సిబ్బంది ఏమి చేశారు ? చేయకపోతే ఏమి చర్య తీసుకొన్నారు ఉదాహరణకు—బూదనం అనే చోట బావి త్రవ్వి కూడ వారికి బిల్లు ఇవ్వక బాధ పెడుతున్నారు పంచాయతీలో సర్‌పంచ్‌లు. ఇంత అక్రమాలు జరుగుతూ ఉంటే సోషల్ వెల్‌ఫేర్ శాఖ ఏమి చేస్తున్నది ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— 5 సంవత్సరాలు కాదు. 6-12-1969 తారీఖున జి. ఒ. ఎమ్. ఎస్. నం 2663, ఎడ్యుకేషన్, యివ్వడం జరిగింది. ఇప్పటికి రెండుసంవత్సరాల 8 నెలల 2 రోజులు అయింది 5 సంవత్సరాలు కాలేదు. వారు డిలే చేసినందుకు చర్య తీసుకోవడానికి కూడ అడగడం జరిగింది ఎక్జిక్యూటివ్ యింజనీర్ డిశంబరు లోపల కంప్లీట్ చేసి యిస్తామని వాగ్దానం చేశారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— రెండు ముక్కాలు సంవత్సరంలో 5 బావులు త్రవ్వినారు అంటే అది ప్రగతికి సూచన కానే కాదు. హరిజనులు, గిరిజనులు అని నినాదాలు యిస్తున్నాము వెంటనే ఏ సమితిలో అయితే పనులు జరగలేదో, ఆ సమితికి యితర సమితుల నుంచి డైవర్ట్ చేసి అయినా పని పూర్తి చేయిస్తారా ? నిర్లక్ష్యం చేస్తున్న ఇంజనీరింగ్ శాఖ మీద తగు చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎమ్. వి. రామకృష్ణారావు :— నిర్లక్ష్యం చేసిన వారిమీద చర్య తీసుకుంటాము దాదాపు బిగిన్ చేశారు ఇప్పుడు బిగిన్ చేస్తున్నారు మళ్లీ డైవర్ట్ చేయడానికి అవకాశం ఉన్నదో లేదో పరిశీలించవలసి ఉంటుంది. మొత్తం 39 బావులు డిశంబరు నెలాఖరు లోపల పూర్తి చేస్తామని చెప్పినారు.

శ్రీ కె. నరసయ్య (పాలకొండ) :— ఈ బావులకు ఎంత సొమ్ము కేటాయించబడింది ? ఏ పద్ధతిలో హరిజనులు తీర్చుకోవడం జరుగుతుంది ప్రతి జిల్లాకు ఈ స్కీము యున్నదా ? ఒక్క నెల్లూరు జిల్లాకు, శ్రీకాకుళం జిల్లాకే ఉన్నదా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :— జిల్లా పరిషత్‌లకు అన్‌స్పెంట్ బాలెన్‌సెస్ ఉన్నాయి. ఆ బాలెన్‌సెస్ వెల్స్ త్రవ్వడానికి ఉపయోగించారు ఇతర జిల్లా పరిషత్‌లలో వారు వేరే కార్యక్రమాలు మొదలు పెట్టారు. కృష్ణా జిల్లా పరిషత్ Milch cattle బావులు రకరకాలుగా యిచ్చారు నెల్లూరు జిల్లా వారు మాత్రం 36 బావులు ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ కె. నరసయ్య :—ఒక్కొక్క బావికి ఎంత శాంక్షన్ అయింది ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—5 వేల రూపాయలు

శ్రీ కె నరసయ్య :—ఏ పద్ధతిలో తీర్చుకోడానికి అవకాశం యున్నది ?

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు :—మామూలు పద్ధతిలోనే.

శ్రీ వి. శ్రీకృష్ణ :—శాంక్షన్డు వెల్స్ త్రవ్వి పూర్తిచేయడానికి డిలే జరగడానికి కారణం ఏమిటి ? రెండున్నర సంవత్సరాలు పట్టడానికి కారణం ఏమిటి ?

శ్రీ ఎమ్. వి కృష్ణారావు :—ప్రారంభించారు ఇంజనీరింగ్ స్టాఫ్ యితర కార్యక్రమాల ఒత్తిడి వల్ల దీనిమీద ఎక్కువ కాన్‌సన్‌ట్రేషన్ చేయలేక పోయినామని వారి రిపోర్టు. దీనికి ప్రయారిటీ యిచ్చి పూర్తి చేయాలని మేము ఉత్తరువులు ఇవ్వడం జరిగింది

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆ కారణంతో శాటిస్‌ఫై అవుతున్నారా ? అక్కడ బావి త్రవ్వడానికి శాంక్షన్ అయింది. డబ్బు యిచ్చిన తరువాత ఇంజనీరింగ్ స్టాఫ్ యితరత్రా డైవర్టు కావడంవల్ల త్రవ్వలేదు అంటే ఇం॰ నీర్లు ఉంటేగాని బావి పూర్తి కాదా ? వారు చెక్ మెజర్‌మెంట్, చూడడం యివ్వన్నీ జరగాలి. దీనికి యింకో మార్గం లేదా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—డిలే అయింది కాబట్టి వారిని ఎక్స్‌ప్లనేషన్ అడిగాము.

శ్రీ పి శ్రీరామమూర్తి :—సోషల్‌వెల్‌ఫేర్ గ్రాంటు క్రింద షెడ్యూల్ కాస్టుకు యివ్వబడిన బావులలో వారి భూములు లేకుంటే ఈ గ్రాంటు క్రింద సాధారణమైన భూస్వాములు త్రవ్వించుకొన్న రిపోర్ట్సు ఏమైనా వచ్చినాయా ? వస్తే వాటిమీద ఎటువంటి చర్య తీసుకొన్నారు ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—మాకు అటువంటిది ఏమి రాలేదు. ఏదైనా ఉంటే పరిశీలన చేస్తాము.

శ్రీ ఎ వీరప్ప (నల్లమడ) :—సోషల్‌వెల్‌ఫేర్ స్కీములో ఎద్దులు వగైరాలు పంపిణి చేయాలని ఉంటే ఆ మొత్తాలు కూడ ఫామిన్ క్రింద చేర్చు కోవాలని కలెక్టర్స్ ఉద్దేశ్యపడినట్లు, ఆ విషయంలో వాళ్లు ఆ రకంగా డైవర్టు చేసినట్లు ఉన్నది ఆ ఫండ్స్ వాటికి ఉపయోగించాలనే నిర్ణయం యున్నదా ? వాటిని ఫామిన్ హెడ్స్ క్రింద చేంజ్ చేసే అవకాశం యున్నదా ?

శ్రీ ఎమ్ వి కృష్ణారావు :—దీని క్రింద యింకా ఏమైన చేయాల్సింది ఉంటే ఫామిన్ క్రింద కూడ చేసుకోవచ్చు

శ్రీ ఎ వీరప్ప :—ఆ హెడ్ క్రింద ఉన్నది ఆ హెడ్ కే ఖర్చు పెట్టాలి. వెనుకబడిన వర్గాలకు, సోషల్ వెల్ ఫేర్ కు యిచ్చిన దానిని దానికి విడిచిపెట్టి వేరేదానికి వినియోగించేది అంత భావ్యం కాదు కలెక్టర్సు ఆ విధంగా అంటున్నారు. మంత్రిగారి అభిప్రాయం ఏమిటి ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—షెడ్యూల్ కాస్టుకు, బ్యాక్ వర్డ్ క్లాసుకు, షెడ్యూల్ ట్రైబ్స్ కు యిచ్చినది దానికే ఖర్చు పెడతారు డ్రాట్ ఏరియా అయితే డ్రాట్ ఫండ్స్ కూడ ఖర్చు పెడతారు.

### APPOINTMENT OF PARLIAMENTARY STUDY TEAM FOR THE WELFARE OF S. CS. AND S. TS.

534—

*482.Q.—Sri M. Nagi Reddy :—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) whether the Central Government have appointed a Parliamentary Study Team to go into the matters pertaining to the Welfare of the Scheduled Castes and Tribes;

(b) if so, whether any persons belonging to our State are in the said team;

(c) if so, the names of those persons;

(d) the items that are examined by the said team ;

(e) whether they have submitted any report; and

(f) whether a copy of the said report will be supplied to the members ?

Sri M, V. Krishna Rao :—(a) A Parliamentary Committee on the Welfare of the Scheduled Castes and Scheduled Tribes with 30 members of Parliament, twenty from Lok Sabha and ten from Rajya Sabha has been appointed for the period from 1971–'73. This Committee has constituted three Study Groups for undertaking on-the-spot study tours of different places in connection with the subjects undertaken for examination during 1971–'72.

(b) No Sir.

(c) Does not arise.

(d) The Study Group III of the said Committee toured in Andhra Pradesh from 14th to 23rd September, 1971 and visited a number of institutions and projects in Hyderabad, Khammam, Warangal, Krishna and Visakhapatnam Districts, run for the benefit of the Scheduled Castes and Scheduled Tribes. During its tour, the Study Group met several non-officials to hear their view-points on the conditions of the Scheduled Castes and Scheduled Tribes and their suggestions for the Welfare of these Communities.

(e) Yes Sir, in December 1971.

(f) Yes Sir.

శ్రీ యం. నాగిరెడ్డి :—ఆ రిపోర్టు కాపి యిస్తామన్నారు, ఎప్పుడు యిస్తారు ?

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు :—రిపోర్టు వచ్చినది. వారి రికమెండేషన్స్ లేవు. వారి టూర్ డిస్కషన్స్ ఆ రిపోర్టు పంపించారు. మేము రికమెండేషన్స్ అగిగాము ఆ రికమెండేషన్స్ రాగానే మొత్తం సబ్‌మిట్ చేస్తాము.

శ్రీ యం నాగిరెడ్డి :—30 మంది సభ్యులతో వేస్తే—మన ప్రాంతంలో కూడ ట్రైబల్ ఏరియా ఎక్కువగా ఉన్నది, అటువంటి పరిస్థితులలో 30 మంది మెంబర్‌లలో మన స్టేటు నుంచి ఒక్క మెంబరు లేరు ఏమిటి ?

శ్రీ ఎమ్ వి కృష్ణారావు :—అది పార్లమెంటుకు సంబంధించినది వారు వేయలేదు.

## Regional Training Centre for Driving Motor Vehicles

535—

* 1223 Q.-Sri Nallapareddy Srinivasulu Reddy:-Will the hon Minister for Transport be pleased to state :

(a) whether Regional Training centres for imparting training in driving motor vehicles are proposed to be started in the state;

(b) if so, their number and location; and

(c) whether persons trained in these centres only will be appointed as drivers in Government Departments or in the Road Transport Corporation?

The Minister for Transport (Sri K. Prabhakara Reddy):—(a) (b) and (c):—The proposal to start training centres for imparting training in driving Motor Vehicles in the State is under consideration of the Government.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: —ప్రభుత్వం పరిశీలించడం ఎప్పటికి పూర్తి అవుతుంది ? ఎప్పటికి కార్యరూపం ధరిస్తుంది ? ఆ ప్రతిపాదనఎలాంటిదో వివరిస్తారా ?

శ్రీ కె. ప్రభాకరరెడ్డి: —గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ట్రాన్స్‌పోర్టు డెవలప్‌మెంట్ కౌన్సిల్, స్టేట్ ట్రాన్స్‌పోర్టు అడ్వయిజరి కమిటి ఈవిధంగా 1971 లో రాష్ట్రాలకు సూచన చేశారు. To have Regional Training Centres run by the Government itself. So we decided to have Training Centres in various places. We have not yet finalised the places and how it should be done.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: —ప్రభుత్వం ముందువున్న ప్రతిపాదనలు ఏవి ? ఏ రూపంలో ఉన్నాయి ఆ ప్రతిపాదనలు వివరించాలి ?

Sri K. Prabhakar Reddy :—They are in the final stage.

శ్రీ టి. పురుషోత్తమరావు: —ట్రెయినింగు సెంటర్స్‌కు ఖర్చు ఎంత అవుతుంది ? అంచనా తెలుసా ?

శ్రీ కె ప్రభాకరరెడ్డి: —ట్రాన్స్‌పోర్టు కమీషనరును, డైరక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్‌ను వారి ఒపినియన్ అడిగాము. డైరక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ వారు మూడులక్షలు అవుతుందనిచెప్పారు ఇప్పుడు ఆర్థిక పరిస్థితులదృష్ట్యా అది మేము తీసుకొనే పరిస్థితిలో లేము అది ఆర్ టి సి వారినే తీసుకోవలసిందిగా కోరాము. ఇదివరకు విజయవాడలో యిటువంటి సెంటర్ రోడ్‌రవాణాసంస్థ వారు నడిపిస్తున్నారు. హైదరాబాదులోకూడ ఆర్ టి. సి. వారితో ఈవిధంగా ట్రెయినింగ్ సెంటర్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలుయిచ్చాము దానికి డైరక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంటు, ఆర్ టి సి అధికారులు తుదిరూపం యిస్తూఉన్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: —ఈ శిక్షణాకేంద్రాలలో స్త్రీలను కూడ చేర్చుకొని శిక్షణయిస్తారా?

Sri K. Prabhakar Reddy: —Irrespective of caste, creed or sex.

## CO-OPERATIVE SUGAR FACTORIES IN THE STATE

586—

* 201 Q.—Sri D. Venkatesam :—Will the hon. Minister for Handlooms and Co.operative Factories be pleased to state :

(a) the number of Co-operative Sugar Factories functioning in the State;

(b) the productive capacity of those factories; and

(c) the names of the factories in which steps are being taken to increase the productive capacity?

The Minister for Handlooms & Co-operative Factories (Sri G. Rajaram):-(a) There are eight Co-operative Sugar Factories functioning in the State.

(b) The productive capacity of these factories is 7350 tonnes per day.

(c) 1. Chittoor Co-operative Sugars Limited

2. Palakol Co-operative Agricultural & Industrial Society Limited.

3. Anakapalli Co-operative Agricultral & Industrial Society Limited.

4. Thandava Co-operative Agricultural & Industrial Society Limited.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: —సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఎన్నిలాభంలో నడుస్తున్నాయి, ఎన్ని నష్టంలో నడుస్తున్నాయి? మూసివేసినవి ఏమైనా ఉన్నాయా?

శ్రీ జి రాజారామ్ :—మూసి వేసినవి ఒక్కటీలేదు 71–72 లో దాదాపు అన్ని ఫ్యాక్టరీలు లాభాలలోఉన్నాయి.

శ్రీ వి. సత్యనారాయణ: —ఈ షుగర్ ఫ్యాక్టరీలు 71–72 లో లాభాలలో ఉన్నాయి అనిచెప్పారు డబ్బుదుర్వినియోగంఅయిందని, అమ్మకాలలో అన్యాయం జరిగిందని, ఉద్యోగాలలో పక్షపాతం చూపించారని కంప్లయింట్స్ వచ్చినాయా ? కంప్లయింట్ వస్తే ప్రభుత్వం ఏఫ్యాక్టరిపైన అయినా చర్య తీసుకొన్నదా ? లేక ఎంక్వయిరి కమిటివేసినదా ?

శ్రీ జి రాజారామ్: —పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరి విషయంలోమాత్రం కొన్నికంప్లయింట్స్ రావడంజరిగింది ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ యొక్క వ్యవహారాలలో విచారణ జరపవలసిందని నిర్ణయించి ఆఫీసరునువేశారు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి: —పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరి విషయంలో కంప్లయింట్సు వచ్చినాయి అన్నారు. దాదాపు 20 లక్షలకు సంబంధించి కంప్లయింట్సు అంటున్నారు ఎంతవరకు వాస్తవం ?

శ్రీ జి రాజారామ్: —డబ్బు 20 లక్షలు, 10 లక్షలు అనిలేదు There are several complaints of irregularities Apart from them, there is a specific complaint that during the cyclone, the Managing Director had entered into the records that 2,000 bags of sugar have melted away అది మేనేజింగు బోర్డుకు తదితరుల నోటీసుకు రాలేదని తెలియడంవల్ల దానిలో విచారణ జరపాలని విచారణ జరుపుతున్నాము.

శ్రీ పి రామమూర్తి: —అముదాలవలస కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరి 1200 టన్నులనుంచి 2000 టన్నులవరకు క్రషింగ్ కెపాసిటి యింక్రీజు చేస్తూ ప్రపోజల్ పంపించడం జరిగింది. కాని ప్రభుత్వం రిజెక్టుచేస్తూ ఆర్డర్స్ యిస్యూ చేశారు. దానికి కారణాలు ఏమిటి ?

శ్రీ జి. రాజారామ్: —అముదాలవలసఫ్యాక్టరి తరఫున ఎక్సుపాన్షన్‌కు రిక్వెస్టులేదు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—పాలకొల్లు ఫాక్టరీకి సంబంధించి కంప్లయింట్ ఏ తేదీన వచ్చినది ? ఏ తేదీన ఎంక్వయిరి ఆఫీసర్‌ను వేసినారు. ఇప్పుడు స్టేజ్ ఆఫ్ ఎంక్వయిరి ఏమిటి ?

శ్రీ జి. రాజారామ్ :—జూన్‌లోనే ఎంక్వయిరి వేయడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—పాలకొల్లు షుగర్ ఫాక్టరి మీద మొదటి కంప్లయింట్ వచ్చిన డేట్ ఏమిటి ? ఎంక్వయిరి ఆఫీసర్‌ను ఎప్పుడు వేశారు ? ఇప్పుడు ఏ స్టేజిలో యున్నది ? ఆఫీసర్ ఎవరు ?

శ్రీ జి. రాజారామ్ :—కంప్లయింట్సు చాల కాలం క్రితమే వచ్చి ఉండెను. బోర్డు ఆఫ్ డైరక్టర్సు, తదితరులు, నేను అక్కడికి వెళ్లినప్పుడు కంప్లయింట్సు

చేయడం జరిగింది ఆ తరువాతనే పాత కంప్లయింట్సు చూసి, నాకు వచ్చిన కంప్లయింట్సు అన్ని చూసి యిందులో విచారణ జరపడానికి అవకాశం ఉన్నది, కారణాలు ఉన్నాయనే ఉద్దేశ్యంతో విచారణ జరపడానికి నిర్ణయించి ఆఫీసర్‌ను వేశాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :—పాతకంప్లయింట్సు కూడ చూసినప్పుడు ఫస్టు కంప్లయింటు డేట్ ఏది ?

శ్రీ జి రాజారాం :—డేట్ లేదు.

శ్రీ వంక సత్యనారాయణ :—షుగర్ ఫాక్టరి రైతులు, మేనేజింగు డైరక్టర్ పంచదార మిల్లునే తినేస్తున్నారు. ఆయన ప్రత్యేకంగా సినిమాహాలు కట్టుకుంటున్నాడు ఉద్యోగుల దగ్గర లంచాలు పుచుకుటున్నాడు అని స్పెసిఫిక్‌గా జనరల్ బాడి ఏకగ్రీవంగా తీర్మానం చేసినప్పటికి చాల లేట్‌గా ప్రభుత్వం ఎంక్వయిరి వేశారు. ఎంక్వయిరి వేసిన తరువాత ఆయనను ట్రాన్సుఫర్ చేసినప్పటికి సబ్‌స్టిట్యూట్ రాకపోవడంవల్ల 60 మంది ఉద్యోగస్థులను ప్రమోట్ చేసి దానినంతా పాడు చేశాడు. అటువంటప్పుడు స్పెసిఫిక్‌గా యింతవరకు ఏమైనా చర్యలు తీసుకొన్నారా ? తీసుకోకపోతే తీసుకోడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ జి రాజారాం :—కంప్లయింట్సు రాగానే మొట్టమొదలు ఆయనను అక్కడనుంచి ట్రాన్సుఫర్ చేయడం జరిగింది. ట్రాన్స్‌ఫర్ చేయడంతో పాటు ఎంక్వయిరి చేయడం జరిగింది. ట్రాన్స్‌ఫర్ చేసిన తరువాత నెలవరకు చార్జు యివ్వకుండా అక్కడనే యుండి కొన్ని చర్యలు తీసుకొన్నాడు. ఆయన ట్రాన్స్‌ఫర్ డేట్ నుంచి తీసుకొన్న చర్యలుగాని యిచ్చిన ప్రమోషన్స్‌గాని యింక వేరే కార్యక్రమాలు ఆయన చేసినవన్నీ స్టే చేయబడినాయి, ఇప్పుడు ఆయన అక్కడ లేదు. వేరే ఆఫీసర్‌ను పంపడం జరిగింది.

శ్రీ వి శ్రీకృష్ణ :—ట్రాన్స్‌ఫరు చేసినాకూడా ఆయన వెళ్ళకుండా కంటిన్యూ కావడానికి ఎట్లా అవకాశం ఇచ్చారు ?

శ్రీ జి రాజారాం :—ఒక ఆఫీసరును ట్రాన్సఫరు చేసినప్పుడు ఫలానా తేదీలోగా ఛార్జి యివ్వవలసింది అని ఉండదు. ఆయన యాజ్ ఎర్లీ యాజ్ పాసిబుల్ ఛార్జి యివ్వాలి ఆయన ఛార్జి యివ్వకుండా అక్కడే ఉన్నాడు కొన్ని కారణాలు చూపించి ఏవో యిబ్బందులున్నాయని చెబుతూ, ఫ్యాక్టరీ విషయంలో మాత్రం కొన్ని నిర్ణయాలు తీసుకొంటూ, కొంత కార్యక్రమం చేశాడు. అందులో అర్హత లేని కొందరికి ప్రమోషన్సు యివ్వడం, కొందరికి యింక్రిమెంట్సు యివ్వడం ఇటువంటి కార్యక్రమాలు చేశాడు కాబట్టి అవన్నీ బ్లాంకెట్‌గా ఆపేసి విచారణ జరపవలసిందని, న్యాయంగా వున్నవాటిని ఒప్పుకోవలసిందని ఆర్డర్సు చేశారు

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఇప్పుడైనా ఎప్పటికి ఆయన రిలీవ్ అవుతాడో చెప్పగలరా ?

శ్రీ జి. రాజారాం :—రిలీవ్ అయిపోయాడు.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—మేనేజింగు డైరెక్టరుమీద విచారణ ప్రారంభించామన్నారు. వారితోడు మేనేజరు, అసిస్టెంటు మేనేజరు కూడా లక్ష రూపాయలు ఖర్చు చేశారు. వారిని ఏమీ చేయలేదా? వారిమీద కూడా ఎంక్వయిరీ పెట్టలేదా? అది పరిశీలనలో వున్నదా? లేకపోతే ఇప్పుడైనా పరిశీలిస్తారా?

శ్రీ జి. రాజారాం :—51 వ సెక్షను క్రింద మొత్తం వ్యవహారాలన్నీ ఎంక్వయిరీ చేయించడం జరుగుతోంది

శ్రీ ఎం. నాగిరెడ్డి :—కో ఆపరేటివు షుగర్ ఫ్యాక్టరీలలో చిత్తూరులోని ఫ్యాక్టరీ నష్టంలో నడుస్తోంది. ప్రయివేటు షుగర్ ఫ్యాక్టరీలతో పోటీ ఉంటున్నది మొలాసెస్ అమ్మకంలోగాని, షుగర్ ప్రభుత్వానికి యివ్వడంలో కానీ, చెరకు కొనడంలో హెచ్చు తగ్గులవల్ల గానీ వారు నష్టం పొందుతున్నట్లు కనిపిస్తోంది. షుగర్ ఇండస్ట్రీని జాతీయం చేసి అయినా కో ఆపరేటివు షుగర్ ఫ్యాక్టరీస్ బ్రతకడానికి ఏమైనా చర్చలు తీసుకుంటారా ?

శ్రీ జి రాజారాం :—ప్రయివేటు రంగంలో వున్న షుగర్ ఫ్యాక్టరీస్ నేషనలైజు చేయాలని యీ శాసనసభలో రిజల్యూషను చేసిన సంగతి కూడా గౌరవసభ్యులకు తెలుసు కో ఆపరేటివు షుగర్ ఫ్యాక్టరీస్ ఫార్మర్సు క్షేమం కోసం నిర్మించబడినాయి కాబట్టి ఇందులో ప్రభుత్వం వారికి తగిన షుగర్ కేను రేటు నిర్ణయిస్తుంది. యిస్తుంది కాబట్టి లాభాలు తక్కువ వస్తున్నాయి. ప్రయివేటు ఫ్యాక్టరీస్ పై అది ఖచ్చితంగా అమలుచేయడంలేదు కాబట్టి వారికి లాభాలు ఎక్కువ వస్తున్నాయి.

శ్రీ జి. సోమశేఖర్ :—హిందుపురంలో షుగర్ ఫ్యాక్టరీ పెట్టాలని కేబినెట్ డెసిషను తీసుకన్నట్లు తెలిసింది అది ఎంతవరకూ వచ్చింది ?

శ్రీ జి. రాజారాం :—కాబినెట్‌లో అటువంటి నిర్ణయం జరగలేదు కానీ ముఖ్యమంత్రిగారు అక్కడ షుగర్ ఫ్యాక్టరీ పెట్టడానికి అవకాశం ఉందా, అది పరిశీలించండి అని చెప్పినమాట నిజం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—క్వశ్చన్ నం, 537.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఆన్ ఎ పాయింటాఫ్ ఆర్డర్, సర్. బలరామిరెడ్డిగారికి యీ శాసనసభ లీవు గ్రాంటు చేసి ఉన్నది. ఆయన హాస్పిటలులో వున్నసందర్భంలో వారు వేసిన ప్రశ్నలకు సమాధానాలు రావడం యిక్కడ రూల్సుకు అనుకూలంగా ఉంటుందా, విరుద్ధంగా ఉంటుందా దీనిపైన తమరు రూలింగు యివ్వాలని కోరుతున్నాను

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—అటువంటిదేమీలేదు, సమాధానాలు రావచ్చు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అయితే, నేను ఆ ప్రశ్న వేస్తున్నాను.

## ANICUT ACROSS SWARNAMUKHI RIVER

537—

* 66 Q.—Sri A. Balaram Reddy (Kalahasti) :—Will the hon Minister for Minor Irrigation be pleased to state:

(a) whether an anicut scheme has been taken up across Swarnamukhi river at Pulluru in Srikalahasti Taluq;

(b) what is the cost of the original estimate ;

(c) whether the original estimate has been revised later;

(d) if so, how many times and what is the final estimate;

(e) the reasons for revising the estimates more than once ; and

(f) when was the scheme started and when it is likely to be completed?

The Minister for Irrigation deputised the Minister for Minor Irrigation and answars the questions (Sri P. Narsa Reddy) :—(a) Yes, Sir.

(b) The cost of the original estimate is Rs. 9,98,000 on works and Rs. 11,33,900 including direct and indirect charges.

(c) Yes, Sir.

(d) The estimate for the work was revised thrice by the Superintending Engineer, finally the revised estimate for Rs. 36.10 lakhs was received by the Government from the Chief Engineer.

(e) The reasons for revising the estimate are.

(i) The original site as proposed in the estimate has shifted 3 furlongs down stream.

(ii) The design features of various items of works like walls, aprons, cut-offs etc, have been changed based on the site conditions etc. Different classification of soil in the channel have been met with.

(iii) The cost of materials and machinery also has exceeded the provision in the original estimate.

(iv) In the original estimate only L. S. Provisions were made without detailed estimates. During execution, details were worked out and the actuals have been incorporated in the revised estimate.

(f) The scheme was started on 1-2-1964. The Scheme will be completed within a year after the revised estimate is sanctioned subject to availability of funds.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఫైనల్ ఎస్టిమేటు ఎంత ?

శ్రీ పి. నరసారెడ్డి :—36 లక్షలు.

శ్రీ ఒ వెంకట సుబ్బయ్య :—ఈ స్కీము 1-4-64 లో బిగిన్ చేశారు. 66 లో ప్రశ్న వేస్తే యిది జవాబు వచ్చింది. 69 లో మళ్లా స్టార్టు చేశారు 69 నుంచి 72 వరకూ—రివైజ్డు ఎస్టిమేటు యిప్పటికీ శాంక్షను కాలేదు 5,900 ఎకరాలు ఆయకట్టు ఉన్నది రివైజ్డు ఎస్టిమేటు త్వరగా శాంక్షను చేయిస్తారా?

శ్రీ పి నరసారెడ్డి .—గవర్నమెంటు ఉత్తరువు జారీ చేసింది చీఫ్ ఇంజనీరును పరిశీలన చేయమన్నాము. సూపరింటెండింగు ఇంజనీరు మూడు నాలుగు సార్లు రివైజ్డు చేస్తూ పోయాడు—అందువల్ల అవన్నీ దృష్టిలో పెట్టుకొని గవర్నమెంటుకు ఒక రిపోర్టు సబ్మిట్ చేయమన్నాము, ఆయిన తరువాత శాంక్షను చేస్తాము

శ్రీ వి శ్రీకృష్ణ :—రివైజ్డు ఎస్టిమేటువల్ల ఆయకట్టు పెరిగిందా?

శ్రీ పి నరసారెడ్డి :—ఏమీ పెరగలేదు.

శ్రీ వి శ్రీకృష్ణ .—ఒరిజినల్ ఎస్టిమేటుకు నాలుగురెట్లు పెంచవలసిన అవసరం ఏమి వచ్చింది?

శ్రీ పి నరసారెడ్డి —రీజన్స్ మనవిచేశానుకదా. మొదట ఎస్టిమేటు తాత్కాలికంగా వేశారు లెవెలు, సాయిలు చూడకుండా, ఫీడరు ఛానెల్స్— అవన్నీ చూడకుండానే తాత్కాలికంగా ఎస్టిమేటు 63 లో తయారుచేశారు కాలాతీతం అయింది, యిప్పుడు 36 లక్షల ఎస్టిమేటు

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఆ కాంట్రాక్టరు పేరు ఏమిటి?

శ్రీ పి నరసారెడ్డి :—శివశంకర రెడ్డి

శ్రీ ఎం నాగిరెడ్డి :—మొదట ఎస్టిమేటు చేసినదానికంటే యిప్పుడు వేసిన ఎస్టిమేటులో క్వాంటిటీ ఆఫ్ వర్క్ పెరిగిందా? సాయిల్సులో డిఫరెన్సువచ్చి ఎస్టిమేటు పెరిగిందా రేట్సులో పెరుగుదలవల్ల పెరిగించినుకొంటున్నారా?

శ్రీ పి. నరసారెడ్డి :—వారు చెప్పినవన్నీకూడా ఇందులో యిమిడి వున్నాయి డిజైను ఛేంజి అయింది మొదట వేద్దామనుకున్నది—మూడు ఫర్లాంగుల క్రింద వేశారు ఫౌండేషన్సు ఎక్స్కవేట్ చేస్తే డీప్ అయింది—డిజైను మున్నగునవన్నీ కూడా మారినందువల్ల యీ ఎస్టిమేటు పెరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—రివైజ్డు ఎస్టిమేట్సు జరిగిన కేసులు పరిశీలిస్తే చాలా దగా జరిగినట్లు తెలుస్తున్నాయి ఈ విషయంలోకూడా ఎస్టిమేటు వేసే ఆఫీసర్సు, కాంట్రాక్టరు కొల్యూజన్ అవడంవల్ల—ఆయకట్టు పెరగకుండానే నాలుగు రెట్లు పెరిగిందేమో పరిశీలన చేయిస్తారా?

శ్రీ పి. నరసారెడ్డి :—చీఫ్ ఇంజనీరును అన్ది స్పాట్ యిన్స్పెక్ట్ చేసి, సూపరింటెండింగు ఇంజనీరు చూపించిన రీజన్సు కరెక్టా కాదా అనేది పరిశీలించి రిపోర్టు యివ్వమని చెప్పాము అది వచ్చిన తరువాత తెలుస్తుంది

శ్రీ టి పురుషోత్తమరావు :—9 లక్షలిది 36 లక్షలకు పెంచబడింది. ఎస్టిమేటు రివైజుచేసి పెంచినప్పుడు అదే కాంట్రాక్టరుకు యివ్వకుండా ఫ్రెష్‌గా టెండర్స్ ఎందుకు కాల్ ఫర్ చేయలేదు ?

శ్రీ పి నరసారెడ్డి —మొదట టెండరు 9 లక్షలు—డైరెక్టు అండ్ ఇండైరెక్టు ఛార్జెస్ కలిసి 11½ లక్షలు అయింది. స్వర్ణముఖ రివరుపైన 9 లక్షల కంటె కొంచెం ఎక్కువగా 68 లో చేశారు. ఆ తరువాత ఛానెలు, స్లూయిసెస్ అవన్నీ సరిగాలేవని వాళ్లు ఒరిజినలు సైటుకూడా మార్చవలసివచ్చింది.

శ్రీ టి. పురుషోత్తమరావు :—మొదట ఇచ్చినప్పుడు 9 లక్షలకు యిచ్చి దానిమీద ఎక్సెస్ వేసి 11 లక్షలకు కాంట్రాక్టు ఇచ్చారు. మళ్లా 36 లక్షలకు రివైజ్డ్ ఎస్టిమేటు చేసి ఐటమ్స్ మార్చుకున్నప్పుడు ఫ్రెష్ టెండర్స్ పిలవవలసిన అవసరం ఎందుకు ఏర్పడలేదు ? వేరే టెండర్స్ పిలవకపోవడం అదే కంట్రాక్టరుకే మళ్ళా యివ్వాలని ఉద్దేశం కదా ? ఆ కాంట్రాక్టరుకే లాభం చేయాలనే ఉద్దేశం కాదా ?

శ్రీ పి నరసారెడ్డి .—ఈ ఆనకట్ట కాకుండా యీ సప్లయిఛానెలు, వేరే పనులకు సెపరేట్ టెండర్స్ కాల్ ఫర్ చేస్తున్నారు.

శ్రీ ఒ. వెంకట సుబ్బయ్య (వెంకటగిరి) :—ఈ ఎస్టిమేటు పది లక్షలలోపే చేయడానికి కారణమున్నది. పది లక్షలు దాటితే సెంట్రలు గివర్నమెంటుకు వెళ్ళవలసి వుంటుందని సుబ్బారెడ్డిగారు పది లక్షలకు దానిని పరిమితిచేసి ఆ తరువాత పని ప్రారంభించారు 69 లో మళ్ళా రివైజ్డు ఎస్టిమేటు వచ్చింది. వర్కు సాగిపోయింది ఆనకట్ట పోర్షను తప్ప. రివైజ్డు ఎస్టిమేటు గవర్నమెంటులో ఉంది. వర్కు జరిగిపోయింది, ఓల్డు రేట్సు ప్రకారం డబ్బు ఇచ్చారు రివైజ్డు ఎస్టిమేటు ప్రకారం డబ్బు యివ్వలేదు వారు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి దానిని త్వరగా పూర్తి చేయిస్తారా ?

శ్రీ పి. నరసారెడ్డి .—సి. ఇ. అక్కడకు వెళ్ళి పరిశీలించి రిపోర్టు ఇవ్వాలని చెప్పాం కదా. అంతా ఐన తరువాతనే జరుగుతుంది.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఒరిజినల్‌గా 9 లక్షలున్న ఎస్టిమేటు 36 లక్షలైనది అని చెప్పారు. కొన్ని ఐటెమ్స్‌కే రివైజ్డు టెండర్సు పిలిచాము అన్నారు. మొత్తం పని మీద ఫ్రెష్ టెండర్సు పిలవకపోవడానికి కారణం ఏమిటి? కంట్రాక్టరు ఇన్‌ఫ్లూయెన్స్‌వల్ల జరిగిందని భావించడానికి వీలుందా, లేదా ?

శ్రీ పి. నరసారెడ్డి :—ఆ సైట్‌పై టెండరు శాంక్షన్ చేశారు వర్క్ ప్రారంభించిన తరువాత ఛేంజి చేసారు. They again estimated and came

to this conclusion. There is no question of the contractor being in league with any other officer. That is why the Chief Engineer is going into the matter. ఆయన ఏమైనా డేమేజెస్ క్లెయిం చేస్తామన్నారో ఏమో తెలియదు కాని ఆయనకే ఇచ్చారు. The Chief Engineer is going into the matter.

శ్రీ టి. పురుషోత్తమరావు :— ఈ విధంగా పెరగడానికి కారణాలు ఏమిటో సి ఇ. చేత ఎగ్జామిన్ చేయిస్తారా ?

శ్రీ పి. నరసారెడ్డి :— ఎస్ ఇ గారు సబ్‌మిట్ చేసారు Government did not accept. Therefore they have specifically directed the Chief Engineer to visit the site and see the excavations personally. అది ఐన తరువాతనే శాంక్షన్ చేస్తుంవని చెప్పాను కదా. Whether the points raised by him are correct or not, he will examine.

سری سمیع الرحمن - مسٹر اسپیکر سر - طریقہ تو یہ ہوتا ہیکہ اسٹیمٹ بنانے سے پہلے سروے کیا جاتا ہے - اسکے بعد اسٹیمٹ بنائے ہیں - سوائل کیسی ہے کیا ہے تمام چیزیں معلوم رکھیے ہیں - اسطرح کے اسٹیمٹ بنا کر ۲۰ پرسنٹ دیتا ہے اور کنٹراکٹر کا فائدہ کرتا ہے - اتنی زیادہ کی منظوری کیوں دیگئی اور اسطریقہ سے کام کیوں ہوا -

سری پی - نرسا ریڈی - سوائے اس ایک کام کے دوسرے کاموں کیلئے ریوائزڈ ٹنڈر کال کئے گئے - دس سال کے بعد اسکو کیوں کنٹنیو کیا گیا ہے - میں اسکا جواب تو نہیں دے سکتا - چیف انجینر سے معائنہ کرکے رپورٹ کرنے کیلئے کہا گیا ہے -

سری سمیع الرحمن - یہ منسٹر کے تعلق سے نہیں ہے - یہ آپکے دور میں تو نہیں ہوا - لیکن کام اسوقت چالو ہے - انجینر متعلقہ کے خلاف کارروائی کیجائے تو مناسب ہے -

## SCHEME FOR MADDIGEDDA KATTU IN MADHURAVADA, VISAKHAPATNAM TALUK

538—

* 604 Q —Sri P. Sanyasi Rao :—Will the hon. Minister for Minor Irrigation be pleased to state:

(a) the estimated amount for the Maddigedda Kattu in Madhuravada, Visakhapatnam taluk together with its return;

(b) whether it has been decided after preparing the estimates, that the scheme would not be useful on account of the fact that the soil is full of gravel;

(c) whether the Assistant Director of Agriculture has investigated the quality of the land that can be cultivated under the scheme

(d) what are the views of the Director thereon; and

(e) the action taken by the Government to sanction the scheme immediately and take up the work?

Sri P. Narsa Reddy — (a) The estimated amount on works is Rs. 60,600. The estimated amount including Direct and Indirect charges is Rs. 67,140. Percentage of return. 1.28%.

(b) (c) & (d). The Deputy Director of Agriculture, Visakhapatnam has reported that the soils in the ayacut are sandy to sandy loam interspersed with gravel and stones on the surface and that the land is highly undulating. The soils are stated to be well suited for light irrigated crops like tobacco, maize, wheat and vegetables etc and for Paddy cultivation in about 20 to 25 acres in low lying areas. It has also been reported that the area requires much levelling and bunding to make it fit for cultivation with irrigated crops The soils are reported to be very poor in organic matter and the same has to be built up by heavy application of green leaf compost and phosphate fertilisers.

(e) Further action will be considered only after receipt of joint inspection report from the Deputy Director of Agriculture, Visakhapatnam to mark the ayacut of 20 to 25 acres on the ayacut plan fit for paddy cultivation in low lying area.

The scheme is within the competence of the Chief Engineer (Minor Irrigation).

శ్రీ పి. సన్యాసిరావు :— ఆ భూమి వరి పంటకు సరైనది కాదని చెప్పవలసినవారు సివిల్ ఇంజనీరు గారా, అగ్రికల్చరు డిపార్టుమెంటు వారా ?

శ్రీ పి. నరసారెడ్డి .— సి ఇ. గారు నీరుసప్లయి చేయడంగురించి చెబుతారు. అగ్రికల్చరు డిపార్టుమెంటువారు వరికి పనికి వస్తుందో లేదో చెబుతారు

శ్రీ పి. సన్యాసిరావు :— ఇంజనీరుగారు పరిశీలించి ఆ భూమి వరికి సరైనది కాదు అంటున్నారు. అగ్రికల్చరు డిపార్టుమెంటు వారికి పరిశీలనకు పంపుతాం అంటున్నారు. ఎక్కడైనా సివిల్ ఇంజనీరు ఎస్టిమేట్సు తయారు చేయడం వరకే కాని భూమి పంటకు పనికి వస్తుందా లేదా అనేది చెప్పవలసింది వారా, మరొకరా ?

శ్రీ పి. నరసారెడ్డి .— స్కీము మొదలు పెట్టక ముందు ఇంజనీర్లు, అగ్రికల్చరు డిపార్టుమెంటువారు వెళ్ళి చూస్తారు. వారి కమిటీ ఉంటుంది. భూమి సేద్యానికి పనికి వస్తుందా లేదా అనేది చూడకుండా ఏమీ జరగదు.

శ్రీ పి. సన్యాసిరావు :— ఆ సాయిల్ పనికిరాకపోతే ఎస్టిమేట్సు ఎందుకు తయారు చేసారు ?

శ్రీ పి. నరసారెడ్డి :— మొదట పరిశీలించినప్పుడే 20–25 ఎకరాలకంటె వరికి పనికి రాదని అన్నారు. పరిశీలన చేసి శాంక్షన్ ఐనది వేస్టు కాకుండా వారు చూసి చెప్పడం తప్పు అంటారా?

శ్రీ వి. శ్రీకృష్ణ :— కొన్ని ఫాక్టుస్ మంత్రిగారి వద్ద ఉన్నాయోలేదో. ఇంజనీర్సు, అగ్రికల్చరు డిపార్టుమెంటువారు వెళ్ళి ఆయకట్టుకు వచ్చే భూమి సరైనది ఔనో కాదో, ఫీజిబిలిటీ గురించి, ఆలోచించి చెబుతారు. అన్నీ చూసిన తరువాతనే ఎస్టిమేట్సు తయారు చేస్తారు. సివిల్ ఇంజనీరు భూమి పనికి రాదని అగ్రికల్చరు డిపార్టుమెంటు పనికి వస్తుందని వ్రాసారని అంటున్నారు. సివిల్ ఇంజనీరు ఎట్లా వ్రాస్తాడు? ఈ రకంగా కాలయాపన చేస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ పి. నరసారెడ్డి :— అసిస్టెంటు ఎక్స్టెన్షన్ ఆఫీసరు, అగ్రికల్చరుతో విచారణ అయిన తరువాత ఎస్. ఇ. వాల్తేరు సర్కిల్ శాంక్షన్ కాకపూర్వమే అక్కడకు వెళ్ళి చూశాడు. ఆయనకు అనుమానం వచ్చి డిప్యూటీ డైరెక్టరుకు రిఫర్ చేశారు. ఆయన నుంచి రిపోర్టు తెప్పిస్తున్నాము ఇంజనీరు వద్దనడం, అగ్రికల్చరు వారు సరే అనడం కాదు The scheme has been inspected by the S. E. Waltair Circle. It is not a big thing. Rs. 60,000 is a matter which can be taken up provided all formalities are fulfilled.

శ్రీ టి. పురుషోత్తమరావు :– ఎస్టిమేటు తయారుచేయాలని చెప్పిన డేట్ ఏమిటి? ఎప్పుడు టేకప్ చేశారు? ఇక్కడ అసిస్టెంటు డైరెక్టరు అని ఉంది. డిప్యూటీ డైరెక్టరుగారు అంటున్నారేమిటి? ప్రతి స్కీము విషయములోను డిప్యూటీ డైరెక్టరును కన్సల్టు చేసే ఆచారం ఉందా?

శ్రీ పి. నరసారెడ్డి :— ఇన్వెస్టిగేషన్ స్టేజిలో చేస్తారు, అవసరమే దాని ప్రకారం చేశారు ఆగస్టు 1971 లో స్కీము టేకప్ చేయడానికి ఎస్టిమేట్సు తయారుచేశారు. పెంరోజులు చేశారు. ఎస్. ఇ. ఇన్స్పెక్టు చేసి అనుమానము వస్తే డిప్యూటీ డైరెక్టరుకు రిఫర్ చేశారు. ఆయన రిపోర్టు వచ్చిన తరువాతనే శాంక్షన్ చేస్తాము

శ్రీ పి సన్యాసిరావు :— ఈ ఎస్టిమేటు కాకముందు లిఫ్టు యిరిగేషను కోసం ఎస్టిమేటు తయారుచేయడం జరిగింది ఆ స్కీమును మానేసి దానిబదులు యిది తయారుచేయడం నిజమా?

శ్రీ పి నరసారెడ్డి :— లిఫ్టు యిరిగేషను కావాలని అక్కడ స్థానికులు కోరినారు. అది యిన్వెస్టిగేటు చేసి ఫీజిబుల్ కాని మైనరు యిరిగేషను ప్రాజెక్టుగా 60 వేల ఖర్చుతో యిన్వెస్టిగేటు చేసినారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు చేసిన తరువాత సూపరింటెండింగ్ ఇంజనీరు శాంక్షను చేయడానికి చూడాలి వారు చూసినప్పుడు సాయిల్ సరిగా లేదని రిపోర్టు చేశారు

శ్రీ పి. సన్యాసిరావు :— సాయిల్ అనేక రకాలుగా ఉంటుంది. నాగార్జున సాగర్ క్రింద అనేక సాయిల్సు లేవా అనేక పంటలు పండించలేదా? అందులోనూ

విశాఖపట్నం చాలా గ్రయి ఏరియా అందుచేత ఈ స్కీమును అనులుజరపడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి నరసారెడ్డి:— దీని ఆయకట్టు 80 ఎకరాలు. 60 వేల రూపాయలు ఎస్టిమేటు నాగార్జునసాగర్ కి దీనికి సంబంధం లేదు ఎక్కడయినా సాయిల్ చూడవలసినదే.

శ్రీ టి. పురుషోత్తమరావు:— ఫర్టిలయిజర్సు వచ్చిన తరువాత సాయిల్సును సైంటిఫిక్ గా మంచివాటిగా మార్చడానికి పది సంవత్సరాల క్రిందట లేని అవకాశం ఇప్పుడున్నది. అందుచేత నెగెటివ్ ఆన్సరు యివ్వకుండా అక్కడ రైతులకు సహాయం చేస్తారా?

శ్రీ పి. నరసారెడ్డి:— ఇప్పుడు ఆలోచనలో ఉందని చెప్పాను. రిజెక్టు చేయలేదు. డిప్యూటీ డైరెక్టరు అక్కడికి వెళ్ళి యిచ్చిన రిపోర్టుపైన ఎస్. ఇ. కి రిఫరు చేశారు. ఆ భూమి 25 ఎకరాల కంటె రావడానికి అవకాశం లేదని తెలిసిన తరువాత 80 ఎకరాల పథకంలో 25 ఎకరాలు కూడా పండవని తెలిసిన తరువాత ప్రభుత్వం జాగ్రత్తపడవలసిన అవసరం ఉందా లేదా?

శ్రీ పి. సన్యాసిరావు:— మంత్రిగారు స్వయముగా పరిశీలించి నిర్ణయిస్తారా ?

శ్రీ పి నరసారెడ్డి:— డిప్యూటీ డైరెక్టరు అగ్రికల్చరు రిపోర్టు వచ్చిన తరువాత మా చీఫ్ ఇంజనీరుగారిని పంపాలిగాని నేను వెళ్ళి చూసి ఏమిచేస్తాను. నిపుణులు అది సరిగా ఉందంటే తప్పకుండా చేస్తాను సరిగా లేదంటే చేయడానికి వీలులేదు.

## TRAINING TO TOURISTS GUIDES

539—

*1512-M Q.--Srimati J. Eshwari Bai [put by Sri Syed Hasan, (Charminar)] :-Will the hon. Minister for Tourism be pleased to state:

whether the Government have taken any decision to train tourist guides to guide the tourists whishing to avail such assistance?

The Minister for Tourism (Dr. Ch. Devananda Rao):—(a) Yes, Sir. A training course has been conducted already from December, 7,1971 to January 10, 1972.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—'అధ్యక్షా ! ఈ శిక్షణ ఎక్కడ జరిగింది? ఎంతకాలం శిక్షణ? కాస్త వివరాలు తెలవిస్తారా?

డా. సిహెచ్ దేవానందరావు:— 5 వారాలు శిక్షణ. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేరు ఆంధ్రప్రదేశ్ హైదరాబాదువారు ఏర్పాటు చేశారు.

శ్రీ సి. వి. కె. రావు:— టూరిస్టు గైడ్సుకి శిక్షణ అంటే టూరు ఎట్లా చేయాలనా? ఎవరు చేయాలనా?

డా సి హెచ్ దేవానందరావు:— అధ్యక్షా! ప్రశ్నలోనే జవాబు ఉంది.

శ్రీ ఎం. ఓంకార్:— టూరిస్టు గైడ్స్ శిక్షణలో పాల్గొనడానికి కల అర్హతలు ఏమిటి?

**Dr. Ch. Devananda Rao:**—The candidate shoud be a Graduate of a recognised Univerisity. Knowledge of English, Telugu and Hindi essential. Preference to be given to those who have knowledge of other Indian languages and some other foreign languages.

శ్రీ ఎస్. విజయశిఖామణి (తుని):— ఎంతమందికి ఈ శిక్షణ యిచ్చారు? స్త్రీలకు తగిన ప్రాధాన్యత యిస్తున్నారా?

డా. సి హెచ్. దేవానందరావు: -- అధ్యక్షా! 46 మందికి శిక్షణ యివ్వబడినది. దానిలో 7 గురు స్త్రీలు కూడా ఉన్నారు.

శ్రీ టి. పురుషోత్తమరావు:— అధ్యక్షా! ఈ పథకం క్రింద అయిన ఖర్చు ఎంత? ఎన్ని బ్యాచెస్ ట్రెయినింగు యిచ్చారు ట్రెయినింగు పొందిన వారికి ఉద్యోగ సెక్యూరిటీ ఉందా?

డా. సి హెచ్. దేవానందరావు:— అధ్యక్షా! ఇంతకుముందు చెప్పినట్లుగా ఇది 5 వారాల ట్రెయినింగ్. డిసెంబరు 8 నుంచి జనవరి 10 వరకు జరిగింది. దానిలో 46 గురు శిక్షణ పొందారు. ఖర్చు రూ. 5,600 లు.

శ్రీ టి. పురుషోత్తమరావు :—ఈ పథకం క్రింద కేవలం ట్రెయినింగు పీరియడు కాదు నేను అడిగినది. ఎంత ఖర్చు అయినది? సంవత్సరానికి ఎన్ని ట్రెయినింగు క్లాసెస్ అయినవి? ట్రెయినింగు అయినవారికి ఎంప్లాయిమెంటు సెక్యూరిటీ ఉందా?

డా. సి హెచ్. దేవానందరావు :—దీని క్రింద ప్రత్యేకంగా ఎక్కువ సొమ్ము కేటాయించలేదు. యాక్ట్యువల్‌గా 12 సంవత్సరాల క్రిందట యిలాంటి క్లాసెస్ 2 సార్లు జరిగాయి. గైడ్సు తక్కువగా ఉన్నందువల్ల మళ్లా కోర్సెస్ కండక్టు చేయడం జరిగింది. ఉద్యోగాలు ఏమీ లేవు. వారు వివిధ స్థలాలలో పని చేస్తున్నవారు. ఎప్పుడైతే గైడ్స్ వస్తూంటారో టర్న్ ప్రకారం బ్యాచెస్‌గా ట్రెయినింగు యిచ్చి టూరిస్టులకు సహాయం చేయడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—చారిత్రాత్మకమైన వివరాలు చెప్పడానికి ఫారినర్సుకు సరియైన వివరాలు చెప్పడానికి శక్తిసామర్థ్యాలు రావాలంటే 5 వారాలు సరిపోతాయా? సరియైన సిలబసుతో కోర్సు చెబుతున్నారా లేక మొక్కుబడి చెల్లిస్తున్నారా?

డా సి హెచ్. దేవానందరావు :—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టూరిస్టు ప్రిస్క్రైబు చేసిన సిలబసు ప్రకారం 5 వారాలు కోర్సు యివ్వడం జరిగింది. ఆ కోర్సు పొందే సమయంలో నాగార్జునసాగర్‌లో ఉన్నటువంటి టూరిస్టు సెంటర్సుకు ట్రెయినీస్‌ను తీసుకుని వెళ్లి అక్కడ ప్రదేశాలు చూపించి ట్రెయినింగు యివ్వడం జరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మన ప్రాంతాలలో ఉండే చారిత్రాత్మక వివరాలు మనం కూడా కొంత సమకూర్చవచ్చు నాగార్జునసాగర్‌కు వెళ్ళి బౌద్ధ రెలిక్స్ చూపించేటప్పుడు హిస్టారికల్ బ్యాక్‌గ్రౌండ్ సవివరంగా చెప్పే శక్తిసామర్థ్యాలు ఉండాలంటే ఏదో గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారిచ్చిన సిలబసు ప్రకారం చేస్తున్నామంటే అవన్నీ కరెక్టుగా ఉన్నాయో లేదో పరిశీలన చేశారా ? ఎందుచేత నంటే ఫారినర్సు ఇక్కడకువచ్చి అనేక నోట్సు వ్రాసుకుని వాటి సహాయంతో మెమాయిర్సు వ్రాస్తారు. అందుకని జాగ్రత్తగా ఉండాలి. అందుచేత సరియైన సిలబసు తయారు చేశారా ?

డాక్టరు సిహెచ్ దేవానందరావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు సూచించినటువంటి సూచన ప్రకారము సిలబస్ వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి శ్రీకృష్ణ '—ఎగ్జాంపుల్ చెబుతాను, అమరావతికి ఫారిన్ రిప్రజంటేటివ్ వస్తే తీసుకుని వెళ్లాము' అక్కడ వున్నటువంటి ముఖ్యమైన ఆఫీసరుకు కొన్ని క్వశ్చన్స్ వేస్తే సమాధానము చెప్పలేని స్థితి ఏర్పడింది, వచ్చేవారు సాధారణంగా ఇండియన్ హిస్టరి అది బాగా స్టడి చేసి వస్తారు. ట్రైనింగు 5 వారాలు అంటే సరిపోదేమో, దానిని బాగా పరిశీలించి సరైన విధంగా చేయ డానికి ప్రయత్నిస్తారా ?

డాక్టరు సిహెచ్. దేవానందరావు :—ప్రయత్నము చేస్తాము

శ్రీ ఎ భాస్కరరావు (కంకిపాడు) :—ఈ గైడ్స్‌కు 5 వారాల ట్రైనింగు అంటున్నారు, ట్రైనింగు సంగతి అలా వుంచి, యీ గైడ్స్ ఎక్కడెక్కడ వుంటారు ? ఇతర దేశాల నుండి వచ్చిన వారికి వుపయోగ పడుతారా ? ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారికి వుపయోగ పడుతారా ? అలా వుపయోగపడే వారికి ఏదైనా గౌరవ వేతనము యిస్తున్నారా ?

డాక్టరు హెచ్ దేవానందరావు :—అధ్యక్షా, ఈ గైడ్స్ అందరు ఉద్యోగాలు చేసుకుంటున్నవారే టూరిస్టుసు వచ్చినప్పుడు, వీరిని పిలిపించి వారితో పంపిస్తూ వుంటారు, అలా వెళ్ళినప్పుడు సగమురోజువరకు అయితే 13 రూపాయలు, ఫుల్ డే అయితే 20 రూపాయలు యివ్వడం జరుగుతోంది.

శ్రీ పిజనార్దన్‌రెడ్డి '—అధ్యక్షా, గుళ్లు గోపురాలు, చారిత్రాత్మకమైన ప్రదేశాలలో ఉన్న శిల్పాలు వాటిల్లో వెనుకటి భాషలు అంటే సంస్కృతం, పాళీ భాషలు వున్నవి, మరి యీ ట్రైనింగు ఇచ్చే దానిలో చరిత్ర చదువుకున్న వారికి సంస్కృతం, పాళీ భాషలు చదువుకున్న వారికి ప్రిఫరేన్స్ యివ్వడం జరిగితే అభివృద్ధి అవుతుంది. ఇంగ్లీషు వచ్చినంత మాత్రాన యివ్వడం అంటే మనము తలపెట్టిన తలంపు పూర్తిగాదని మనవి చేస్తున్నాను. పోతే వారికి సిలబస్ ఏమి వుందో మంత్రిగారు సెలవిస్తారా ? ఇంకొకటి, యీ డిపార్టుమెంటు యిప్పుడే ప్రారంభం చేశారు, యీ ట్రైనింగు యిచ్చిన తరువాత ఉద్యోగాలు లేవంటే అటువంటి స్కీమును తలపెట్టడము పొరపాటు అని మనవి చేస్తున్నాను.

డాక్టరు సిహెచ్ దేవానందరావు :—సంస్కృత భాష, పాళీ భాష విషయము—ఆ సూచనను ముందు కాలములో ట్రైనింగు యిచ్చేప్పుడు దృష్టిలో వుంచుకుంటాము. పోతే ముందుగానే మనవి చేశాను, వీరందరు కూడా వివిధ ఉద్యోగాలతో వున్నవారు, హాబీగా యీ ట్రైనింగు తీసుకునేవారు టూరిస్టు వచ్చినప్పుడు వారిని పిలిపించి ఒక రోజు, రెండు రోజులు గైడ్సుగా వుండి వారిని తీసుకొని వెళ్లి తీసుకురావడం జరుగుతోంది.

శ్రీ ఎన్ విజయశిఖామణి :—అధ్యక్షా, గైడ్సుకు శిక్షణ యివ్వడం జరుగుతుందని సెలవిచ్చారు విదేశాలలో ప్రత్యేకంగా శిక్షణ యివ్వడానికి అక్కడి పద్ధతులను నేర్పడానికి మనరాష్ట్రమునుండి గైడ్సును పంపించడంజరిగిందా? పోతే వారందరికి ఒక యూనిఫార్మువుందా? లేకపోతే ప్రైవైడ్ చేస్తారా?

డాక్టరు సిహెచ్. దేవానందరావు :—ఈగైడ్సు రెండు రకాలుగా వుంటారు. మాన్యుమెంట్సు వున్నచోట కొంతమందిని, ఆ ప్రదేశాలకు చెందినవారిని ఏర్పాటుచేయడం జరుగుతోంది. అలాగాకుండా వుద్యోగము చేసుకుంటూ యిది చేస్తున్నవారువున్నారు, కాబట్టి ఎలాంటి యూనిఫారమ్ లేదు. టూరిస్ట్సు వచ్చినప్పుడు టూర్ ప్రోగ్రాం ప్రకారముగా వారిని తీసుకురావడంజరుగుతోంది. ఈగైడ్సు ట్రైనింగుకొరకు బయటదేశాలకు పంపవలసిన అవసరము లేదని భావిస్తున్నాము.

Sri Syed Hasan :—After the completion of the training how will the Government utilise the services—either they would be absorbed in regular service or they would be exploited ?

Dr. Ch. Devananda Rao :—As I mentioned previously the similar training was given 12 years ago for 20 or 40 people. After that, such training was found necessary because of the increase in tourists. As I have already mentioned, graduates who are working in several offices were given training. We are utilising their services and giving remuneration.

Sri C.V.K. Rao :—I would like to know whether the Tourist Guides consist of men only and are their women also ?

Dr. Ch. Devananda Rao :—I have already mentioned that 46 were trained; out of which 7 are women.

### Unauthorised Collections By The Traders of Kamareddy Market

540—

* 1188 Q.—Sri M. Narayan Reddy :—Will the hon. Ministe for Marketing be pleased to state :

(a) whether the Govt. is aware of the alleged racket of unauthorised collections made at the rate of Rs. 8-25 per 100 rupees of Jaggery sales effected from 1968 to 1970 by the traders of Kamareddy market in the name of 'Tulagaram' of Minalimpu' from the ryots who brought their jaggery to the market for sale ;

(b) the total amount collected from 1968 to 1970 in this behalf and the number of traders involved and the circumstances under which this kind of illegal collection was made ;

(c) whether any representations were received by the Govt. on the above subject with requests for refund of the said collections ; if so, the action taken in the matter by various departments ; and

(d) what further steps the Govt. propose to take for the refund of the collections to the ryots ?

The Minister for Marketing (Sri D. Munuswamy):—(a) Yes,Sir.

(b) 'Kolagaram' or Minahaimpu' was collected by the Commission Agents of Kamareddy from producer-sellers on the plea that they might have to pay sales tax whenever so assessed by the Sales Tax Department. In order to assess the total amount collected, the Chairman Market Committee, Kamareddy at the instance of Govenment, served notices on Commission Agents to submit statements. The Commission Agents instead of submitting accounts have replied that the matter is pending in the High Court and in the Sales Tax Tribunal and is therefore subjudice. The Chairman, Agricultural Market Committee, Kamareddy has been advised to take action against defaulters after obtaining legal opinion in the matter.

(c) The President, Panchayat Samithi, Kamareddy represented to the Government, who issued instructions to the Agricultural Market Committee to take action against the defaulters.

(d) The Market Committee will be advised to distribute the amount to the concerned producer-sellers no sooner the amounts are collected from Commission Agents.

శ్రీ వి. శ్రీకృష్ణ:—టోటల్ ఎమౌంట్ ఎంత ?

శ్రీ డి. మునుస్వామి :—టోటల్ ఎమౌంట్ 12 టు 15 ల్యాక్స్.

శ్రీ వి. శ్రీకృష్ణ :—పంచాయితీసమితి ప్రసిడెంటుగారు కంప్లేంటు పంపించారు. ఈమధ్యన మేము లెజిస్లేటర్స్‌ము పోచంపాడు చూడడానికి వెళ్ళినప్పుడు వారు రిప్రజంటుచేశారు సైము లేకుండెను, మార్కెటుకు వెళ్ళిరావలసింది. దాదాపు 18 లక్షలు కలెక్ట్‌చేశారు. చాలాపొరపాటుగా అక్రమంగా కలెక్టుచేసి భుక్తంచేశారు. ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చామంటున్నారు, మార్కెటు కమిటీకి వారు వెంటనే రిఫండ్‌చేయడానికి స్టెప్స్ తీసుకుంటారా ? అట్లా తీసుకోనకపోతే మీరు తీసుకునే స్టెప్సుఏమిటి ?

Sri D. Munuswamy :—We received a report on 30-4-1971. After the report was received, the Government had issued orders to the Marketing Committee on 28-8-1971. Before receiving the instructions, the agents have filed a writ potition in the Honourable High Court of Andhra Pradesh and the Writ Petition No. is 188/72. So the matter is sub judice.

శ్రీ టి. పురుషోత్తమరావు: —1968 నుండి 70 వరకు రెండుసంవత్సరాలు వందకు రు. 8–25 పైసలచొప్పున ఎక్కువతీసుకోవడమువల్ల రైతులనుండి

15 లక్షలు ఎక్కువతీసుకున్నట్లు విదితంఅవుతున్నది రెండుసంవత్సరాలుగా తీసుకుంటూవుంటే అక్కడవున్నటువంటి మార్కెటు అధికారులు—సూపరెంటెండెంట్ పైన ఎందుకుచర్యలు తీసుకోలేదు ? ఎందుకు ఎలౌచేశారు ? 15 లక్షలు వసూలుచేస్తే సూపరెంటెండెంటుపైన పైఅధికారులపైన చర్యలు ఎందుకు తీసుకోలేదు ? ఇప్పుడు తీసుకుంటారా ?

శ్రీ డి. మునుస్వామి: —అధ్యక్షా, ఈవిషయముగురించి 30-4-71 నాడు ముఖ్యమంత్రిగారికి ఆ పంచాయితిసమితి అధ్యక్షులు యిచ్చినతరువాతనే మార్కెటు కమిటీ అధికారులకు తెలిసింది తెలిసినవెంటనే వారికి యిన్‌స్ట్రక్షన్సుయివ్వడం జరిగింది వారికి యిన్‌స్ట్రక్షన్స్ అందకముందే వారు హైకోర్టులోకివెళ్ళారు, హైకోర్టులో తీర్పుఅయినతరువాత ఈవిషయములో తగుచర్య తీసుకుంటాము.

శ్రీ టి పురుషోత్తమరావు ·—30-4-71 నాడు ముఖ్యమంత్రిగారికి యిచ్చినతరువాత వారిదృష్టికి వచ్చిందంటే, ఈ రెండుసంవత్సరాలుగా అక్రమంగా అక్కడ కమీషన్ ఏజంట్సు వసూలుచేస్తూవుంటే అక్కడ వున్నటువంటి అధికారులు ఎందుకు వూరకనే కూర్చున్నారు ? చట్టరీత్యా ఎందుకుచర్యలు తీసుకోలేదు ? 18 లక్షలు రైతులకు అన్యాయము జరిగితే ప్రభుత్వము కండ్లు మూసుకొని కూర్చుందా ?

శ్రీ డి. మునుస్వామి· —ఇదివరకేచెప్పాను అసలుదృష్టికి వచ్చినవెంటనే యాక్షను తీసుకున్నాము.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) ·—అధ్యక్షా, నేనుఅనుకుంటాను, మంత్రిగారికి కొత్తగాబట్టి తెలియదు. దృష్టికివచ్చింది, ఇటీజ్ సీరియస్ ఇస్యూ. రెండు మూడు సంవత్సరాలనాడు హైకోర్టు ఒక డిసిషన్ కూడా యిచ్చింది, హైకోర్టులోవుంది అంటున్నారు, పదివేలలోపలఅయితే టాక్సుఉండకూడదని 18 లక్షలడబ్బు ఎట్ ప్రసెంటు మార్కెటు ప్రెసిడెంటు వారిదగ్గరవుంది వారిపైన తీసుకునే యాక్షను ఏమిటి ? పోతే ప్రభుత్వము ఎంతవరకు రిఫండుచేయడానికి పూనుకుంటున్నది ? ఎప్పుడు రిఫండుచేస్తారు ? ఎంతచేస్తారు.

Sri D. Munuswmay :—It is still in the Court. 30-4-71 వ తేదీన ముఖ్యమంత్రిగారికి రిపోర్టువచ్చింది తరువాత ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్స్ఇచ్చారు. వారి ఏజంట్సు హైకోర్టులో పిటిషనువేశారు. ఇప్పటివరకూ కోర్టులోపెండింగ్‌లో ఉంది

శ్రీ వి. శ్రీకృష్ణ: —పురుషోత్తమరావుగారు అడిగినప్రశ్నకు సమాధానం రాలేదండి మార్కెటింగు కమిటి మార్కెటు విషయాలు చూస్తుంది కదా. పంచాయితిసమితి అధ్యక్షులు ముఖ్యమంత్రిగారికి పిటిషను ఇచ్చేవరకూ ఈవిషయం వారిదృష్టికిరాలేదా ? ఎవరినయినా ఎక్స్‌ప్లనేషను అడిగారా ? బెల్లం లారీల పయిన ఇతరరాష్ట్రాలకు పోతున్నది సేల్సు టాక్సు డిపార్ట్‌మెంటువారుకాని మార్కెటింగు కమిటివారుకాని ఎక్సైసు కలెక్షను విషయం ముఖ్యమంత్రిగారి

దృష్టికివచ్చేవరకు ఎందుకు పరిశీలించలేదు ? వారిపయిన ప్రభుత్వం ఎందుకు చర్యతీసుకోలేదు ?

శ్రీ డి మునుస్వామి :—కోర్టులో పెండింగులో ఉంది. కోర్టుడిసిషను రావాలి.

శ్రీ వి శ్రీకృష్ణ :—పంచాయితీసమితి ప్రసిడెంటుగారు ముఖ్యమంత్రి గారికి పిటిషను ఇచ్చేవరకూ ఎందుకని డిపార్టుమెంటువారు చర్యతీసుకోలేదు ? మార్కెటింగు కమిటీవారు పరిశీలించాలికదా

శ్రీ డి మునుస్వామి :—ఇప్పుడు పరిశీలన చేయిస్తాము.

శ్రీ బి. యల్లారెడ్డి : —మార్కెటింగు కమిటీలో ఎక్జిక్యూటివు కమిటి ఎవరు ?

శ్రీ డి మునుస్వామి :—కమిటి శెక్రటరి ఉంటారు చయిర్మను వైస్ చయిర్మనుఉంటారు.

శ్రీ బి యల్లారెడ్డి :—మానేజింగుకమిటి ఆర్డర్స్ ఎగ్జిక్యూటుచేసి ఆఫీసరు ఏమిచేస్తున్నారు ?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : —మంత్రిగారు మాటర్ సబ్ జుడిస్ అని పదే పదే చెబుతున్నారు,

శ్రీ కె సత్యనారాయణ (గుడివాడ) : — సేల్సు టాక్సు 18 లక్షల రూపాయలు కలక్టుచేశారు అది ట్రేడర్సుదగ్గరఉందా లేక మార్కెటింగు కమిటివద్ద ఉందా ? ట్రేడర్సు ఈనాటికి లక్షరూపాయల ఆస్థిసంపాదించారు. దానిపయినచర్య ఏమయినా తీసుకుంటారా ?

శ్రీ డి. మునుస్వామి: —ఆ ఇన్ ఫర్మేషనులేదండి.

## SHORT NOTICE QUESTION AND ANSWER

### INSTALLATION OF RADARS AT VISAKHAPATNAM AND MACHILIPATNAM

S.No. 540-A.

S.N.Q.No. 1530—G-Sri M. Nagireddy:—Will the hon. Minister for Medium Irrigation be pleased to state:

(a) whether the Central and State Governments have decided to instal radars to forecast cyclones, at Visakhapatnam and Machilipatnam;

(b) if so, when they will be installed; and

(c) if not, whether steps will be taken immediately for their installation ?

The Minister for Medium Irrigation and Law (Sri P. Basireddy):—Clause (a) The Central Governmnt have already installed a high powered redar at Visakhapatnam in May, 1970 and there are plans for a similar installation at Machilipatnam to forecast cyclones.

(b) Action regarding acquisition of site at Machilipatnam for the purpose is under progress.

(c) Does not arise, in view of the answer to (a) and (b) above.

## BUSINESS OF THE HOUSE

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:— అధ్యక్షా ! నేను మీరు చెప్పకుంటే నాకు అవకాశం ఇప్పిస్తామన్నారు. నాకు రెండు నిముషాలు అవకాశం ఇప్పించాలి. కలెక్టరుగారు మనిషి క్రింద పడితే కారు నిలపకుండా పోయారు ఇప్పుడు హరాస్మెంట్ ఉంది నాకు రక్షణ తమరు కల్పించాలి

Mr. Deputy Speaker:— Please come and meet me in my Chambers.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అగ్రికల్చరల్ లాండు కన్వర్షన్ విషయంలో రూ.లు 341 క్రింద ఇచ్చాను అగ్రికల్చరల్ లాండ్సును నాన్–అగ్రికల్చరల్ లాండ్సుగా పెద్దఎత్తున కన్వర్టు చేస్తున్నారు. సీలింగు ఆక్టును సర్కంవెంటు చేయడానికి ఆ విధంగా చేస్తున్నారు. తమదృష్టికి తెస్తున్నాను సమాధానము తరువాత చెప్పవచ్చు.

The Chief Minister (Sri P. V. Narasimha Rao):—If the Motion is sent to me I will answer.

శ్రీ వి శ్రీకృష్ణ.— తమ దృష్టికి వస్తే చాలు సమాధానం తరువాత చెప్పవచ్చు

శ్రీమతి జె. ఈశ్వరీబాయి.— నేను ఒక ప్రివిలేజు మోషను ఇచ్చాను.

Mr. Deputy Speaker:— In the afternoon I have received it. I have made a specific endorsement also. There is no matter of privilege.

Smt. J. Eswari Bai:— You kindly read that.

Mr. Deputy Speaker :— In the case of that instance the required ingredients to constitute breach of privilege are absent in as much as the inconvenience caused to the Member has not obstructed or impeded either House of this Legislature or its Members in the performance of their duties.

శ్రీమతి జె ఈశ్వరీబాయి:— తమరు సరిగా చదవాలి నాకు సరిగా బోధపడలేదు.

Mr. Deputy Speaker:— You want that I should read your privilege notice.

I Will read out the contents of the letter sent by Smt. J. Eshwari Bai :

"I wish to raise a Privilege Motion under Rule 195 of the rules of Procedure and Conduct of Business, against the Chief Minister for faling to abide by the assurance given on the floor of the House, in respect of

of seating accommodation to the Members of Legislature. The Members of the Legislature who were invited to be present at the Secunderabad Railway Station on August 20. 1972, were discriminated and uniform furniture was not arranged, The Legislators were put far behind the officers block with a wide gap between the Ministers and Legislators, resulting in my oral protest and walkout. Thereby, the Chief Minister has committed breach of privilege of the House.''

Mr. Deputy Speaker :—I have already given my ruling.

Sri P. V. Narasimha Rao :—Sir, if it is a Privilege Motion, it has to be treated as such and disposed of.

Mr. Deputy Speaker :—There is no privilege involved in this, that is my ruling.

శ్రీ సి. వి కె. రావు (కాకినాడ) :—ఈ మధ్య నేను కాకినాడ వెళ్ళినప్పుడు అక్కడ 30, 40 మంది చిన్న చిన్న పిల్లలు పడవలో తీసుకోవెళ్లబడి వారు మునిగిపోయి చచ్చిపోయారు స్టేట్ పోర్టు ఆఫీసరును నేను విచారణ చేయగా అక్కడ ఉన్నటువంటి బోట్ ఆపరేటర్ దానికి బాధ్యుడు అని తెలిసింది. ఇక్కడ మనం యీ స్వాతంత్ర్య రజితోత్సవాల సందర్భంలో నేను యిక్కడ కొద్ది రోజులు ఉన్న మీదట నేను యీ విషయం గురించి ఆచూకీ చేయగా కాకినాడ నుంచి ఒక మున్సిపల్ కౌన్సిలర్ ఒక పిల్లవాడు చచ్చిపోయినాడని వివరంగా నాకు వ్రాసినాడు. అక్కడ స్వాతంత్ర్య దినోత్సవంనాడు స్టేట్ పోర్టు ఆఫీసరు యీ ఫంక్షన్ నడుపుతున్నట్లుగాను, స్టేట్ బోట్ ఆపరేటర్ యీ ఫంక్షన్‌ను నడుపుతున్నట్లుగాను, కొన్ని బోట్స్ రేసెస్ క్రింద సముద్రంలోకి తీసుకువెడుతున్నట్లు ఒక ఇన్విటేషన్ పత్రం వచ్చింది దీని పూర్తి వివరాలు నాకు తెలియలేదు కాబట్టి వెంటనే దీనిని గురించి ముఖ్యమంత్రిగారికి వ్రాశాను దీనిపైన జుడీషియల్ ఎంక్వయిరీ చేయవలసిఉంటుందని కూడా ముఖ్యమంత్రిగారికి వ్రాశాను. ఇది హౌస్ దృష్టికి రావలసిఉంటుంది కనుక తమకు కూడా వ్రాశాను. ఇది చాలా ఘోర విపత్తు 70, 80 మంది బోటు యెక్కితే ఆ బోటు ఆపరేటర్ ఏదో ఒక వినోదం క్రింద, రేస్ క్రింద అక్కడ ఉన్నటువంటి కాలువ నుండి నాలుగున్నర మైళ్లు సముద్రంలోకి తీసుకువెళ్లగా ఆ పడవ తిరగబడిపోయి ఆ పిల్లలు మునిగిపోయారు ఈ వాస్తవమైన వార్త ఉన్నది ఉన్నట్లుగా ప్రకటించకుండా అక్కడ పోలీసు అధికారులు, యితరులు దానిని సప్రస్ చేసి ఒక పిల్లవాడు చనిపోయినట్లు అవాస్తవికమైన వార్తను ప్రకటించారు. ప్రజలు భీభత్సం అవుతారని పత్రికలను కూడా నొక్కివేశారు. ఎవరిని చెప్పకుండా చేశారు. ఆ పిల్లలు బహు పేద కుటుంబాలకు చెందినవారు.

Mr. Deputy Speaker :—You have given this under the Call Attention Notice. I have admitted it. It is coming on 30th. If you feel there is some urgency, I will see that it comes tomorrow. మీరు యిచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగారికి పంపవలసిన అవసరం ఉంది.

శ్రీ సి వి కె. రావు:— ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు ఆయనకు కూడా నేను వ్రాశాను. ఇది ఘోర విపత్తు. కనుక ప్రభుత్వమే దీనిపైన చర్య తీసుకోవాలి.

Mr. Deputy Speaker :—We cannot go by assumptions. Some formalities have to be observed.

శ్రీ సి. వి. కె రావు :—వారు వచ్చిన యిన్ఫర్మేషన్ చాలా వేగ్‌గా ఉంది కనుక మీ దృష్టికి తీసుకువచ్చాను ఈ ఉపద్రవం జరగడం వల్ల యిప్పుడు జరుగుతున్నటువంటి శాసన సభలో దీనిమీద ముఖ్యమంత్రి గారు తగినటువంటి చర్య తీసుకుంటామని ఒక హామి యివ్వవలసినదని అడుగుతున్నాను ఆయన యిస్తారు. ఆయన యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు కనుక......

Sri P. V. Narasimha Rao :—Same thing was brought to my notice in the Legislative Council, on the last day of its sitting; and by that time this House had already adjourned. I had called for the Report. The Report has come, It is with me. If you post it to tomorrow, I will make a statement.

Mr. Deputy Speaker :—Yes, we can take it up tomorrow.

Sri C. V. K. Rao :—Let it be posted to tomorrow.

Mr. Deputy Speaker :—The C. M. will make a statement tomorrow.

Sri Syed Hasan :—Sir, I am to bring to your notice that Sri Shafiul Rahman (M.L.A.) was arrested yesterday, by the local Police and taken to the Police Station and detained there for 5 hours. I would like to know whether this fact was brought to your notice and through you to the notice of the House. I would also like to know the facts of the case and reason for arrest.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :—ఇప్పుడు మజిలీస్ సభ్యుని నిన్న అరెస్టు చేశారు. ఆయనను 5, 6 గంటలసేపు కస్టడీలో ఉంచుకున్నారు. అది సభా అధ్యక్షునికి తెలియచేయలేదు కాబట్టి సభా హక్కులకు భంగం కలిగింది. ఈ సభను అవమానించడం కూడా జరిగింది. ముఖ్యమంత్రిగారు వారి సిబ్బంది తరఫున సమాధానం యేమి చెబుతారని నేను అడుగుతున్నాను.

Mr. Deputy Speaker :—This has been brought to my notice just now. I will find out.

శ్రీ జె. జనార్ధనరెడ్డి (మహబూబాబాద్) :—ఇక్కడ అరెస్టు అయిన సభ్యునిద్వారా వినడం మంచిది కాని హస్సన్‌గారు చెప్పడం......

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :—వారు యేమి చెప్పదలచుకున్నారో దానితో నాకు యేమీ అభ్యంతరం లేదు. I am not disputing what Sri Syed Hasan has said, but unless it is brought to my notice, how can I say anything? I will find out and let you know tomorrow.

Smt. J. Eshwari Bai :—Today this Member has been arrested, tomorrow some other may be arrested; in any case you must give the information at once. Why this delay?

శ్రీ బి. ఎల్లారెడ్డి :—వారు చనిపోయినారని మీకేమైనా యిన్ఫర్మేషన్ వచ్చిందా ?

Sri B. Yella Reddy :—It is a very serious matter.

Mr. Deputy Speaker :—As I have said, it has not come to my notice.

శ్రీ సి. వి. కె. రావు :—ఒక మెంబర్‌ను అరెస్టు చేసినప్పుడు అధ్యక్షుల వారికి యింటిమేటు చేయవలసి ఉంటుంది. అట్లా జరగని పక్షంలో ఆ అధికారి కంటెమ్టు కమిటు చేసినట్లు అవుతుంది. అందుచేత ఆ విషయం తమరు పరిశీలన చేయవలసి ఉంటుంది.

Mr. Deputy Speaker :—In this connection I will have discussion with the Chief Minister.

శ్రీ సి. వి. కె. రావు :—ఇప్పుడు యీ మెంబరు చెప్పిన మీదట తమరు దీనిని దృష్టిలోనికి తీసికొని దానికి సంబంధించిన యే పోలీసు ఆఫీసరు సమావేశము అయ్యేలోగా యిన్ఫర్మేషన్ యివ్వలేదు కాబట్టి ఆ ఆఫీసరుపైన ప్రభుత్వము యేమి చర్య తీసుకుంటుంది?

Mr. Deputy Speaker :—I will bear this in mind and discuss with the Chief Minister and necessary action would be taken.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇప్పుడు లాండ్ సీలింగ్ లెజిస్లేషన్ జరుగుతోంది.

Mr. Deputy Speaker :—I have already told, all this would be discussed with the Chief Minister.

Sri V. Srikrishna :—I have not received. వారు వెంటనే యాక్షన్ యేదైనా సమాధానం చెబితే సరిపోతుంది. వారికి యిన్ఫర్మేషన్ ఉంటుంది. వారు వెంటనే యాక్షన్ తీసుకుంటామని చెప్పవచ్చుకదా.

Mr. Deputy Speaker :—You know that I have sent my endorsement, and you might have received it. I think under 341 it has been sent to C. M.

శ్రీ పి. వి. నరసింహారావు :—నాకు లేదు. ఏమైనా ఉంటే చెప్పమనండి.

శ్రీ వి. శ్రీకృష్ణ :— ఇప్పుడు లాండ్ సీలింగ్ లెజిస్లేషన్ సెలక్టు కమిటీ స్టేజ్ నుంచి మనకు వచ్చే లోపల లాండ్ కన్వర్షన్స్ చాలా సీరియస్‌గా జరుగుతున్నాయి. మా దృష్టికి ఒక పెద్ద కేసు వచ్చింది. మాజీ రెవిన్యూ బోర్డు సభ్యులు మరియు యిప్పుడు పార్లమెంటు సభ్యులుగా ఉన్నటువంటి ఎమ్. టి. రాజు గారికి కోస్తా ప్రాంతాలలో 1100 యకరములు పొలము ఉన్నది. అది అంతా మాగాణి అయితే అందులో 560 యకరములు యిదివరకే సాల్ట్ కొటార్లు క్రింద కన్వర్టు చేసి ఉపయోగించుకున్నట్లు, మన సీలింగ్ యాక్టు నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు వచ్చిన లేటెస్టు యిన్ఫర్మేషన్ ప్రకారం యింకా మిగిలినటువంటి 615 యకరములలోను 300 యకరములు మాగాణిలో పైరు వేసి అక్కడ గొడ్లు మేపి తర్వాత మొత్తం 615 యకరములకు పంపింగ్

పెట్టి ఉప్పునీరు పైకితోడి ఉప్పు తయారుచేయడానికి చూస్తున్నారు సుమారు ఒక లక్షా 50 వేలు రూ.లు కిమ్మత్తుగల పంట పండుతున్నటువంటి పొలములను యిట్లా కన్వర్టు చేసి చెడగొట్టే ప్రమాదం జరుగుతోంది. కాబట్టి ప్రభుత్వం యిటు వంటి వాటికి నోటీసులు యిచ్చి చర్యలు తీసుకోవడానికి చాలా ఎలర్టుగా ఉండాలని, యిటువంటి ప్రయత్నాలు జరుగుతూఉంటే వెంటనే ప్రభుత్వానికి తెలియచేయాలని, అట్లా వారు తెలియజేయకపోతే వారిమీద యాక్షన్ తీసుకోవా లని మనవిచేస్తున్నాను. లేకపోతే పంట పండే పొలాలు కన్వర్టుచేసే ప్రమాదం వుంది. ఒకవేళ యాక్టులో చెల్లకపోయినా యిప్పుడు పండే పంటను చెడగొట్టే ప్రమాదం కూడా ఉంది. ఇటువంటి సేబటేజ్ లాండ్ రిఫారమ్స్ వచ్చిన తర్వాత మొదలు పెట్టారు ప్రొడక్షన్ తగ్గించి, ప్రొడక్షన్ దెబ్బతీసి... ఈ ఏక్టును కూడా దెబ్బతీసి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి దానిమీద వెంటనే ఆఫీసర్లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి ముఖ్యమంత్రి గారు ఆటువంటి అటెంప్టు ఎక్కడ జరిగినా ప్రివెంటు చేసే ఏర్పాట్లు చేయకపోతే మాత్రం చాల ప్రమాదం జరుగుతుంది. ప్రొడక్షన్ దెబ్బతీసే ప్రమాదం ఉంటుంది. మన ఎటెంప్ట్సు అన్నీ శాబటేజ్ చేస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకో మని మనవిచేస్తున్నాను

శ్రీ పి. వి. నరసింహారావు :— వెరీ వెల్ సర్.

శ్రీ వి సత్యనారాయణ :—ముఖ్యమంత్రిగారు ఏమన్నారో నాకు అర్థం అవలేదు.

శ్రీ పి. వి. నరసింహారావు :— వెరీ వెల్ సర్ అన్నాను. నేను అవును అననా ? కాదు అనవా ? వారు చెప్పారు. ఇప్పుడు శ్రీకృష్ణగారు నేను చెప్పాను వింటే చాలు చర్య తీసుకుంటే చాలు అన్నారు ఏమి చేస్తారని మీరు అడుగు తున్నారు

శ్రీ వి. సత్యనారాయణ :—ఏక్షన్ తీసుకుంటున్నాం అని మీరు చెప్పాలి కదా.

శ్రీ పి. వి. నరసింహారావు :— వారు చెప్పింది విన్నాను ఇల్లీగల్ కన్వర్షన్ జరగడం మంచిదికాదు. ఇన్ ఏంటిసిపేషన్ ఆఫ్ ది ఏక్టు చేయడంకూడా మంచిది గాదు. అయితే దాన్ని మనం అరికట్టడం ఎంత, ఏమి, ఎక్కడ అనేదాన్ని తప్ప కుండా చూస్తాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :— నేను ఒక సూచన చేశాను. ఇల్లాంటి కన్వర్షన్ జరుగుచున్నచోట్ల ఆఫీసర్లకు అది వెంటనే ప్రివెంటు చేయాలి, ఇమీడియట్‌గా రిపోర్టు చేయాలి అని ఇన్‌స్ట్రక్షన్స్ పంపండి. ఎందుకంటే పంటలకు దెబ్బ తీస్తున్నారు.

శ్రీ కె. రంగదాస్ :—అధ్యక్షా, నేను 341 క్వశ్చన్ ఒకటి పంపించాను, దానివిషయం ఏమిటి ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు ఇప్పుడే ఇచ్చారు. నేను చూసి చెబుతాను.

శ్రీ వి. సత్యనారాయణ :—నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ రాజోలి బండ గురించి నేను 341 నోటీసు ఇచ్చాను—

Mr. Deputy Speaker :—It has been posted for tomorrow.

శ్రీ సి. వి. కె. రావు :—మన కొలీగ్ ఎక్స్-డిప్యూటీ చీఫ్ మినిస్టర్ చాల ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నారని మేము పేపర్లలో చదువుతూ ఉన్నాం. ఆయన స్పృహలేకుండా ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నారని వింటున్నాం. ముఖ్యమంత్రిగారు చూచి ఉంటారు. ఆ పరిస్థితి ఏమిటో కొంచెం సభకు వివరించమని కోరుతున్నాను

శ్రీ పి. వి. నరసింహారావు :—వీరు చెప్పింది నిజమే. దురదృష్టవశాత్తు చాల ప్రమాదస్థితిలోనే ఉన్నారు

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### re : LARGE SCALE COLLUSIVE DIVORCE PETITIONS FILED IN THE COURTS TO GET OUT OF PROPOSED ANDHRA PRADESH LAND CEILING BILL.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, మనం ఈ లాండు సీలింగు బిల్లు హౌసులో ప్రవేశపెట్టిన తరువాత దీనివల్ల ఎఫెక్టు అయ్యేటటువంటి భూస్వాములు అంతా చాలచోట్ల విడాకుల విప్లవాన్ని ప్రారంభించారు. ఇందులో ముఖ్యంగా విడాకులు పుచ్చుకొన్న వారి విషయంలో రెండు కుటుంబాలుగా ట్రీట్ చేస్తామని ఉన్న దానిని ఆధారంగా చేసుకొని పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రత్యేకంగా నర్సాపురంలో అక్కడ ఉన్న సబ్ కోర్టులోనూ అలాగే తణుకు సబ్ కోర్టులోను ఇతర కోర్ట్సులో కూడా వందలకొలది విడాకుల కేసులు వస్తున్నాయి ఇందులో ముఖ్యంగా రూలు ప్రకారం 21 రోజుల నోటీసు ఇవ్వాలని ఉన్నప్పటికీ ఆ సబ్ జడ్జస్ 5 రోజులలోనూ, 7 రోజులలోనూ, 10 రోజులలోనూ కూడా విచారణ తతంగం అంతా ముగించేసి వారికి విడాకులు ఇచ్చేస్తున్నారు. అందులో ముఖ్యంగా తమ భర్తలు వ్యభిచారం చేస్తున్నారని భార్యలచేత ఎలిగేషన్స్ చేయిస్తున్నారు. తమ భర్తలు తాగుతున్నారని, మూడు సంవత్సరములనుండి ఇంటికి రావడం లేదని, వచ్చినా తమను కొడుతున్నారని ఈ రకంగా చాల గౌరవనీయమైన కుటుంబాలనుంచి వచ్చినవారుకూడా వాళ్ళ భర్తలమీద ఎలిగేషన్స్ చేస్తూ విడాకులు కోరారు. రెండవపద్ధతి, తేలికగా విడాకులు రావడంకోసం 25 రూపాయలు ఫీజు ఇచ్చి భార్యలను క్రిస్టియన్ మతంలో చేర్పించి, వారిదగ్గర సర్టిఫికేట్ తీసుకొనివచ్చి, భర్తలు నా భార్య నాతో చెప్పకుండా క్రిస్టియన్ మతంలో చేరింది కాబట్టి విడాకులు ఇప్పించమని కోరుతున్నారు. కేవలం విడాకులు పుచ్చుకుంటున్నారు అనే

దృష్టితో కాకుండా భూస్వాములు ఈ సంస్కరణనుంచి తప్పుకోవడం కోసం ఎంత నీచమైన పరిస్థితికి దిగజారిపోతున్నారో ఈ కేసుల ఆర్గ్యుమెంట్స్ చూస్తే అర్థం అవుతుంది ముఖ్యంగా హిందూధర్మశాస్త్రప్రకారం వివాహం చేసుకొన్న తరువాత అది చాల పవిత్రమైన వివాహం కనుక విడాకుల నోటీసు ఇస్తే మూడు సంవత్సరాలవరకు ఇవ్వకుండా కారణాలు చూసి జడ్జీగారు వీరిద్దరినీ కలపడంకోసం ప్రయత్నంచేయడం ఇవన్నీ జరుగుతూ ఉంటాయి కాని వీటిలో మాత్రం ఈ సబ్ జడ్జిగారు తొందరగా విడాకులు ఇప్పించారు. నర్సాపురం కోర్టులో సుమారు 800 విడాకుల కేసులు పడ్డాయి, అవి పరిశీలన చేస్తే, మాజీ ఎమ్.ఎల్.ఏ లు, సమితి ప్రెసిడెంట్లు, పెద్ద పెద్ద భూస్వామి కుటుంబాలకు చెందిన వారందరూ అందులో ఉన్నారు. పూర్వంరోజుల్లో సత్యహరిశ్చంద్రుడు సత్యాన్ని నిలబెట్టు కోవడం కోసం తన భార్యని అమ్మేశాడు. కాని మన వాళ్లు భూమిని కాపాడు కోవడం కోసం, అసత్యాన్ని రుజువుచేసుకోవడంకోసం తమ భార్యలను వారి భార్యలు కాదని చెప్పేటటువంటి దుస్థితి ఈనాడు మన సమాజంలో ఏర్పడింది అంటే రాబోతున్న, ప్రోగ్రెసివ్‌గా ఉన్న చట్టాలని సాబటేజ్ చేసి తమ స్వార్థానికి వాడుకోవడంకోసం చట్టాలను ఎలా దుర్వినియోగం చేస్తారో పెట్టుబడిదారీ భూస్వామి వర్గాలు ఎంత నైచ్యానికి దిగజారిపోతారో ఆనక ముఖ్యమంత్రిగారు చెప్పే కేసులలో పరిశీలన చేస్తే అర్థం అవుతుంది. రేపు చట్టం అయిన తరువాత ఈ చట్టాన్ని అమలుజరపడానికి వీలులేకుండా దాన్ని దెబ్బకొట్టడంకోసం ఇందులో ఉన్న వీక్‌నెస్‌ని తీసుకొని కోర్టులకు వెడుతున్నారు. ఈ సందర్భంలో తమకు ఒక మనవి చేస్తున్నాను బిల్లు వచ్చిందని జడ్జీగారికి తెలుసు. విడాకులు శాంక్షన్ చేసేప్పుడు జడ్జీగారు కనీసపు ప్రొసీజర్ గూడా ఫాలో అవలేదు అటువంటి జడ్జీలనే రేపు మనం ట్రిబ్యునల్స్‌లో వేయబోతున్నాం రాబోయే ప్రమాదాన్ని ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను ఒక సబ్‌కోర్టులో 700 విడాకుల కేసులు రావడం 300 ల పై చిల్లర డిక్రీలు ఇచ్చేయడం కనీసం 20 రోజులు కూడా నోటీసు ఇవ్వకుండా చేయడం ఇటువంటి కార్యక్రమాలు చేయ కుండా ఈ సబ్‌కోర్టు జడ్జీలుకూడా ఎలా బిహేవ్ చేస్తున్నారో ఈ చట్టాన్ని శాబటేజ్ చేయడంకోసం వాళ్లుకూడా ఏ ఏంగిల్స్‌లో ఆలోచిస్తున్నారో చూడమని ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను. వెంటనే ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో చర్య తీసుకొని ఈ ప్రమాదం తట్టుకోవడంకోసం దానిమీద విషేధం వచ్చినతరువాత ఈ ఆర్డినెన్సు వచ్చినతరువాత జరిగిన విడాకులు, ఎడాప్షన్స్ మూలంగా లాండు పోకుండా చూడవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారి మీద ఉంది కాబట్టి దానిమీద ముఖ్యమంత్రిగారు ఒక స్టేటుమెంటు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి వి. నరసింహారావు :—అధ్యక్షా, ఇప్పటివరకు ఒక జిల్లాలోనో సగము జిల్లాలోనో పరిమితం అయినటువంటి ఈ ఉపాయాలన్నీ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అంతటా చాటినందుకు భూస్వాములు అంతా వంకా సత్యనారాయణగారికి చాల కృతజ్ఞులు అయి ఉంటారు.

శ్రీ వి. సత్యనారాయణ :—వారికి తెలియదంటారా ? భూస్వాములు చాల తెలివిఅయినవారు. మనం పెట్టిన బిల్లును అద్భుతంగా శాబటేజ్ చేస్తున్నారు.

శ్రీ పి వి నరసింహారావు :—ఆ రెండు కోర్టులో మూడుకోర్టులో తప్ప మన రాష్ట్రంలో ఇలాంటిది ఇంతవరకు జరిగినట్లు ఎక్కడనుంచీ వార్త రాలేదుకాని ఇప్పుడు మీరు కాస్త వాళ్ళకు తెలిపినవారు అయ్యారు. ఏమైనప్పటికీ ఇప్పుడు వారు చెప్పింది అంకెలను గురించి వ్యత్యాసముందిగాని...

Sri C. V. K. Rao :—Before the Chief Minister makes a speech, I woule like to tell him that land is much sweeter than wife.

Sri P. V. Narasimha Rao :—It depends upon the husband .

It is alleged that hundreds of divorce petitions are being filed in the Civil Courts to defeat the object of the ceiling legislation and that in the Sub-Court of Narasapur, West Godavari District 150 cases have been-filed during the last 10 days.

According to the information obtained by the Home Department recently, 250 divorce cases have been filed in the Civil Courts in various Districts since January 1972. The number of civil cases filed in the Sub-Court at Narasapur, West Godavari District, upto 26th July 1972 is reported to be 41, and out of these decrees have been granted in 24 cases. Therefore, obviousiy, this large number is of very recent origin.

The District and Sessions Judge, West Godavari, has reported that the number of applications filed this year is heavy when compared to previous years and presumed that some of the applications may have been filed with the object of circumventing the provisions of the Ceilings Legislation.

When the report of the Joint Select Committee is received in this House either tomorrow or day after tomorrow, I am sure that the House will appreciate the steps taken, the suggestions given by the Joint Select Committee etc., and these gentlemen and ladies who have rushed to the Courts for getting divorces will find that the land has not travelled with them; only the divorce will remain and also the allegations of infidelity etc. That is all that will be left with them.

Sri C. V. K. Rao:—It is a curse which the Chief Minister is making :

**Sri C. V, K. Rao :—It is a curse, Sir, whieh the hon. Chief Minister is imposing.**

శ్రీ ఎం. నాగిరెడ్డి :—మంత్రిగారు దయచేసి ఆ 200 మంత్రి మహాఘనులు వారి పేర్లు, వారి భార్యల పేర్లతో సహా, వారికి ఎంత ఆస్థి ఉండేది ఆ వివరాలు టేబిల్ మీద పెడితే బాగుంటుంది

శ్రీ పి. వి. నరసింహారావు :—అనవసరము.

శ్రీ ఎ. నాగిరెడ్డి :—మీరు కావాలని ఆ లిస్టు ఇచ్చినంత మాత్రాన ఎవరికేమీ నష్టమేమీలేదు. అది సబ్‌జుడిస్ కూడ కాదు. కోర్టులో వారు డైవర్సు చేసుకొన్నామని చెప్పారు. కాబట్టి దయచేసి వారిద్దరు ఒకే యింటిలో ఉన్నారో లేదో పోలీసును పంపించి చూడమనండి వాళ్ళిద్దరు ఒకే ఇంటిలో కలిసి ఉంటే వారిని బోగ్రితల్ యాక్టు క్రింద అరెస్టు చేయవచ్చు

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (భువనగిరి) :—ఇవి కోర్టులో పెండింగ్‌గా ఉండగా, దానిని ఈ విధంగా ఎక్స్పిడైట్ చేయడం సమంజసము కాదు అని అడ్మినిస్ట్రేషన్ లెవలో యాక్షన్ తీసుకొంటారా ?

Sri P V. Narasimha Rao :—Sir, I have no intention of pursuing these couples beyond taking the lands from them. Later on what happens is their own business·

But as Mr. Lakshman has pointed out if there has been inordinate expedition—we are talking of inordinate delays these times if there is inordinate or undue haste indisposing of these cases, naturally that act will be noted and we shall see to deal with such a situation.

re : Retrenchment of lecturers and non-payment of salaries to them by the Managements of P.B.N. College, Nidubrolu, V. G. B. S. Women's College, Narsaraopet and A. V. N. College, Visakhapatnam·

శ్రీ ఎం. నాగిరెడ్డి :— అధ్యక్షా, ఈ పి.బి ఎస్ కాలేజ్, నిడుబ్రోలు, విమెన్స్ కాలేజ్, నరసరావుపేట, ఎ. వి. ఎన్. కాలేజ్, విశాఖపట్నం, మొదలైనటువంటి కాలేజెస్ యాజమానులు పదేపదే మంత్రిగారు చెప్పుతున్నప్పటికి కూడ ఆ కాలేజ్ టీచర్సును తీసివేశారు ఉన్నత అధికారి డి పి ఐ వారి అనుమతి లేనిదే తొలగించకూడదని ఉన్నప్పటికి దానికి భిన్నంగా చేశారు. అలాగే వేతనాలు మేనేజుమెంటు తరఫున ప్రభుత్వమే చెల్లించాలని పాత బకాయీలు చెల్లించాలని, సర్వీసు చట్టబద్ధం చేయాలని వారు కోరుతున్నారు. అవి పరిష్కారము కానందు వలన, వారు సమ్మెకు పూనుకొంటున్నట్లు తెలుస్తున్నది. కనుక ఈ విషయములో ప్రభుత్వము తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది, ఇప్పుడు ఏమైనా చర్యలు తీసుకున్నారా, దీన్ని గురించి స్టేటుమెంటు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు :—విశాఖపట్నం ఎ.వి.ఎన్ కాలేజీలో నిన్నటివరకు ఉపాధ్యాయులు, మొత్తము స్టాఫ్ అంతా కూడా సమ్మె చేయడం జరిగింది. అసలు దీనికి కారణం ఏమిటంటే, అసలు అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యాయులను ఈ విధంగా తీసివేయడం ౪, ౫ సంవత్సరాలబట్టి వస్తున్నది. వాళ్ళ సర్వీసులను

పర్మ్రనెంటుచేసి ఆ కాలేజీని అభివృద్ధిచేసే బదులు ఆ మేనేజ్‌మెంటు సరియైన పద్ధతులు తీసుకొని కారణమున ఆ ఉపాధ్యాయులు సమ్మె చేయవలసిన పరిస్థితి వచ్చింది అంతే కాకుండా, వేతనాలు కూడ వారికి 2, 3, 4 నెలలవరకు కూడ ఇవ్వకపోతే, ఆ ఉపాధ్యాయులు ఏ విధంగా జీవించగలుగుతారు, ఎట్లా సక్రమంగా పిల్లలకు విద్య చెప్పగలుగుతారు అనేది ప్రభుత్వము ఆలోచించవలసిన అవసర మున్నది ప్రతి సంవత్సరము ఈ విధంగా ఈ ఎ వి ఎన్ కాలేజీలో పిల్లలు సమ్మె చేయడంగాని, ఉపాధ్యాయులు సమ్మె చేయడంగాని జరుగుతున్నది. లోగడ సంవత్సరం దీనిమూలంగా విద్యార్థులకు చదువులేకుండా 129 రోజులు అయినాయి. చివరకు ప్రభుత్వ నిర్ణయాలు ఆదేశాలు కూడ ఆ కాలేజీ మేనేజిమెంటు అమలు జరపడంలేదు. 31 మార్చి నుంచి కాలేజి క్లోజ్ చేస్తామని అనుకుంటే ప్రభుత్వము అది కాదు ఏప్రిల్ 72 వరకు ఉంచాలని చెప్పితే, మార్చికే క్లోజ్‌చేసి ఆ ఉపాధ్యాయులను తీసివేయక, ఆవిధంగా పిల్లలకు విద్య సరిగా చెప్పకపోవడం, విద్యాభివృద్ధికి కావలసిన సౌకర్యాలు లేకుండాచేయడం, ఈ అన్ని కారణాల మూలంగా నిన్నగాక మొన్న అక్కడ సమ్మె జరగడం, మాకు ఇన్ని రోజులు పోయినాయి. ఈ రకంగా ఉన్నట్లయితే మేము చదువుకోలేము అని పిల్లలు కలెక్టరు దగ్గరకు వెళ్ళి చెప్పుకోవడం జరిగింది; ఆ మేనేజ్‌మెంటు కమిటీని కలుసుకోవడం కూడ జరిగింది అయినప్పటికి ఆ మేనేజ్‌మెంటు సరిగా ఆలోచించడం లేదు ఆ సమ్మె తాత్కాలికంగా విరమణ అయితే తప్ప వారి గ్రీవెన్సెస్ నెరవేరలేదు. వారిని పర్మనెంట్ చేస్తామని చెప్ప లేదు. ప్రతి నెల జీతము ముట్టేటటువంటి గ్యారెంటీలేదు. అంతే కాకుండా విశాఖపట్నం సిటిలో 800 మంది ఎస్. ఎస్. ఎ. ల్‌సి. పాస్ అయిన విద్యార్థులకు సీట్లు దొరకనందున చాలా బాధపడుతున్నారు. అయితే ఛీఫ్ మినిస్టరు సమాధానములో గాంధీగ్రామ్‌లో ఒక కొత్త కాలేజిని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కాని విశాఖపట్నముకు గాంధిగ్రాముకు 4 మైళ్ల దూరము. కనుక ఒక ఎక్‌స్ట్రా కాలేజిని విశాఖపట్నములో పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఆర్. దీన్ (విశాఖపట్టణం) :—అధ్యక్షా, ఇప్పుడు ఎ. పి. ఎన్. కాలేజిలో స్ట్రయిక్ చేయడానికి కారణము, అక్కడ ఇంకొక సెక్షను ఓపెన్ చేయాలని, ఆ విధంగా చేస్తే ముగ్గురు టీచర్సును తీసుకోడానికి వీలవుతుందని చెప్పారు. తరువాత విశాఖపట్నం బయటనుంచి, ఇతర స్టేట్సు నుంచి వచ్చినటువంటివారు ఇంగ్లీషు సెకండు లాంగ్వేజ్‌గా చదువుకొన్నవారు ఇప్పుడు తెలుగు తీసుకోవాలంటే కష్టము అక్కడ 400 స్టూడెంట్సువరకు ఎక్కడా వారికి సీట్సు దొరకడంలేదు. కనుక అక్కడ ఇంకా 1,2 సెక్షన్సు ఇంగ్లీషు మీడియం ఓపెన్‌చేసినట్లయితే స్టూడెంట్సుకు అవకాశము కలగడమే కాకుండా, కొంతమంది లెక్చరర్సును కూడ అపాయింటు చేయడానికి వీలు కలుగుతుందని నా ఉద్దేశము.

Sri P. V. Narasimha Rao :—Sir, the Private managements of the following colleges are reported to the resorting to retrenchment of teachers.

1. P. B. N. College, Nidubrolu.
2. V. G. B. S. Woman's College, Narasaraopet.
3. Mr. A. V. N. College, Visakhapatnam.

(1) P. B. N. College, Nidubrolu:

The management of this college terminated the services of (i) Sri M.A.M. Prasad, Lab. Attender, (ii) Sri P. Nageswararao, Jr. Lecturer in English (iii) Sri V. S. Bose. Lecturer in Chemistry (iv) Smt. G. L. Vardhani Devi, Hindi Pandit and (v) Sri I. Anandrao, office Manager of the College. On receipt of appeals from the incumbents concerned, the Director, Higher Education issued a directive to the Correspondent of the College (by registered post) directing him to stay the orders of termination of services of the above mentioned teachers until the cases are examined in detail and a final decision taken in the matter. As regards the case of Sri M.A.M. Prasad, Lab. Attender, the Correspondent of the college terminated his services without following the regular procedure. He was therefore requested to cancel the orders of termination issued to the Lab. Attender, to reinstate him in service immediately and in any case before 15-7-1972 and to send a compliance report. Thereupon, the correspondent of the college has reported that an appeal petition dated 9-7-1972 was submitted to the Government in the matter and that it was not possible for him to reinstate the candidate till the appeal is disposed of by the Government.

The Correspondent of the college has been requested to offer his detailed remarks on the appeal petition of Sri I. Anandarao, office Manager of the College, to whom a notice was served terminating his services with effect from 30-9-1972. Regarding the cases of the three teachers the correspondent of the college has stated that the orders issued in G. O. Ms. No. 1472, Edn. dated 16-9-1971 apply only to permanent teachers, but not to temporary staff or probationers and that the management af the college could not therefore, stay the orders of termination of services of the three teachers.

As the correspondent is not implementing the orders of the Director of Higher Education the monthly advance teaching grants due to this college, for the months from May to September 1972 have been withheld. In order to see that the staff working in the college are not put to hardship for want of their salaries due to the stoppage of the advance teaching grants to the college, the question of making direct payment of salaries to the staff through the D.E.O., Guntur, is being examined and a decision in this regard will be taken very shortly.

(2) V.G.B.S. Women's College, Narsaracpet :

The management of this college has ousted nine teachers from service, who were temporarily appointed upto 71-72. The Governing Body of the college met on 25-6-72 and after having been satisfied with the report of the Principal of the College it resolved to reappoint purely on temporary basis six teachers out of the nine till the end of the academic year, 72-73. Three teachers are proposed to be discharged on the ground that their conduct is not satisfactory and they are found to be unsuitable, allthough the workload in the college warrants their continuance during 72-73. The Correspondent of the college has been requested to state whether the normal procedure of issuing a show cause notice, framing of charges and conducting enquiry have been observed in respect of these three teachers on whom notices of termination have been served and he has further been informed that in the meanwhile the orders of termination issued on these teachers may be stayed till a final decision is taken in the matter. The correspondent of the college has since reperted that the college will strictly follow the instructinos of the Department and agreed to re-appoint the three teachers under reference on temporary basis, till a final decision is taken in the matter and accordingly the correspondent has issued orders to these three Lecturers directing them to rejoin duty immediately. The college under reference has not yet been admitted to grant-in-aid. So there is no problem in respect of this college.

(3) Mrs. A. V. N. College, Visakhapatnam.

On receipt of representations regarding the retrenchment of 31 teachers working in Mrs. A. V. N. College, Visakhapatnam, a detailed report was called for from the Correspondent of the college. In Proceedings Rc. No 1630-K11-3/72 dated 11-5-1972 of the Director of Higher Fducation instructions were issued to the management that even temporary appointments of staff made in respect of non-grant-in-aid sections should continue upto the end of the academic year. The question of regularisation of temporary appointments of such members of the staff does not arise, as they are appointed in un-aided sections. Accordingly, the management of the college paid the summer salaries to the 31 teachers under reference till the date of reopening of the college after summer vacation. The permanent members of the teaching and non-teaching staff were also reported to have been paid their salaries for the months of April, May and June'72 on 27-7-72. A detailed report has been called for from the management of the college regarding continuance of three temporary teachers on the basis of the actual work load during 1972-73 and the report is awaited.

With a view to create a congenial atmosphere and a sense of security to both teaching and non-teaching staff working in the management of all private colleges, revised orders have been issued in G. O. Ms. No. 1302, Edn, dated 10-8-72 regulating their service

conditions. It is expected that these instructions will solve the problems of the teachers and the managements of private colleges to a great extent.

I may also add, Sir, that in the case of Mrs. A. V. N. College, Visakapatnam, I understand that the matter has since been satisfactorily solved. I have just come to know today. The file came to me today saying that the matter is no longer pending and there is no problem there.

*re* : HUNGER STRIKE BY THE NON-TEACHING STAFF OF PRIVATE AND AFFILIATED COLLEGES

శ్రీ యం. సాగిరెడ్డి : —అధ్యక్షా, ఈ ప్రైవేటు అనుబంధ కళాశాలలకు సంబంధించిన నాన్-టీచింగ్ ఉద్యోగులు వారి కోర్కెల పరిష్కారానికై ప్రభుత్వానికి కూడా అనేకసార్లు మెమొరాండములు పెట్టుకున్నారు. అయినా, అవేవీ పరిష్కారం కాకపోవడం వలన యీ నెల 5 వ తేదీ నుంచి నిరాహారదీక్ష సాగిస్తున్నట్లుగా పత్రికలలో వచ్చింది. మూకుమ్మడిగా సెలవులు పెట్టుకోవడం మొదలయిన పద్ధతులద్వారా తమ కోర్కెలను తెలుపుకొనడం జరుగుతున్నది. అందువలన, ఆ కాలేజస్‌లోని విద్యార్థులకు, పనికి భంగం కలుగుతున్నది కాబట్టి, వారి కోర్కెలను పరిష్కరించడానికిగాను ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో చెప్పాలి.

Sri P. V. Narasimha Rao :-Sir, it may be started that in regard to the demands of the non-teaching staff of private aided colleges for payment of city allowance, house rent allowance and D. A. on per with Government employees, proposals have been received from the Director of Higher Education. The additional financial commitment involved in the proposal has been estimated at Rs. 3,09,000 for 12 months. There is no provision in the current year's budget for the purpose. The matter is, however, being examined further.

## GOVERNMENT BILLS

### THE ANDHRA PRADESH (ANDHRA AREA) TOWN PLANNING (AMENDMENT) BILL, 1972.

The Minister for Municipal Administration (Sri M. Manik Rao):— I beg to move for leave to introduce the Andhra Pradesh (Andhra Area) Town Planning (Amendment) Bill, 1972.

Mr. Deputy Speaker :—Motion moved

The question is :

"That leave be granted to introduce the Andh a Pradesh (Andhra Area) Town Planning (Amendment) Bill, 1972.

The motion was adopted and Leave was granted.

The Visakhapatnam Steel Project (Acquision of Lands) Bill, 1972.

The Minister for Industries (Sri J. Vengala Rao) :—I beg to move "that the Visakhapatnam Steel Project (Acquisition of Lands) Bill, 1972, be taken into consideration."

Mr. Deputy Speaker :— Motion moved.

శ్రీ జె వెంగళరావు :—అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు విశాఖపట్నంలో నిర్మించబడే ఉక్కు కర్మాగారమునకు సంబంధించి భూమి సేకరణ గురించి ప్రత్యేకంగా తీసుకువస్తున్నటువంటి బిల్లు అయితే, ఇందులో ఒక విశేషం వుంది. ఆ ఒక్క విశేషం గూర్చి నేను క్లారిఫై చేస్తే గౌరవ సభ్యులు దీనిని త్వరగా ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. ముఖ్యంగా దీనిలో వున్నటువంటి విశేషమేమంటే '65లో ఆంగ్లో-అమెరికన్-కన్‌సార్టియం విశాఖపట్టణమును సందర్శించి రిపోర్టు యిచ్చిన సందర్భంలో అక్కడ స్టీల్ ఫ్యాక్టరీ పెట్టమని వారు రిపోర్టు యిచ్చిన సందర్భంలో మనం స్టేట్ గవర్నమెంటు తరఫునుంచి 1.4.66 నుండి నోటిఫికేషను ఇష్యూచేయడం జరిగింది, '66వ సంవత్సరంలోవున్న రేట్సును యివ్వాలని యీ బిల్లు తీసుకురాబడింది. అదే దీనిలో వున్న ముఖ్యమైన విషయం, ఇదివరకు నేను అసెంబ్లీలో ఒక కొశ్చెన్ ఆన్సర్ చేసినట్లుగా, దీనిక్రింద అయిదువేల ఎకరాలు ప్రైవేట్ లాండు మనం సేకరిస్తున్నాం ఇందువలన, దీనిలో సుమారు 2 వేల 9 కుంటుంబాలు నష్టబడుతున్నవి. వారికి ఇతర సెంట్రల్ ప్రాజెక్ట్సులో రిహాబిలిటేషన్ సౌకర్యం కల్పిస్తాం వారికి ఆ విధంగా సౌకర్యం కలుగజేయబడుతుంది. లాండు ఎక్విజిషను రేట్ మాత్రం '66 సంవత్సరం రేటు వారికి యివ్వబడుతుంది. తరువాత, స్పెక్యులేషన్ రేట్సు కంట్రోలు చేయడానికి గాను నోటిఫై చేశాము అందువల్ల యీ బిల్లు తీసుకువస్తున్నాం ఇది చిన్న బిల్లు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తున్నాను...

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) :— అధ్యక్షా ! ఈ బిల్లు, లాండ్ ఎక్విజిషన్ యాక్టు ప్రకారంగా, సెంట్రల్ యాక్టు అమెండ్ చేస్తూ ప్రతిపాదించారు ఈ బిల్లులో మార్కెట్ వాల్యూ ఆఫ్ ది లాండ్— కాంపెన్సేషన్ యివ్వడానికి, ఉదాహరణంగా కనబడుతున్నది...

శ్రీ జె. వెంగళరావు :—66వ సంవత్సరంలో వున్న మార్కెట్ వాల్యూ ఇప్పటి వాల్యూ కాదు.

శ్రీ సి హెచ్ పరశురామనాయుడు :—వారి మనస్సులో ఏమి వుందో తెలుసుకోవడం మాకు కష్టం. సెక్షనులో వుండే మాటలను బట్టి వారి ఉద్దేశాన్ని మేము అవగాహన చేసుకోవాలి. కోర్టువారు అవగాహన చేసుకోవాలి. సెక్షన్‌లో I will read the section, Sir.... 11. Enquiry and award by Collector:—On the day so fixed, or on any other day to which the enquiry has been adjourned, the Collector, shall proceed to enquire, into the objections, if any, which any person interested has stated pursuant to a notice given under section 9 to the measurements made under section 8, into the market value of the land on the 1st April, 1966 and the value of any improvements to the land effected after that date and before the date of publication of the notification under sub-section (1) of section 4, into the value of the land on the date of publication of the notification under sub-section (1) of section 4...."

శ్రీ జె. వెంగళరావు:— ఇప్పుడు వారు చదివినదానిలోనే జవాబు వచ్చింది

Sri Ch. Parasurama Naidu:— It is mentioned.... "....value of the land on the date of publication of the notification under sub-section 4..."The value of the land has to be considered on that basis.. అంతేగాక, ఇక్కడ మళ్ళీ మరొక అమెండింగ్ ప్రొవిజన్‌లో కూడ, దానిలో కొంచెం అర్థమయ్యేట్లుగా వారు లిఖించారు. "....into the market value of the land on the 1st April, 1966.." So not only the market value of the land on the 1st April, 1966 but also the value of the land of the notification అది కన్సిడర్ చైమని ఒక సిద్ధాంతం చెప్పారు. ఈ సిద్ధాంతం ఈనాడు సీలింగ్సుకు సంబంధించి ప్రతిపాదించే సిద్ధాంతానికి పూర్తిగా విరుద్ధమైన సిద్ధాంతం నైజాం బిల్డింగ్సు తీసుకుని వారికి నష్టపరిహారం యిచ్చే విషయమై చర్చలో ముఖ్య మంత్రిగారు చెప్పారు: అర్బన్ సీలింగ్సు యాక్టు క్రింద, కొనకు ఏ పరిహారాన్ని నిర్ణయిస్తామో అటువంటి పరిహారానికి మించి యివ్వబోము అని ఒక పాలసీ స్టేట్ మెంట్ చేసి వున్నారు. ఆ పాలసీ స్టేట్‌మెంట్‌కి యిది వ్యతిరేకం అని మనవి జేస్తున్నాను

శ్రీ జె. వెంగళరావు :—వారు సరిగా తెలుసుకోలేదు. సీలింగు యాక్టులో ఎబౌవ్ సీలింగు-ఎక్సెస్ లాండ్ హోల్డర్సుకు ఆ రేటు; యిది చిన్నవారికి సంబంధించి చిన్నవారికి అదివర్తించదు వారు తెలుసుకోకుండా మాట్లాడితే ఎట్లా.

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు : — ఇందులో చిన్నవారికి, పెద్దవారికి అని వారేమీ ఎక్కడా వ్రాయలేదు వ్రాయకుండా మమ్మల్ని ఆకాశంలోనో, భూమిలోనో, గాలిలోనో చూడమంటే ఎట్లా చూస్తాం? వారి యోచనలో అది వుంటే వుండవచ్చు. But the thinking shall be translated into the enactment. The enactment is force of law....

శ్రీ జె. వెంగళరావు :—ఇంత ఎక్కువ కాంపెన్‌సేషన్ ఇవ్వవద్దంటారా? క్లియర్‌గా చెప్పండి.

శ్రీ సి హెచ్ పరశురామనాయుడు :—అధ్యక్షా ! ఎక్కువ ఇవ్వడమా, తక్కువ ఇవ్వడమా అనేది నేను చెప్పగలిగేదికాదు. ఎంత ఇవ్వడం అనేది కొత్తగా సిద్ధాంతం చేస్తున్నారు కాబట్టి, ఇప్పుడు Neo-socialist concept వుంది కాబట్టి, ఆ సిద్ధాంతం ఇప్పటికిప్పుడే విరుద్ధం అవుతున్నది, ఇప్పటికిప్పుడే దానికి వ్యతిరేకంగా తీసుకురావడం జరుగుతున్నది కాబట్టి చెబుతున్నాను నేను ప్రొద్దున సీలింగ్సు యాక్టుకు సంబంధించి అది వచ్చినప్పుడు, శుభ్రంగా చెబుతాను. మొత్తం మీద చెప్పేదేమంటే— ప్రస్తుతం అమలుచేయబోయే సిద్ధాంతానికి అనుగుణంగా యిది వుండాలని మనవిజేస్తూ సెలవు తీవుకుంటున్నాను.

శ్రీ పి. సన్యాసిరావు :— అధ్యక్షా, స్టీల్ ప్లాంట్ కోసం భూములను ఎక్వయిర్ చేయడానికి మన ఇండస్ట్రీస్ మినిస్టర్‌గారు బిల్లును ప్రవేశపెట్టారు.

స్టీల్ ప్లాంట్ వస్తుందని ఆంధ్రదేశమంతా ఎంతో సంతోషపడుతున్నది తప్పకుండా యీ బిల్లు ద్వారా నిర్మాణం అవుతుందనే ఆశ కలుగుతున్నది. కాని, వారు యీ రోజున వున్న రేటు ప్రకారం ఇస్తామనడం లేదు ; 68 వ సంవత్సరంలో వున్న రేటు ప్రకారం ఇస్తామంటున్నారు అంతేకాదు, 68 వ సంవత్సరం ఏప్రిల్ నాటికి ఏది తక్కువ అయితే ఆ తక్కువ రేటు యిస్తామని యిందులో ఉదహరించడం జరిగింది. ఇది రమారమి అయిదారువేలకుటుంబాలకు సంబంధించినది వారు చిన్న రైతులు ; వారికిది గొడ్డలుపెట్టువంటి వార్త ఈ బిల్లు ద్వారా స్టీలు ప్లాంటు ఏర్పాటు చేయబోయే ప్రాంతంలోని చిన్న, పేద రైతులకు అన్యాయం జరుగుతుందని నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అసలు యీ విషయమై వారు చెప్పినదేమంటే— 65 వ సంవత్సరంలో విశాఖపట్నం ఏరియాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేయాలని, దానిలో ప్రభుత్వం నిర్ణయించినట్లుగా, అందుకొరకు ఆ రోజున వున్న రేట్సు యిస్తామని చెప్పారు, కాని, మనకందరికీ తెలుసు రమారమి, ఆంధ్రదేశం మొత్తంమీద, ఇది ఆంధ్రదేశంలో రావాలి, విశాఖపట్నంలో రావాలి అని వందలాది ప్రజలు అరెస్టు కావడం, కాళ్లు చేతులూ విరగగొట్టుకోవడం, చివరకు 25 మంది, 80 మంది ప్రాణాలను కూడా బలిగొన్నది మన ప్రభుత్వం అవన్నీ మనం మరచిపోకూడదు మా ప్రజలు కూడా స్టీల్ ప్లాంట్ కావాలని కోరడం జరిగింది. భూములు పోతాయని తెలిసి కూడా వారు స్టీల్ ప్లాంటు కావాలని కోరడం జరిగింది. వారు, ఆ కన్‌సార్టియం వారు తమ రిపోర్టులో స్టీలు ప్లాంటు ఒక్క విశాఖపట్నంలోనే పెట్టమని చెప్పలేదు మూడునాలుగు ప్రాంతాలతోబాటుగా విశాఖపట్టణమును కూడా పేర్కొన్నారు. విశాఖపట్టణంలో రావాలని మొత్తం ఆంధ్రదేశమంతా పోరాడడం జరిగింది కేంద్ర ప్రభుత్వం 70 లో ఒక కమీటీని వేయడం వారు విశాఖపట్టణమును ఉదహరించడం, ఆంధ్ర ప్రదేశమంతా ఉక్కు ఫ్యాక్టరీ యిక్కడరావాలని కోరడం, 71 జనవరి 20,21 తేదీలలో ఇందిరాగాంధీగారు విశాఖపట్టణంలో స్టీలు ప్లాంటు కొరకు ఫౌండేషన్ వేయడం జరిగింది కనీసం, ఎప్పుడో స్టీలు ప్లాంటు వస్తుందనుకొన్నరోజు రేటు యిస్తామనడం సరికాదు ఇందులో ఏమైనా న్యాయమున్నదేమో మీరే ఆలోచించండి. అక్కడ వారు భూమి తీసుకుని 68 రేటు యిస్తామనడమేమిటని చాలామంది అడుగుతున్నారు. ఇంక సీలింగ్సు విషయంలో, భూసంస్కరణల సందర్భంగా 12 ఎకరాలకు పైన వున్న భూమికి ఎంత ఇవ్వాలనేది నిర్ణయించారు. ఇక్కడ పన్నెండు ఎకరాలు కాదు, ఒక ఎకరం అర ఎకరం. రెండెకరాలు మూడెకరాలు, నాలుగెకరాలు, యీ విధంగా చిన్న రైతులు, పేదవారు యీ విధమైన కుటుంబాలు, రమారమి పోయేవారు, వారిలో నూటికి 90 మంది యీ విధంగా వుంటున్నప్పుడు ప్రభుత్వం 68 రేటు యిస్తామని చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఒక ప్రక్కన ప్రభుత్వం మేము వెనుకబడిన ప్రజానీకానికి, పేద ప్రజానీకానికి, వెనుకబడిన జాతులకు సహాయం చేస్తామని వారిని అభివృద్ధి చేస్తామని చెబుతూ, యీ రోజున లక్షలరూపాయలు రాజభరణాల క్రింద యిస్తూ, వీరి విషయంలో మాత్రం ప్రభుత్వానికి ఎంతోనష్టం వచ్చేస్తుందన్నట్లుగా వ్యవహరించడం ఏ విధంగా న్యాయమో మీరే ఆలోచించండి. ఇవాళ పునరావాసం కల్పిస్తాం అంటున్నారు. ఇప్పుడు మా ప్రాణాలు తీస్తున్నారు.

తరువాత మాకు గోరి కట్టిస్తాం అంటున్నట్లుగా వుంది యిది భూములు పోతున్న ప్పుడు ప్రభుత్వం కనీసం న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలి 66 కాదు; కనీసం 70 వ సంవత్సరంలో కేంద్రప్రభుత్వం కమిటీని నియమించిన, వారు నిర్ణయించిన ప్రకారంగా, అప్పటి రేటు యిచ్చినా, కనీసం ఆ భూములు పోయేవారు, తమ భూములు పోయినా, శాశ్వతంగా స్టీలుప్లాంట్ తమ భూములలో వస్తున్నదని సంతోషపడడానికి అవకాశముంటుంది. కాని, ఇప్పుడు వీరు సూచిస్తున్నది మాత్రం చాలా తక్కువ. దీనివలన ప్రతి రైతు కూడ కంటతడిపెట్టక తప్పదు. ఆ కంటతడి ఎక్కడికిపోతుందో, ఎవరికి అపాయం కలిగిస్తుందో గమనించమంటున్నాను. ఇండ స్ట్రీస్ మినిస్టర్ గారిని నేను కోరేదేమంటే—ప్రభుత్వానికి, స్టీల్ప్లాంట్కు సంబంధించి, ఆ భూములు యివ్వాలనేవారికి వుంది, అభ్యంతరం మేమీలేదు సాధ్యమైనంతవరకూ ఇవ్వడానికే ఆ రైతాంగం అంగీకరించిది ఆరోజున ప్రధానమంత్రిగారినికూడా న్యాయమైన నష్టపరిహారం యిచ్చేటట్లు చూడమని కోరాము. పేదవారిని ఉద్ధరిస్తామని చెబుతున్నారు, ఆచరణలో ఈపేదవారికి నష్టపరిహారం యివ్వాలంటే కనీసం 70 వ సంవత్సరంలోవున్న రేటు అయినా చూడాలని ప్రత్యేకంగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ సి. వి కె రావు.—అధ్యక్షా, ఈ బిల్లుతోపాటు డ్రాఫ్టురూల్సుకూడా ఈసభముందు పెట్టితే బాగుండేదని నేనుభావిస్తున్నాను

శ్రీ జె. వెంగళరావు:—రూల్సుచేసినతరువాత తప్పకుండా పెడతాము

మిస్టర్ చైర్మన్:—యాక్టుపైన రూల్సుతరువాత వస్తాయికదా.

శ్రీ సి వి. కె. రావు:—తరువాతవస్తాయి కాని ఇది చర్చించేటప్పుడు దీనికి సంబంధించిన రూల్సుకూడావుంటే యీసభ చర్చచేయడానికి వీలయ్యేదని నేను అభిప్రాయపడుతున్నాను. యాక్టు అయినతరువాత రూల్సు చేయవచ్చు, చేస్తారనుకోండి. కానీ ప్రత్యేకపరిస్థితులలో యాక్టుతోపాటే రూల్సుకూడా వచ్చిన సందర్భాలుకూడాఉన్నాయి. ఇక్కడకూడా ఇంతకుముందు ఆర్డినెన్స్మీద బిల్లు పాస్చేయకుండానే రూల్సుపెట్టడంజరిగింది ఇప్పుడు మనం టెక్నికల్గా పోవడంకాదుకదా. ప్రజలకు ఉపయోగపడేమార్గంచూడాలి. ఈ ప్రభుత్వంయందు నాకు అంతగా నమ్మకంలేనివిషయం మీకుకూడా తెలుసు.

శ్రీ జి. వెంగళరావు:—మెమోరాండం రిగార్డింగ్ డెలిగేటెడ్ లెజిస్లేషన్ అందులో వ్రాశాముకదా.

శ్రీ సి వి. కె. రావు:—వ్రాశారు వారి ఉద్దేశాలను నేనుశంకించడంలేదు కాకపోతే ఇట్లాచేస్తే బాగుండేది అంటున్నాను. ఇప్పుడు సుమారు 5 వేల ఎకరాలభూమిని ప్రభుత్వం ఎక్వయిర్ చేయడానికి పూనుకుంటోంది మంత్రిగారు చెప్పినట్లు అభూమిని 2019 మంది లాండుటనర్సునుంచి తీసుకొంటున్నారు. ఇందులో తక్కువభూమివున్నవారు ఎంతమంది, ఎక్కువభూమి వున్నవారుఎంతమంది

అనేది స్పిటక్ చేస్తే బాగుండేది. ఎక్కువభూమి వున్నవారికైతే తమచేతిలోవున్న భూమితో స్పెక్యులేటివ్ గా చేద్దామనే ఆలోచనఉంటుంది. తక్కువ భూమి వున్నవారికైతే అదే వారిజీవనాధారం కొంపకట్టుకోడానికిగానీ, పైరుపండించుకోడానికికానీ వారికి అదేఆధారం. ఆటువంటితక్కువభూమి వున్నవారికి మామూలుగా నష్టపరిహారం యివ్వడంమంచిది. పెద్దవారికి ఒకరూలు బికారికి పేదవానికి ఇంకొకరూలూ ఉండడానికి వీలులేదు. భూమిని ఎక్వయిరి చేయవలసినదే స్టీలుప్లాంటు కావలసినదే. అయితే ప్రభుత్వం స్టేటుకాపిటలిట్టు ఎకానమీ డెవలపు చేస్తున్నదికనుక చిన్నవారు ననిగిపోకుండా, బికారికాకుండా, చిన్నవారి ఆస్థిపాస్తులు తీసుకున్నప్పుడు వారికి తగిన నష్టపరిహారం ఇచ్చి జీవనోపాధి కలుగజేస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఈసూచనను గమనించి అవసరమైనమార్పు మంత్రిగారు తీసుకువస్తే బాగుంటుందని నేను సలహా ఇస్తున్నాను.

(Sri K. Ramanadham in the Chair)

శ్రీ ఎం. ఆర్. డీన్: —అధ్యక్షా, ఈబిల్లును నేను బలపరుస్తున్నాను. 1965 లో ఆంగ్లో అమెరికన్ కన్సార్టియంవారు విశాఖపట్టణంవచ్చి పరిశీలనచేసి స్టీల్ ఫ్యాక్టరీకి విశాఖపట్టణం పనికివస్తుందని చెప్పినప్పుడు అప్పుడుకొంతమంది స్వార్థపరులైన నాయకులు విశాఖపట్టణానికి రాకుండా చేయడానికి కొన్ని ప్రయత్నాలు చేయడంజరిగింది అప్పుడు ఒక్క విశాఖపట్టణమేకాకుండా మొత్తం ఆంధ్రదేశంతోనే ఆందోళనలు స్ట్రైయిక్సుజరిగి కొంతమంది యువకులు తుపాకి గుళ్ళకు గురిఅయిపోవడముజరిగింది. 20 మంది యువకులు ప్రాణాలు కోల్పోవడంజరిగింది. అందువల్ల యీప్రాజెక్టు ఉదారంగా ఏమీరాలేదు. ఇతరస్టేట్సు వచ్చినట్లు త్యాగంచేసినతరువాతమాత్రమే ఈప్రాజెక్టువచ్చినది అక్కడవున్నప్రజలుకూడా ఆఉద్యమంలో పాల్గొన్నారు. ఈనాడు అక్కడ భూములు ఎక్వయిర్ చేసినప్పుడు 66 వ సంవత్సరంరేటుప్రకారం నష్టపరిహారం ఇస్తామంటే వారికి కష్టంగాఉన్నది. చాలామంది రైతులు దానిని గురించి ప్రత్యేకంగా రిప్రజెంట్ పన్సుచేశారు అందువల్ల కనీసం 70 వ సంవత్సరపు విలువ చూచుకున్నా వారికి కొంతడబ్బు ఎక్కువరావడానికి వీలుంటుంది. వారు చాలా పేదప్రజలు, తినడానికి తిండిలేనివారు. ఆభూములను ఎక్వయిర్ చేస్తే వారు ఎక్కడకుపోతారు? దీనిమీద రూల్సు తయారుచేయబోతున్నారు కాబట్టి వాటిలో అక్కడవుంటే రైతులకూ వారి బిడ్డలకూ అక్కడ ఉద్యోగాలలో ప్రాధాన్యత యివ్వాలని పెట్టాలని కోరుతున్నాను. వారికి ఏదారిలేదు ఏఇతర వృత్తికూడా తెలియదు. అందువల్ల ప్రభుత్వంవారు దయచేసి ఆభూములనుంచి వారిని తొలగించినప్పుడు వారికి యీసౌకర్యం కలిగించాలని కోరుతున్నాను. అక్కడ దేవాలయపు భూములుకూడా ఉన్నాయి. గవర్నమెంటు ఏభూమిని కావాలంటే ఆభూమిని యీ ప్రాజెక్టుకోసం ఎక్వయిర్ చేయవచ్చునన్నారు. అక్కడ వక్ఫ్ లాండ్స్ ఇతర దేవాలయపు భూములుఉన్నాయి. మసీదులు కొన్ని దేవాలయాలు ఆభూములమీద వచ్చే ఆదాయాలమీద నడుస్తున్నాయి.

వాక్ఫ్ బోర్డువారి హిందూ రెలిజియస్ ఎండోమెంటువారి అనుమతికూడాతీసుకుని చేయాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: —అధ్యక్షా, పరిశ్రమల మంత్రి శ్రీ వెంగళరావు ఇప్పటికైనా పట్టుదలతో ఉత్సాహం తో యీ స్టీలుప్లాంటు కార్యరూపం ధరించాలనే ఉద్దేశందో కృషిచేస్తున్నందుకు వారు అభినందనీయులు ఈ స్టీలుప్లాంటు త్వరలోనే అవతరిస్తుందని మనం ఆశించాలి. చిన్నరైతులనుంచి ఆభూములను తీసుకుంటున్నామని వెంగళరావుగారే అంగీకరించాడు చిన్నరైతులనుంచి తీసుకొంటున్నప్పుడు తప్పకుండా ప్రజెంటు మార్కెటువాల్యూ యిస్తేనే నిజమైన సోషలిజం అనిపించుకుంటుంది, నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకుంటుంది అంతేగాని ౬౬ వ సంవత్సరంరేటు యిస్తామంటేసామ్యవాదం అనిపించుకోదు. సీలింగుకు మించినవారికి యీబిల్లుప్రకారం కాంపెన్సేషను ఇచ్చినా అడ్డంవచ్చేవారెవరూ ఉండరుకానీ ౬౬ వెల యిస్తామంటే అందులో ఒకచిక్కుకూడాఉన్నది. ౬౬ కుముందువున్న రిజిష్టర్డు డాక్యుమెంట్సు ఉంటాయి, ఆ డాక్యుమెంట్స్‌బట్టి చూస్తే ఐదువేల రూపాయిల ఆస్తిని ఏ మూడువందల రూపాయిలకో పేదలు కాబట్టి రిజిస్ట్రేషన్ ఖర్చులకు ప్రాల్మాలి ఆ విధంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఉంటారు అది తప్పు అనడానికి కూడా లేదు పెద్ద భాగ్యవంతులే ఆ విధంగా చేసేటప్పుడు పేదలు చేయడంలో ఆశ్చర్యంలేదు. చేసినారని విశాఖపట్టణం జిల్లా శాసనసభ్యులే చెబుతున్నారు అందువల్ల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ చూడకుండా ఒక కమిటీనివేసి ప్రస్తుత మార్కెటురేటు ఎంత అవుతుందో నిర్ణయించి వారికిస్తే బాగుంటుందని పరిశ్రమల మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మిత్రులు చెప్పినట్లు, దీనికి బ్రహ్మాండమైన చరిత్ర ఉంది. ఎంతో మంది త్యాగం చేసినందువల్ల ఈ ప్రాజెక్టు మనకు వచ్చింది ఏ అవాంతరం వచ్చిపోతుందో అని ఇప్పటికి ప్రజలలో భయం, సందేహం ఉంది. నిరాఘాటంగా నిర్విఘ్నంగా ప్రాజెక్టు కొనసాగడానికి ఎటువంటి పనులు చేయడం అవసరమో పరిశ్రమల మంత్రిగారు ఆలోచించి ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిరాఘాటంగా కొనసాగించి అతి త్వరలో అవలీలగా ఉక్కు కర్మాగారం మన కళ్లముందు కనబడేట్లు చేయాలని విజ్ఞప్తిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) :—అధ్యక్షా, ఈ బిల్లును నేను హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను. రాష్ట్రంలో త్వరితగతిని కొన్ని నిర్ణయాలు గైకొనవలసి ఉంది. ఉక్కు ఫాక్టరీ విషయమై ఇక్కడ ప్రస్తావించబడుతోంది. భూములు సేకరణ చేసేటప్పులు ప్రప్రథమంగా అడ్డంగా ఉన్న విషయం నష్ట పరిహారం, నిర్ణయించిన నష్టపరిహారాన్ని త్వరితంగా ఇవ్వడం. త్వరితంగా ఇవ్వడం అనేకచోట్ల సంభవించడంలేదు. అదేపద్ధతి ఇక్కడ కొనసాగకూడదని హృదయ పూర్వకంగా మనవిచేస్తున్నాను. తీసుకొన్న భూములకు నష్టపరిహారం చెల్లించేటప్పుడు నష్టపరిహారం తీసుకునే వారికి ఇంతో అంతో ఉపయోగపడేదిగా ఉండాలి. సంవత్సరాల తరబడి చెల్లించుకుంటూపోతే భూమికి నష్టపరిహారం వచ్చేలోపల అప్పులు పెరిగి, వచ్చేది అప్పులకేపోయి, వారికి పునః జీవితం ఏర్పాటు చేయడం

కష్టం అవుతుంది. ఈ బిల్లు సందర్భంలో సహజంగా జరిగే ఆలస్యాన్ని నివారించడానికి సత్వర చర్యలు తీసుకోవాలి. మన రాష్ట్రం ఇతోధికంగా పరిశ్రమం విషయంలో అభివృద్ధి చెందవలసి ఉంది. విశాఖపట్టణం మాత్రమే కాకుండా అనేక అర్బన్, సెమీ అర్బన్ ఏరియాలలో పరిశ్రమలు విస్తృతంగా స్థాపించబడితే తప్ప దేశంలోని నిరుద్యోగ సమస్య నివారించడం కష్టం అవుతుంది, నిరుద్యోగ సమస్య పరిష్కరించడానికై సెల్ఫ్ ఎంప్లాయిడ్ స్కీములు, టెక్నొక్రెట్ స్కీములు ప్రభుత్వం తరఫున ప్రవేశపెట్టడం సంతోషకరమైన విషయం. వీరందరూ పరిశ్రమలు స్థాపించే సందర్భంలో ప్రప్రథమంగా అడ్డుగా వచ్చే విషయం భూముల సేకరణ దీనిని ఉదాహరణగా తీసుకుని ఎక్కడెక్కడ ఏ ఏ రా మెటీరియల్స్ దొరుకుతాయో, ఏ ఏ పరిశ్రమలకు అనువుగా ఉంటుందో సర్వే చేయించి అన్ని అర్బన్ ఏరియాలలోను భూముల సేకరణకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను ఈ సందర్భంలో సమగ్రమైన చట్టం తీసుకురావడం న్యాయసమ్మతంగా ఉంటుందని పరిశ్రమల మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ట్రైనీలను తయారు చేసి కొంత అప్పులు ఇచ్చినంత మాత్రంచేత నిర్ణీతమైన స్థలం ఇవ్వలేకపోతే ఆ పరిశ్రమలు కుంటుపడతాయితప్ప పెంపుచెందవు ఈ సందర్భంలో పరిశ్రమల మంత్రిగారు తీసుకునే సత్వర చర్యలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు చెబుతూ నష్టపరిహారం విషయం లేటులేకుండా ఇప్పించాలని చెబుతూ పరిశ్రమల గురించి యావత్తూ సర్వే చేయించి అవసరమైన చర్యలు తీసుకోడానికి సమగ్రమైన చట్టం తీసుకురావాలని కోరుతూ ఈ బిల్లును సమర్థిస్తున్నాను జైహింద్.

శ్రీ టి పురుషోత్తమరావు :— అధ్యక్షా, లాండ్ ఎక్విజిషన్ బిల్లును ఈ విధంగా పీస్‌మిల్‌గా తేవడంవల్ల స్టీలు ప్రాజెక్టు పరిస్థితి అర్థమయేట్లు లేదు. దీని ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఎంతో చెప్పలేదు. ఈ విధంగా కాంపెన్సేషన్ ఇచ్చి ఎంత భూమిని వెకేట్ చేయగలుగుతారో అర్థం చేసుకోడం కష్టంగా ఉంది. ఈ బిల్లుతో పాటు సమగ్రమైన బిల్లు వస్తే పూర్తిగా అర్థం చేసుకోడానికి వీలు అయ్యేది దేశంలో ఒక అభిప్రాయం ఉంది. ఈ స్టీల్ ప్రాజెక్ట్స్ కేవలం పొలిటికల్ ఎక్స్‌పిడియంట్స్‌గా ప్రజలను మభ్యపరిచే విధంగా ఉన్నాయే కాని వాస్తవంగా దేశానికి ఉపయోగపడేవిధంగా లేవనేఅభిప్రాయంఉంది. పొలిటికల్ బేసిస్ మీద నిర్ణయించడంవల్ల వచ్చేఉత్పత్తికి చూసుకుంటే రిటర్న్ సరిగాలేదని విమర్శఉంది ఈవిమర్శను ఎదుర్కొని ప్రజలకు వాస్తవవిషయాలను తెలియ చేయాలంటే సమగ్రమైనబిల్లు తెచ్చిఉంటే అర్థమయేది. ఇతర స్టీలుప్లాంట్సు తీసుకుంటే—

శ్రీ కె. వెంగళరావు: —ఇది లాండ్ ఎక్విజేషనుబిల్లు, స్టీలుప్లాంట్సు బిల్లుకాదు.

శ్రీ వి. సత్యనారాయణ: —వారి భావాలను బైటపడనివ్వండి.

శ్రీ టి పురుషోత్తమరావు: —మీసహాయం నాకుఅవసరంలేదు. వారు మీరు కౌగలించుకున్నారుకదా, నాకు అ వ స రం లే దు. సమగ్రమైనబిల్లుతెస్తే

సరిగా అర్థంచేసుకోడానికి వీలుఅయేది అని చెబుతున్నాను. ఈనాడున్నవిమర్శలు తట్టుకోడానికి సత్యాగ్రహాలుమీద నినాదాలమీద ఇటువంటి కార్మాగారాలు సృష్టించే విధానానికి ఒకవిధంగా మంచిదికాదేమో ఇతర పరిశ్రమలతో పోల్చినప్పుడు ఏది ఉత్పత్తిదాయకంగా లాభదాయకంగా ఉన్నది అర్థంచేసుకోడానికి వీలుఅయేది సమగ్రమైనబిల్లు కానందున అది అర్థం చేసుకోలేము ఈ విషయాలన్నీ మంత్రిగారు తమ సమాధానములో చెప్పాలని కోరుతున్నాను

శ్రీ వి సత్యనారాయణ :—అధ్యక్షా, ఈబిల్లు ఏనాడో తీసుకురావలసింది. ఇప్పటికే డిలేఅయినది కనుసార్టియం రిపోర్టుఇచ్చి కేంద్రప్రభుత్వం ఆమోదించి చాలా కాలమైనప్పటికి ఇప్పటికీ ప్రాజెక్టు ప్రారంభించకపోవడం మాత్రమే కాకుండా అప్పుడప్పుడు పేపర్లలోని వార్తలుచూస్తుంటే కేంద్రంలో కొంతమంది మంత్రులు దీనిని వాటర్ డౌన్ చేయడానికి ఆలోచనలో ఉన్నట్లు మనకుఅనుమానం కలగడం ఆశ్చర్యంలేదు దీనికి వ్యతిరేకంగా ఆంధ్ర ప్రజానీకం ప్రత్యేక తెలంగాణా కావాలనికోరేవారితోసహా మొత్తం నాలుగుకోట్లమంది ముక్త కంఠంతో చెప్పారు. పెద్దపరిశ్రమలు రావడంవల్ల ఆర్థికస్థోమతు పెరగడమే కాకుండా నిరుద్యోగసమస్యకూడా పరిష్కారం అవుతుంది బిర్లాలు, టాటాలు, డాల్మియాలవంటివారు జాతీయసంపదను పీల్చి పిప్పిచేసి జలగలమాదిరి ఉంటున్న వారు దేశాభివృద్ధికి అడ్డతగిలేవారు పెద్దపరిశ్రమలు మనకు పనికిరావని పబ్లికు సెక్టరుమీద దాడిచేస్తున్నాను. అటువంటి అభివృద్ధినిరోధకులు కేవలం వ్యాపార దృష్టితోను లాభాల దృష్టితోను ఆలోచించేవారు ఆరకంగా చెప్పవచ్చును లాభాలగురించిమాత్రమే ఆలోచించడం వ్యాపారస్థుల లక్షణం దేశాభివృద్ధికి అవసరమయే వాటివల్ల ఒకొక్కప్పుడు నష్టంరావచ్చును అయినా దేశం మొత్తంమీద లాభాలే వస్తుంటాయి ఈఫ్యాక్టరీ స్థాపించడంలో ఎన్ని అడ్డంకులు వచ్చినప్పటికి ప్రభుత్వం ముందుకుపోయినప్పుడే ప్రజానీకం తృప్తి చెందుతారని మనవిచేస్తున్నాను ఈ ఫ్యాక్టరీకి సంబంధించి చాలామంది పేదవారి కమతాలను తీసుకుంటున్నాము వారికి కాంపెన్సేషన్ ఇచ్చేటప్పుడు గ్రేడెడు మార్కెటు వ్యాల్యూ నిర్ణయించి చిన్నవారికి హెచ్చుగాఇస్తే పేదవారికితగ్గిస్తే న్యాయంగా ఉంటుంది. భూములు కోల్పోయినవారికి ప్రాజెక్టులో చదువుకున్న వారైతే తగినఉద్యోగాలు చదువురానివారైతే కూలీలుగాను ప్రయారటీఇవ్వడం అవసరం. అక్కడ పెద్ద ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలపు అవుతుంది అక్కడ క్రొత్తగావచ్చేషాపు ఇవ్వడంలోకాని మిగతావాటిలో వారికి ప్రయారటీ ఇవ్వడం ఆస్తులుకోల్పోయిన ఆప్రాంతప్రజలకు ఉద్యోగాలలో ప్రయారటీ ఇవ్వడం అవసరం. సెంట్రలు సెక్టారులో యిస్తున్న ఉద్యోగాలగురించి ప్రభుత్వంగట్టిగా వాగ్దానాలు చేసినప్పటికీ యితర రాష్ట్రాలవారికి పెత్తనం ఎక్కువయి ఎక్కువ జాబ్స్ వారే కొట్టేస్తున్నారు. కనీసం ఈ ఉక్కుఫ్యాక్టరీ విషయంలోనైనా శ్రద్ధతో పరిశీలించి ఈ ప్రాంతీయులకు ఫస్టుప్రయారిటీయిచ్చి తరువాత ఆంధ్రులకు యిస్తూ 500 రూపాయల పైబడిన ఉద్యోగాలకు ఆలిండియా ప్రాపోర్షన్ పెట్టి గతంలోజరిగిన లోట్లు జరగకుండా శ్రద్ధతీసుకుని లోకల్ టాలెంటుకు ఎక్కువ అవకాశం యిచ్చేటట్లు శ్రద్ధతీసుకోవాలని మనవిచేస్తూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ జె. వెంగళరావు: —అధ్యక్షా, ఈబిల్లుమీద గౌరవసభ్యులు అయిదారుగురు మాట్లాడారు నేను బిల్లును ప్రవేశపెట్టినప్పుడు కొన్నిమాటలు చెప్పాను ఇదిఒక మంచికార్యక్రమానికి భూమిసేకరణ చేస్తున్నాము ఇక్కడ సుమారు 800 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి స్టీలుప్లాంటు పెట్టడానికి శాంక్షను కావడం దానికోసం భూమిసేకరణ కార్యక్రమం ప్రారంభంఅయినది. నేను యిదివరకు మనవిచేసినట్లుగా ఈప్రాజెక్టుకు సుమారు 9000 ఎకరాలు భూమికావాలి దానిలో 5000 ఎకరాలపైచిల్లర ప్రయివేటు వ్యక్తులనుండి 4000 ఎకరాలు ప్రభుత్వంభూమి తీసుకొనడానికి కార్యక్రమంవుంది 1966 సంవత్సరంరేటు పెట్టడంవల్ల బీదవారికి అన్యాయంచేయాలనిగాని యిబ్బందికలిగించాలనికాని కాదు ఈప్రాజెక్టు వస్తుందని చెప్పినప్పుడే స్పెక్యులేషనుకోసం భూములు కొందరుకొనడం జరిగింది. కనుక దానిని నివారణచేయడానికి 66 సంవత్సరంలో నోటిపై చేయడం జరిగింది. ఇది క్రొత్తబిల్లుకాదు మనరాష్ట్రంలో నాగార్జునసాగర్ కార్యక్రమం ప్రారంభించినప్పుడు ప్రత్యేకమైనబిల్లు తీసుకుని రాబడినది 1953 సంవత్సరంలో పండిత జవాహర్‌లాల్ నెహ్రూగారు నాగార్జునసాగర్‌కు శంకుస్థాపనచేసిన సందర్భంలో 1953 సంవత్సరంరేటు యివ్వాలని బిల్లుపెట్టపడినది ఇప్పటికికూడా అక్కడ 1953 రేటే లాండ్ అక్విజేషన్‌లో యిస్తున్నారు యిదిఅంత అన్యాయంకాదు 1966 సంవత్సరంలో ఉన్నరేటు మార్కెటురేటుప్రకారం యివ్వాలనే ఉద్దేశంతో తీసుకుని రాబడినది. దీనివల్ల అన్యాయంకాదు. ఈప్రాజెక్టు మనరాష్ట్రంలో ఎంతోమంది త్యాగాలుచేసినతరువాత వచ్చినది. ఆలస్యంజరగకుండా ఇప్పటికైనా త్వరలో భూమి కార్యక్రమంచేసి గోదావరి వాటరు డైవర్షనుస్కీముచేసి 1977–78 నాటికి ప్రొడక్షను కువచ్చేటట్లు రాష్ట్రప్రభుత్వం తరఫున చేయవలసిన పనులు ఆలస్యంలేకుండా చేసి కేంద్రప్రభుత్వాన్ని ఒత్తిడిచేసి స్టీలుప్రాజెక్టు తొందరగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. గౌరవసభ్యులు సుముఖంగా చెప్పినందుకు సంతోషం. అక్కడ నిర్వాసులయే కుటుంబాలు 2019 ఉన్నాయి. వారికి రీహాబిలిటేషను చేసేకార్యక్రమం ప్రభుత్వందగ్గరఉంది. పునరావాస సౌకర్యం కలిగించడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది లాండ్ అక్విజిషనుడబ్బు ప్రభుత్వమేభరిస్తుంది. వంకాసత్యనారాయణగారు చెప్పినట్లుగా దీనిలో నష్టపడిన కుటుంబాలకు కూలిపని చేసేవారికి కూలిపని చదువుకున్నవారికి ఉద్యోగాలు యివ్వడానికి సెంట్రల్ ప్రాజెక్టులలో ఏవిధముగా జరుగుతుందో ఆవిధముగా యివ్వడానికి ఒప్పుకోవడం జరిగింది సెంట్రల్ సెక్టారులో యిండస్ట్రీసులో పైవారు వస్తున్నారు. అట్లా కాకుండా 500 రూపాయలలోపువున్న ఉద్యోగాలకు అక్కడవారినే ఎంప్లాయిమెంట్సునుంచి తీసుకోవాలి. 500 రూపాయలపైన జీతంఉన్న ఉద్యోగాలకు కేంద్రప్రభుత్వం ఒక కమిటీవేసి స్టీలుప్లాంటులో స్కిల్డు ఎంతమంది నాన్ స్కిల్డు ఎంతమందిఅని అసెస్మెంటుచేసి వారికి ట్రెయినింగుయిచ్చి యివన్నీచేసి సాధ్యమైనంతవరకు పైపోస్టులో లోకల్ పీపుల్‌ను అబ్సార్బు చేసేటట్లు చూడడానికి రాష్ట్రప్రభుత్వ ఉద్దేశ్యంఉంది, పట్టుదలగా పనిచేస్తున్నది. సన్యాసిరావుగారు అనియోజకవర్గంనుంచివచ్చినవారు అభినందించారు, వారు

నాకు అక్కడివారి కష్టనష్టాలను చెప్పడానికి వారందరిని తీసుకువచ్చి చూపించారు. 1963 సంవత్సరపు రేటు యిప్పించడమేకాకుండా అన్నిసౌకర్యములు కలుగచేసి నష్టపడినవారికి భూములు యిప్పించి ఎక్కడయినా చేసుకొనడానికి ప్రభుత్వభూమి ఉంటే యిచ్చి రిహాబిలిటేషను చేయాలని నష్టపడకుండా చేయాలనేఉద్దేశ్యంఉంది. ఈమధ్య వైజాగు స్టీలుప్లాంటుస్థలం చూడడానికి వెళ్ళినప్పుడు అప్పుడే కొన్నివేల ఎకరాలు ప్రయివేటువ్యక్తులు కొనిపారేశారు. దానిని అప్పుడు నోటిఫై చేసి యిబ్బందిలేకుండా చేయడంజరిగింది. అక్కడ స్టీల్ప్లాంట్ ప్రక్కన యాన్సిలరీ యిండస్ట్రీస్ డెవలపుచేసి పరిశ్రమలను అభివృద్ధిలోకి తీసుకొనిరావడానికి ఆలోచన వుంది అందువల్ల గౌరవసభ్యులు చెప్పిన ఉద్దేశ్యాలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయి పి. వి. కె రావుగారు రూల్సు ఫ్రేముచేయాలన్నారు బిల్లు పాసయిన తరువాత రూల్సు ఫ్రేముచేసి సభవారిముందుపెట్టడం జరుగుతుంది. ఇదిఒక పవిత్రమైన కార్యక్రమం నేషనల్ ప్రాజెక్టు 800 కోట్లరూపాయల ఖర్చుతో 10 వేలమందికి ఉద్యోగాలు కల్పించే పెద్దప్రాజెక్టు దానికిభూసేకరణకు సంబంధించినబిల్లు. దీనిని ఏకగ్రీవంగా ఆమోదించడంలో సహకరించాలని కోరుతున్నాం.

శ్రీ పి. సన్యాసిరావు: —ఒకవిషయంలో మంత్రిగారు ఏకీభవించడంలేదు, 1966 రేటు మంచిరేటు యిచ్చామని శలవిచ్చారు.

శ్రీ జె. వెంగళరావు: —వారికితెలుసును నాగార్జునసాగర్లో 1953 వ సంవత్సరంరేటు యిప్పటికి యిస్తున్నారు.

శ్రీ పి. సన్యాసిరావు: —దానికి దీనికి సంబధంలేదు పేదలగురించి ఎప్పుడూ ప్రభుత్వం చెప్పుతున్నది కనుక వారికి నష్టకాకుండా చూడాలని కోరుతున్నాను

శ్రీ జె. వెంగళరావు :—వారిని రిహాబిలిటేషన్ చేయడానికి డబ్బు ఖర్చుపెట్టి కార్యక్రమాలు భూమి ప్రత్యేకంగా యివ్వడానికి, వారి కుటుంబంలో ఒక్కరికైనా ఉద్యోగం దొరికేటట్లు చేస్తుంది.

శ్రీ పి. సన్యాసిరావు :—అందుకోసం నష్టపరిహారం తగ్గిస్తున్నారనుకోవాలా ?

శ్రీ జె. వెంగళరావు :—సన్యాసిరావుగారు గట్టిగా వారి నియోజకవర్గ ప్రజలను గురించి చెప్పారని కూడా చెబుతాము.

శ్రీ సి. వి. కె. రావు : — 78 సంవత్సరానికి పూర్తవుతుందా ?

Sri J Vengal Rao :—According to the present schedule it will be completed by 1978.

Mr. Chairman :—I shall now put the motion to vote.

The question is :

"That the Visakhapatnam Steel Projects (Acquisition of Lands) Bill, 1972 be taken into consideration."

The Motion was adopted.

Clauses 2 to 5

Mr. Chairman :—The question is :

"That Clauses 2 to 5 do stand part of the Bill".

The motion was adopted.

Clauses 2 to 5 were added to the Bill.

CLAUSE 1, ENACTING FORMULA AND TITLE OF THE BILL.

Mr. Chairman :—The question is :

"That Clause 1, Enacting Formula and Title of the Bill do stand part of the Bill".

The Motion was adopted.

Clause 1, Enacting Formula and Title of the Bill were added to the Bill.

Sri J. Vengal Rao :—Sir, I beg to move :

"That the Visakhapatnam Steel Projects (Acquisition of Lands) Bill, 1972 be passed".

Mr. Chairman :—The question is :

"That the Visakhapatnam Steel Projects (Acquisition of Lands) Bill, 1972 be passed".

The Motion was adopted and the Bill was passed.

## ANNOUNCEMENT

*re* : TIME LIMIT FOR RECEIVING AMENDMENTS TO THE ANDHRA PRADESH CIVIL COURTS BILL, 1972.

Mr. Chairman :—I have got an announcement to make. "I am to announce to the House that the amendments to the Andhra Pradesh Civil Courts Bill, 1972 will be received upto 9 a. m. on 29-8-72.

Mr. Chairman :-The House now stands adjourned till 8-30 a. m. tomorrow.

(The House then adjourned till Half-past-Eight of the Clock on Tuesday the 29th August, 1972.

—— —